6-8Pg1exHMNWJQE ONG 01_6-8Pg1exHMNWJQE.qxd 8/6/2025 12:17 AM Page 1

మౌనమే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 186 పేజీలు: 12 వెల: 6.50

చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తాం: సిఎం 2లో
ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాలు 9లో

## 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు



### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

### రష్యా చమురు కొనుగోలుతో భారత్‌పై అమెరికా ఆగ్రహం

**వాషింగ్టన్, ఆగస్టు 5:** భారత్‌పై రానున్న 24 గంటల్లోను అదనపు సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీచేసారు. అమెరికాకు వచ్చే భారత్ దిగుమతులపైనే ఈసారి సుంకాలు రెట్టింపుచేస్తామంటూ హెచ్చరించారు. రష్యానుంచి చమురుకొనుగోళ్లను నిలిపివేయలేదని, దీనివల్ల ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ఇప్పటికీ కొనసాగిస్తున్నదంటూ మండిపడ్డారు. అమెరికాకు భారత్ ఎంతమాత్రం మంచి వాణిజ్య భాగస్వామి కాదని, భారత్ మాదేశంతో ఎంతో వ్యాపారంచేసి లాభపడిందని, అయితే అమెరికా భారత్‌తో బిజినెస్ మాత్రం తక్కువగానే ఉందని ఆయన గుర్తుచేసారు. అందువల్లనే తాము 25శాతం సుంకాల విధింపునకు సిద్ధం అయ్యామని అయితే రానున్న 24 గంటల్లో ఈసుంకాలను మరింతగా అంటే గణనీయంగాపెంచాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఇప్పటికీ భారత్ రష్యా చమురును కొనుగోలుచేయడం మానుకోలేదని ఒక ఆంగ్ల టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రకటించారు. ఆగ్నేయాసియా దేశం రష్యానుంచి తక్కువధరలకు ముడిచమురు కొనుగోలుచేసి అధిక లాభాలకు ఇతర దేశాలకు విక్రయిస్తోందని ఆయన ఆరోపించారు. ముడిచమురు విక్రయించి భారత్ అధికలాభాలు గడిస్తోందన్నారు. ఇందుకు ప్రతిగా భారత్‌సైతం ధీటుగా స్పందించింది. అమెరికా,యూరోపియన్ దేశాలు భారత్ రిఫైనరీలనుంచి ఎగుమతులపట్ల విముఖత వ్యక్తంచేయడం కొనసాగుతూనే ఉందన్నారు. ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా భారత్ ముడిచమురు దిగుమతులు చేసుకుంటుందన్నారు. మమ్మల్ని విమర్శి >>2

# దేశానికే ఆదర్శం పి-4



మంగళవారం సచివాలయంలో పి4పై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

### పేదరిక నిర్మూలనే ప్రభుత్వం అంతిమ లక్ష్యం

### స్వచ్ఛందంగా వచ్చినవారే మార్గదర్శకులు

### అవనిగడ్డ పారిశుధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సిఎం

### చిన్న ఆసరా.. పెద్ద అండ: ముఖ్యమంత్రి

**విజయవాడ, ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరోపావర్టీ పి4 ఆశయం 2029 నాటికి సాకారం అవుతుందని, ఇదే మొదటి అడుగు అవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పి4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పి4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పి4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సిఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పి4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పి4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండఅవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓవృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటుంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే.
సిఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పి4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలేఆస్తిగా జీరోపావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం"అని సిఎం స్పష్టంచేశారు. మనం చేసే ప్రతిఆలోచన స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఒకరికి ఒకరు తోడుగా ఉన్న >>2



మంగళవారం అమరావతిలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

## అమరావతిలో వచ్చే మార్చికి ఉద్యోగులకు 4 వేల ఇళ్లు

### కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే అక్టోబర్‌కు పూర్తి: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంత్రి నారాయణ. శాఖమూరు రిజర్వాయర్,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్‌తో పాటు అనంతవరం పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు మంత్రి.
అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం. గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది. అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు. రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు మంత్రి. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఇదే సమయంలో రోడ్లు,డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తికావచ్చినట్లు చెప్పారాయన. అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈనెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని అన్నారు.
ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు మంత్రి..రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ,పాలవాగు 16.5 కిమీ,గ్రావిటీ కెనాల్ ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు. వీటితో పాటు శాఖమూరు రిజర్వాయర్ ను 0.03 టిఎంసిల కెపాసిటీతో 50 ఎకరాల్లో కృష్ణాయపాలెం రిజర్వాయర్‌ను 0.1 టిఎంసితో 190 ఎకరాల్లో అలాగే నీరుకొండ రిజర్వాయర్‌ను 0.4 టిఎంసిల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు...వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు...2027 అక్టోబర్ లోగా ఆయా పనులు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.
అమరావతిలో పనులు జరగడంలేదని కొంతమంది ఆరోపణలు చేస్తు >>2



## ఆపరేషన్ 'కుంకీ' విజయవంతం

### అటవీ ఏనుగులను కుంకీలు దారి మళ్లించాయి

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆపరేషన్ కుంకీ మొదలయ్యిందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. కుంకీ ఏనుగులు ద్వారా చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమైనట్లు పునరుద్ఘాటించారు. పంటల్ని ధ్వంసంచేస్తున్న ఏనుగులను కుంకీలు దారిమళ్లించాయని తెలిపారు. తొలి ఆపరేషన్‌ను విజయవంతం చేసిన అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం మరో ప్రకటన విడుదల చేసింది. ఆపరేషన్ కుంకీ మొదలయ్యింది. కుంకీ ఏనుగుల ద్వారా >>2

## హరిత ఇంధన రాష్ట్రంగా ఏపి

### గ్రీన్‌వర్క్ ఫోర్స్‌కు కేంద్ర బిందువుగా మారుతోంది..

### నేడు విజయవాడలో భారీ సదస్సు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హోటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్‌ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఎపి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతోంది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు.



భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా.. ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ >>2

## 25 నుంచి 'స్మార్ట్' రేషన్ కార్డులు

### - మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 5, ప్రభాత వార్త :** ఈనెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు అందచేస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో జరుగుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవిరళ కృషి చేస్తున్నామని అన్నారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తున్నామని, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు (ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు) ఇంటివద్దకే సరుకులు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకే ఎండియు. వాహనాల విషయంలో సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లామని, దీపం పథకం ద్వారా ఫేజ్ 1 కోటి మందికి, ఫేజ్ 2లో 95లక్షల మందికి సబ్సిడీ అందించాం...ఫేజ్ 3లో సాంకేతిక సమ >>2

## వివేకా హత్యపై విచారణ పూర్తి



### సుప్రీంకోర్టుకు వెల్లడించిన సిబిఐ

### ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిలు రద్దుపై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణ పూర్తయ్యిందని సిబిఐ మంగళవారం నాడు సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ఒకవేళ సుప్రీం కోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణను కొనసాగిస్తామని సిబిఐ తరపు న్యాయవాది సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి కడప ఎంపి అవినాష్ రెడ్డిసహా ఇతరనిందితుల బెయిల్‌ను రద్దు చేసేందుకు సంబంధించి వివేకా తనయ సునీతతో పాటు సిబిఐ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.
దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై సిబిఐ విచారణ ముగిసింది. గత నెల 21వ తేదీన సుప్రీం కోర్టు సిబిఐని మూడు అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించడం తెలిసిందే. దీని తరువాతే కడప ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై వి చారణ చేబడతామని పేర్కొనడం విదితమే. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం మేరకు దర్యాప్తుకు సంబంధించిన స్టేటస్ వివరాలను మంగళవారం నాడు సిబిఐ సుప్రీం కోర్టుకు తెలిపింది. వివేకా హత్య కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సిబిఐ భావిస్తుందో? లేదో? సుప్రీం ధర్మాసనం కోరింది. దీంతో పాటు ఎపి ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వై.ఎస్ వివేకా తనయ సునీత, ఆమె భర్త >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## కంటైనర్‌ను ఢీకొన్న కారు

### ముగ్గురు దుర్మరణం

### తవణంపల్లె మండలంలో దుర్ఘటన

**తవణంపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు తెల్లగుండ్లపల్లె వద్ద రోడ్డు ఆగివున్న కంటైనర్‌ను కారు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానిక ఎస్‌ఐ చిరంజీవి కథనం మేరకు వివరా >>2



## 'ఉత్తరా'న జల విలయం!

## బురద వరదలో కరిగిన 'ధరాలి'

### కొట్టుకుపోయిన ఇళ్లు, హోటళ్లు

### 60 మందికి పైగా మృతి

### ఉత్తరాఖండ్‌లో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు

**డెహ్రాడూన్, ఆగస్టు 5:** ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలి గ్రామం ఆకస్మిక వరదలు, కుంభవృష్టికి కొట్టుకునిపోయింది. సముద్రం మీదపడిందా, అలలు ఒక్కసారిగా చుట్టుముట్టి గ్రామాన్ని తీసుకుపోయాయా అన్నట్లు వరద ఉధృతికి ధరాలి కనుమరుగయిపోయింది. భారీ ఎత్తున ఎగిసిపడిన బురద వరద ధరాలి గ్రామాన్ని కప్పేసింది. ఇపుడు ఆగ్రామం మరుభూమిలా మారిపోయింది. చార్‌ధామ్ యాత్రీకులు ఎక్కువగా ఈగ్రామానికి వస్తుంటారు. యాపిల్స్ ఎక్కువ ఉండే రాష్ట్రంలోని హర్సిల్ లోయ ఈ గ్రామానికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ధరాలి >>2

## నేడు మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరగనుంది. సచివాలయంలో జరిగే ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్టుతెలుస్తోంది. ఈ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా ప్రభుత్వం రేపు ప్రకటన చేయనుంది. అలాగే పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు. ఇటీవల సిఎం సింగపూర్లో పర్యటించారు. ఈ పర్యటనపైనా చర్చ జరగనుంది.

6-8pg2exHMNWJQE 2nd pg_6-8pg2exHMNWJQE.qxd 8/6/2025 12:18 AM Page 1





ప్రధాని మోదీ, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ సమక్షంలో పలు ఒప్పందాలపై సంతకాలు జరిగిన దృశ్యం

# భావనపాడు తీరంలో ముగ్గురు యువకులు గల్లంతు

## గజ ఈతగాళ్లతో గాలిస్తున్న పోలీసులు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఆగష్టు 5 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్ర తీరం స్నానానికి దిగిన ముగ్గురు యువకులు మంగళవారం గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు వజ్రపు కొత్తూరు మండలం పూడి జగన్నాధపురం గ్రామానికి చెందిన తుమ్మల జస్వంత్ (18), మడి వానిపేట గ్రామనికి చెందిన దున్న దుర్యోధన (18)గా గుర్తించారు. మూడో యువకుడు టెక్కలి పట్నం రాయల రాజేష్‌గా గుర్తించారు. ఈ ముగ్గురు యువకులు విజయనగరంలోని ఒక కళాశాలలో డిప్లొమా చదువుతున్నారు. సెలవులకు ఇంటికి వచ్చిన యువకులు భావనపాడు తీరం వచ్చి హార్బరు గట్టు వద్ద సముద్ర స్నానానికి దిగి గల్లంతు అయినట్లు తెలిసింది.ఈ విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్ ఐ నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు గజ ఈత గాళ్ళను పెట్టి గాలింపు చర్యలు చేపట్టారు.




బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక నాయకత్వంలో భారీ ఆదోళన జరిగిన దృశ్యం

# దేశానికే ఆదర్శం పి-4

>> ప్పుడు అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. మార్గదర్శులు బంగారు కుటుంబాలకు వేసే బాట పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా శక్తివంతమై యువతను సృష్టిస్తుందన్నారు.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే**

బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరుమీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి. పి4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పి4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి" అని సిఎం సూచించారు.

**ఉద్యమస్ఫూర్తిగా పి4**

ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదుచేసి ఎఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతంమంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఎ నీడ్ అనే అంశాన్ని కూడా పి4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓమారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులుకూడా ఈకార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేనుకూడా మార్గదర్శిగా పేరు నమోదుచేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆకుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికా బద్దంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్‌ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుప్రజల్ని ఆదుకునేందుకు ముందుకువచ్చాం. బాధితుల్ని తీసుకు వచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

# 42 ఎపిపి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,ఆగస్టు5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) పోస్టుల భర్తీకి పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 11 నుంచి సెప్టెంబరు 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎస్ఎల్‌పి ఆర్‌బి.ఎపి.జిఓవి.ఇన్(ఆంగ్లంలో అన్ని చిన్న అక్షరాలతో) వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబరు 5న రాతపరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పేపర్-1 (ఆబ్జెక్టివ్),మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకూ పేపర్-2(డిస్క్రిప్టివ్)పరీక్ష ఉంటుంది. ఈ మేరకు పోలీసు నియామక మండలి చైర్మన్ రాజీవ్‌కుమార్ మీనా ఓ ప్రకటన విడుదలచేశారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చునని తెలిపారు.

# రేషన్ కార్డులు

>> స్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసామని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కానీ పక్షంలో అధికారుకు హుటాహుటిన చర్యలు తీసుకోవాలి... కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెంచామని, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చామని అన్నారు. లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ కార్యకలాపాలను పెంచామన్నారు. గత సీజన్లో రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేకరించి రూ.12,000 కోట్లు చెల్లించామని చెప్పారు. ఆర్టిఫిసియల్ సహాయంతో పౌర సరఫరాల శాఖలో డేటా అనాలిసిస్ చేస్తున్నామని, సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రజలకు మరింత ఉత్తమ రీతిలో సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం మనఃస్ఫూర్తిగా భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఉద్యోగులకు 4 వేల ఇళ్లు

>> న్నారని.. అమరావతిపై ఎన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని అన్నారు. బ్లూ గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని.. ట్రంక్ రోడ్ల పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని.. తాజాగా ఆయా లేఅవుట్‌లలో మౌలికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు. రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా...నిన్నటి వరకూ రకరకాల కారణాలతో 7 వేల మందికి జమ కాలేదన్నారు.తాజాగా పెండింగ్ లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయి...అయితే బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం,కొంతమంది మరణించడం,మరికొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి నిధులు జమకాలేదన్నారు..అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తున్ను మంత్రి నారాయణ తెలిపారు...కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# భారత్‌పై మరిన్ని సుంకాలు

>> స్తున్న దేశాలన్నీ కూడా ముడిచమురు కొనుగోలులో రష్యాతో కలిసి కొనసాగుతున్నాయని, ఈపరిస్థితుల్లో అమెరికా మాపై ఆంక్షలు ప్రకటించడమేమిటని విదేశాంగశాఖ ప్రకటించింది. యూరోప్ రష్యా వాణిజ్యం అంటే కేవలం ఇంధనం ఒక్కటే కాదని, ఎరువులు, మైనింగ్ ఉత్పత్తులు, రషాయనాలు, ఇనుము ఉక్కు, భారీ యంత్రపరికరాలు, రవాణా సామగ్రి వంటివికూడా ఉన్నాయని భారత్ గుర్తుచేసింది. దేశ శ్రేయస్సును పరిగణణలోనికి తీసుకుని అన్ని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. యూరోపియన్‌యూనియన్ రష్యాతో గత ఏడాది 78.02బిలియన్ డాలర్ల వాణిజనయంచేసిందని స్పష్టంచేసింది. అలాగే ఎల్ఎన్‌జి అంటే ద్రవరూప గ్యాస్ 16.5 మిలియన్ మెట్రిక్‌టన్నులు దిగుమతిచేసుకున్నదని అన్నారు. గతనెల 31వ తేదీనుంచేభారత్ అమెరికాఅమధ్య అగాధ: పెరుగుతూ వస్తోంది. ట్రంప్ 25శాతం సుంకాలుప్రకటించినప్పటినుంచి ఈ వివాదంపెద్దదవుతూ వస్తోంది. అంతేకాకుండా కొన్ని అస్పష్టమైన, ప్రత్యేక సుంకాలు కూడా అవసరమయితే విధిస్తామని అన్నారు. ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్ రష్యాకు ఈ వారంలోనే పర్యటించనున్నారు. అలాగే విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్‌కూడా రష్యాలో పర్యటించేవీలుంది.

# కంటైనర్‌ను ఢీకొన్న కారు

>> లిలావున్నాయి. బెంగుళూరు ఎలక్ట్రానిక్ సిటికి చెందిన శ్రీకాంత్ (35), ఆతని తల్లి లక్ష్మీదేవి( 55), కుమారుడు శ్రియాన్(5) అనే వ్యక్తులు తిరుమల స్వామివారి దర్శనానంతరం తిరుగు ప్రయాణమయ్యారు. ఈనేపథ్యంలో వారు ప్రయాణిస్తున్న కారు తెల్లగుండ్లపల్లె వద్ద ఆగి వున్న కంటైనర్‌ను అతి వేగంగా వెనువైపు నుండి బలంగా ఢీకొంది. దీనితో శ్రీకాంత్, అతని తల్లి లక్ష్మీదేవిలు తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదంతో తీవ్రంగా గాయపడిన శ్రియాన్‌ను ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ఎస్ఐ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే ప్రమాదం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఇదే ప్రాంతంలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరగడంతో పదుల సంఖ్యలో వ్యక్తులు మృత్యువాతపడ్డారు.

# హరిత ఇంధన రాష్ట్రంగా ఎపి

>> స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది. వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ వరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఇది కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమం మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించడం జరిగింది. 2030కి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు.. పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

# బురద వరదలో కరిగిన 'ధరాలి'

>> సమీపంనుంచే భాగీరథి నది కొనసాగుతుంది. రిషికేశ్‌నుంచి బయలుదేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్‌మీదుగా ధరాలికి వస్తారు. సముద్ర మట్టానికి సుమారు 2780 మీటర్ల ఎత్తున ఉన్న ఈ గ్రామంనుంచి గంగోత్రి ధామ్‌కేవలం 20 కిలోమీటర్లే. ఈగ్రామంలో భారీ సంఖ్యలో గెస్టుహౌస్‌లు, లాడ్జిలు కూడా ఉన్నాయి. సమీపంలోనే నీలాంగ్ లోయకూడా ఉంది. భారత్ టిబెట్ మధ్య వాణిజ్యం కొనసాగే పాతమార్గం ఇక్కడినుంచే పోతుంది. ధరాలి సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రీకులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడే ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్‌తాల్‌ప్రదేశానికి ట్రెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీకి సమీపంలోని ఖీర్‌గడ్ నదీపరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలకు నీరునిలిచిపోయింది. ఒక్కసారిగా ఈనీరంతా ధరాలిమార్కెట్‌పై విరుచుకుపడింది. దీనితో ఈగ్రామం కనుమరుగయిపోయింది. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి మొత్తం అందరూ ఈభారీ ఆకస్మిక దుర్ఘటనకు విస్తుపోయారు. ప్రజలను అప్పటికే సురక్షితప్రాంతాలకు తరలించడంతో పెనుముప్పు తప్పింది. అయినా కూడా 60మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. కాగా ఈ మెరుపువరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టుకునిపోయాయి. 12మందికిపైగా శిథిలాలకింద చిక్కుకుని చనిపోయి ఉంటారని గ్రామస్తులు చెపుతున్నారు. భయంతో కేకలు వేస్తూ ఎత్తయిన ప్రాంతాలకు పరుగులుతీసారు. ఈనెల 10వ తేదీవరకూ ఉత్తరాఖండ్‌లోని కొండప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. పర్యాటకులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది.

# ఆపరేషన్ 'కుంకీ' విజయవంతం

>> చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు డిప్యూటీ సిఎం కార్యాలయ అధికారులు తెలిపారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలియవచ్చింది. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఈ ఆపరేషన్‌లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. ఈ నెల రెండవ తేది రాత్రి నుంచి 4వ తేదిఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు అటవీ అధికారులు తెలిపారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు.

**ఇదే తొలి అడుగు :**

కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు అని పేర్కొన్నారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. అడిగిన వెంటనే కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేలకు మరోసారి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని పవన్ తెలిపారు.

# చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తాం

## మగ్గాలకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్..

### రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్..

### చేనేత శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

### జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

**విజయవాడ,, ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.చేనేత రంగానికి ఊతమిచ్చేలా,నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్దమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

# మరో 11 మంది వైద్యులు, నర్సులపై విచారణ

## పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు..

## మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు..

## 2020 లో గుడివాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వాకాలపై ఎసిబి విచారణ

**విజయవాడ, ఆగస్టు5, ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతా రాహిత్యం, అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై మరో 11 మంది వైద్యులు, నర్సులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టెందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. 2020లో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సుల నిర్వాకాలపై ఎసిబి (అవినీతి నిరోధక శాఖ) ఇచ్చిన నివేదికను పరిశీలించిన మంత్రి ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎసిబి ఫిబ్రవరి 2020 లో రెండు రోజుల పాటు తనిఖీ నిర్వహించి నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆరుగురు వైద్యులు, పరిపాలనాధికారి (ఏఒ), ఇద్దరు నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ఎసిబి తనిఖీ చేసిన రెండు రోజుల్లో ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, అంతర్గత ఆడిట్ రిపోర్టులపై తీసుకున్న చర్యలు, రోగులకు భోజన సరఫరా మరియు నాణ్యత మందుల సరఫరా మరియు స్టాకు వివరాలు, నియమాల ప్రకారం వైద్య సిబ్బంది పాటించాల్సిన డ్రెస్ కోడ్, పరిశుభ్రతలకు సంబందించి లోతైన పరిశీలన చేసి, వైద్య సిబ్బందిని ప్రశ్నించిన మీదట రూపొందించిన నివేదికలో పలు లోపాలను వెల్లడించింది. వివిధ స్థాయిల్లో పర్యవేక్షణా లోపాన్ని ప్రధానంగా ఎసిబి వివరించి, తత్ఫలితంగా ఎదురైన అవకతవకలను వివరించింది. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన పర్యవేక్షణ విషయం పై దృష్టి సారిస్తున్న మంత్రి సత్యాకుమార్ యాదవ్ 2020లో ఎసిబి ద్వారా గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో వెల్లడైన ఈ లోపాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబందించి 2014-18 కాలంలో వచ్చిన అంతర్గత ఆడిట్‌నివేదికలపై తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా మంత్రి స్పందించారు. వ్యవస్థ నిర్వహణ మెరుగు పడేందుకు దోహద పడే ఆడిట్ రిపోర్టుల పట్ల ఉదాసీనతను సహించలేమని మంత్రి అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం వాడే పలురకాల కిట్లు, గ్లౌసులు వంటగది, పంపు షెడ్డు, ప్లంబర్ రూమ్ ఇతరచోట్ల చెల్లా చెదురుగా పడి ఉండటాన్ని ఏసి బి పర్యవేక్షణా రాహిత్యానికి సాక్ష్యంగా చూపింది.

వాడటానికి వీలుకాని వాహనాన్ని దీర్ఘకాలం పాటు వదిలించుకోకుండా డ్రైవరును వేరే పనులకు వాడుకొని లక్షల మేరకు జీతం చెల్లించడాన్ని ఎసిబి తప్పుపట్టింది. పర్యవేక్షణారాహిత్యం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడాన్ని ఎసిబి వెల్లడించింది. రోగులకు భోజనం అందించే విషయంలో ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని, భోజన నాణ్యత నాసిరకంగా ఉందని, రోగుల వివరాల్లో తప్పులున్నాయని ఎసిబి వెల్లడించింది. రోగులకు మందుల సరఫరా, స్టాక్ రిజిస్టర్లో వ్యత్యాసాలు, ప్రతిరోజూ రోగులమంచాలపై దుప్పట్లు మార్చకపోవటానికి సంబంధించి ఎసిబి నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మాసిస్టులను బాధ్యులుగా చేసింది.

అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో 2020లోనే ఎసిబి జరిపిన మరో తనిఖీ దరిమిలా ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గత నెల 27న 22 మంది వైద్యులు, ఇతర సిబ్బందిపై విచారణకు ఆదేశించారు. రెండువారాలలోపే అదే రీతిలో మరో నివేదిక వెల్లడవటం గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యానికి, అక్రమాలకు అద్దం పట్టిందని మంత్రి వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ప్రభుత్వాసుపత్రుల్లో పర్యవేక్షణ పటిష్టం చేయడంపై దృష్టిపెట్టిన సత్యకుమార్ యాదవ్ ఈ దిశగా పలు సమీక్షలు చేపట్టారు.

# వారం - వర్జ్యం

తేది : 06-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.2.04
మూల మ.12.56
వర్జ్యం : రా.10.56-12.37
దు.ఉ.11.49-12.40
రాహుకాలం - మ.12.00-1.30

# వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తీరతాయి.

**మిథునం:** అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. సన్నిహితుల నుండి ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** స్థిరాస్తి వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. వైద్య, పారిశ్రామిక రంగాలవారికి అనుకూలమైన కాలం.

**కన్య :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. మంచితనంతో అందరినీ ఆకట్టుకుంటారు.

**తుల :** ముఖ్యమైన పనులు సోదరులతో సకాలంలో పూర్తిచేస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు

**మకరం:** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన ప్రయత్నాలలో విజయంసాధిస్తారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

**మీనం :** జీవితభాగస్వామితో విభేదాలు రాకుండా తగుజాగ్రత్తలు పాటించండం చెప్పదగిన సూచన.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వివేకా హత్యపై విచారణ పూర్తి

>> నర్రెడ్డిపై దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపైనా అభిప్రాయం చెప్పాలని సిబిఐని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో వివేకా హత్య కేసు ట్రయల్, తదుపరి విచారణ ఏకకాలంలో కొనసాగించే అవకాశం వుందా? అన్న విషయంపైనా సిబిఐ అభిప్రాయం చెప్పాలని సుప్రీం కోర్టు కోరింది. వివేకా హత్య కేసులో అన్ని కోణాల్లో విచారణ ముగిసిందని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. జస్టిస్ ఎంఎం సుందరేషన్ నేతృత్వంలోని ధర్మాసనానికి ఈ మేరకు సిబిఐ స్టేటస్ వివరాలను అందజేసింది. మరోవైపు ఇదే కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డితో పాటు మరికొందరు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా దీనిని సిబిఐతో పాటు వివేకా తనయ సునీత సుప్రీం కోర్టులో సవాల్ చేయగా దానిపైనా మంగళవారం నాడు సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. బెయిల్‌పై వున్న వారు సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సునీత తరపు న్యాయవాది సి ద్దార్థ లూద్రా సుప్రీం కోర్టుకు తెలిపారు. వివేకా హత్య కేసు దర్యాప్తు అధికారి రాంసింగ్‌తో పాటు సునీత దంపతులపై నమోదైన కేసులో ఎపి సర్కారు దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకే రాంసింగ్‌తో పాటు సునీత దంపతులపై అప్ప ట్లో కేసు నమోదయ్యిందని క్లోజర్ రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని లూద్రా తెలిపారు. ఈ కేసులో అవినాష్ రెడ్డితో పాటు ఇతర ని ందితుల బెయిల్ రద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని లూద్రా కోరగా దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వే సింది.

3rd G O 06-08Pg3exHMNWJQETP_06-08Pg3exHMNWJQETP.qxd 8/5/2025 11:54 PM Page 1



# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం



వరి నాట్లు వేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ

**స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ లక్ష్మీశ**

**పంట సాగుకు అవసరమైన ఎరువులు సిద్ధం**

**విచ్చలవిడిగా ఎరువులు వాడి నేలను నిస్సారం చేయొద్దు**

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తోందని.. రైతుల క్షేమం, సంక్షేమంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీం పట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధ వారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్సీ కార్డులు, పంట రుణాలు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా ఎరువులు వినియోగించవద్దని, తెలిసో తెలియకో అలా వినియోగిస్తే నేల నిస్సారమై, సాగుకు పనికిరాకుండా పోతుందన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని..అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని.. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.

సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# అమరావతిలో 230 ఎకరాల్లో కల్చర్ డిస్ట్రిక్ట్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నదీ అభిముఖ ప్రాంత (రివర్‌ఫ్రండట్) అభివృద్ధిలో భాగంగా 250 ఎకరాల్లో 'కల్చర్ డిస్ట్రిక్ట్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతిలో హరిత వనాలు, కాలువలు, తటాకాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ ప్రతిపాదనపై ప్రాథమికంగా చర్చించారు. సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ రూపొందించిన రాజధాని అమరావతి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)లో కృష్ణానదీ తీరంలో కల్చర్ డిస్ట్రిక్ట్‌ను ప్రతిపాదించారు. దానికి మరింత విస్తృత రూపం ఇస్తూ రూపొందించిన ప్రణాళికలను అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కల్చర్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనకు సిఎం ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. పూర్తిస్థాయి ప్రణాళికలను త్వరలో సిద్ధం చేస్తారు. రాష్ట్ర చరిత్ర,సంస్కృతి,కళలకు అద్దం పట్టేలా దీన్ని తీర్చిదిద్దాలన్నది ఆలోచనగా ఉంది.కల్చర్ డిస్ట్రిక్ట్‌లో భాగంగా రివర్ ఘాట్,కల్చర్ ప్రొమెనేడ్,లాన్ టెర్రాస్,హైస్ట్రీట్, రివర్ మార్కెట్,క్రాఫ్ట్ విలేజ్,సాంస్కృతిక కేంద్ర,కమ్యూనిటీ ప్లాజా,యాంపీ థియేటర్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదిక, మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్,పిల్లల ఆటపాటల కోసం కిడ్స్ ప్లే ఏరియా,రిబ్బన్ వాక్,సెల్ఫీ కార్నర్స్, వ్యూయింగ్ డెక్‌లు వంటివి ఏర్పాటు చేయబోతున్నారు.

## నన్‌లపై దాడులకు నిరసనగా విజయవాడలో క్రైస్తవ సంఘాల ఆందోళన

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి** క్రైస్తవులపై దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో తెలుగు చర్చెస్ ఆఫ్ ఫెడరేషన్ ఆందళనలు నిర్వహిస్తోంది.అందులో భాగంగా నగరంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. గత వారం విజయవాడలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఇద్దరు మలయాళీ నన్‌లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ .. తెలుగు చర్చిల సమాఖ్య సభ్యులు, క్రైస్తవ సమాజ సభ్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ బిషప్ స్కూల్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమై ఎంజి రోడ్డు గుండా ప్రయాణించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్మృతి వనం పార్క్ వద్ద ముగిసింది. విజయవాడ కాథలిక్ పీఠం ఆధ్వర్యంలో మోన్సిగ్నోర్ ముప్పల ప్రసాద్ నేతృత్వంలో ఈ ర్యాలీ జరిగింది. విజయవాడ కాథలిక్ డయోసెస్ మాన్సిగ్నోర్, ఫెడరేషన్ ఆఫ్ చర్చిస్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రెవరెండ్ ముప్పల ప్రసాద్, బెథెల్ మినిస్ట్రీస్ చైర్మన్ రెవరెండ్ ఎస్. జయ కుమార్, గుణదల చర్చి రెక్టర్ ఫాదర్ ఎలేటి విలియం జయ రాజు, నన్‌లు సుగుణ, సుందరి, ఇతరులు మాట్లాడుతూ నన్‌లపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్‌గఢ్‌లోని రైల్వే స్టేషన్‌లో ఉన్న నన్‌లపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. అయితే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మఅతి వనం వద్దకు చేరుకోకుండా సూర్యారావుపేట వద్ద పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పోలీసులు ఆరోపించారు. అయితే, ర్యాలీలో పాల్గన్న ఒక అసోసియేషన్ నాయకుడు మాట్లాడుతూ " మేము ర్యాలీ నిర్వహించ డానికి ముందుగానే పోలీసుల నుండి అనుమతి తీసుకున్నాము. కానీ, ఒక పోలీసు అధికారి మమ్మల్ని రోడ్డుపై ఆపి, కొవ్వొత్తుల ర్యాలీకి అనుమతి లేదని వాగ్వాదం చేశారు. స్మఅతి వనం వరకు మమ్మల్ని అనుమతించాలని మేము అతనిని అభ్యర్థించినప్పటికీ, పోలీసులు మా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో నన్‌లు బిషప్ అజారియా స్కూల్‌కు తిరిగి వచ్చారు. " అని వివరణ ఇచ్చారు. ర్యాలీలో మైక్‌లను ఉపయోగించడానికి అనుమతి లేదని సౌత్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పవన్ కుమార్ తెలిపారు. "నిర్వాహకులు మైక్‌లను ఉపయోగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతో తాము వాటిని స్వాధీనం చేసుకున్నాము" అని ఎసిపి తెలిపారు.

## గ్రంథాలయం కేంద్రంగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కారం



గ్రంథాలయం కేంద్రంగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కార కార్యక్రమంలో రమాదేవి

**విజయవాడ,ఆగస్టు5, ప్రభాత వార్త ప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం ఘనసన్మానం జరిగింది.గ్రంథాలయం ఆధ్వర్యంలోనే జరిగిన ఈ కార్యక్రమానికి లైబ్రేరియన్ కె.రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను దుశాలువ, జ్ఞానపికలతో ఆమె సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో ఠాగూర్ గ్రంథాలయం కేంద్రంగా చేసుకుని చదువుకున్న 13 మంది విద్యార్థులు ఎంపిక అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బి.ప్రదీప్. పి.శ్రీనివాస్,. జే.వెంకటయ్య, బి.నాగరాజు, జీ.సురేంద్ర బాబు, యన్.పృథ్వీ, .హాలీమ, . ఏ.మహేష్,. గోపి.కె. వాసంతి, కె. సుష్మా శ్రీ, బి. అలివేలు,యం. బాలయ్య మొత్తం 13 మంది ఎంపిక అయ్యారని తెలిపారు వారు ఎంతో కష్టపడి తమ కుటుంబ సభ్యులను, తోటి విద్యార్థులను, గ్రంథాలయ సిబ్బంది అందరినీ గర్వపడేలా చేశారు అని అన్నారు. వారు ఇక్కడితో కాకుండా ఇంకా ఉన్నత స్థానానికి చేరాలని కోరుతున్నాను అన్నారు. అభ్యర్థులు మాట్లాడుతూ గ్రంథాలయంఎంతగానో ఉపయోగపడింది అని, ఇక్కడ చదువుకోవటానికి చాలా సౌకర్యంగా ఉంటుంది అని, కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా దక్కుతుంది అని అన్నారు. నిరాశ పడకుండా ప్రిపరేషన్ చేస్తూ వెళ్తే ఎన్నటికైనా మనకి సరైన ఫలితం వస్తుంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞాన లక్ష్యాలకు తిరుపతి 'ఐసర్' మణిదీపం

## 6వ స్నాతకోత్సవంలో 255మందికి డాక్టరేట్ పట్టాలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సమీపంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ భవిషత్తులో 'శాస్త్ర విజ్ఞాన లక్ష్యాలకు మణిదీపం కాగలదని మంగళవారం జరిగిన పదవ వార్షికోత్సవం,6వ స్నాతకోత్సవ సభలో ప్రసంసించారు. 255 మంది విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను అతిథులు అందించారు. ఐసర్ 2015లో మంజూరు చేసి అదే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించగా సొంత భవనాల్లో మొదటి సారి 6వ స్నాతకోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శాంతను భట్టాచార్య పదేళ్ళలో సాధించిన ప్రగతిని విశ్లేషించారు.పరిశోధన వైజ్ఞానిక అవిష్కరణలకు పునాది వేసే విధంగా తిరుపతి ఐసర్‌ను నిర్మించామన్నారు. సుమారు 256 ఎకరాల్లో నిర్మించిన విద్యాసంస్థ ప్రత్యేక శిల్పకళతో తీర్చి దద్దామన్నారు. ఈ కార్యంపస్‌కు గ్రీహ్ కౌన్సిల్ మరియు తేరి 4 స్టార్ ఎల్‌డి రేటింగ్ ఇచ్చాయని వివరించారు.ఇక్కడ నిర్మించిన ఒక్కొక్క భవనానికి ఎంతో ప్రత్యేకతను ఇచ్చామన్నారు. ముఖ్యంగా గ్రంథాలయం, ఆడిటోరియం వంతి భవనాల్లో భారతీయ, విదేశీ ప్రముఖ శాస్త్రవేత్తలు పేర్లను పొందు పరచామన్నా రు.దానిని నిర్మాణం లోనే మిళితం చేసామని భట్టా చార్య వివరిం చారు. భారతీయ శాస్త్రీ య రంగంలో ప్రతిభకు తిరుపతి ఐసర్ పట్టం కట్టిందన్నారు. పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధించి నట్లు భట్టాచార్య వివరించారు. ఈ విద్యా సంవత్సరం 210పరిశోధనా పత్రాలు ప్రచురించబడ్డాయని ఇందుకు రూ.29.43 కోట్లు బహిరంగ పరిశోధనా నిధులు అందుకున్నామని వివరించారు. నెచర్ ఇండెక్స్ 2025 ప్రకారం తిరుతపి ఐసర్ 33వ స్థానంలో నిలిచినట్లు డైరెక్టర్ భట్టాచార్య వివరించారు.స్టాన్ ఫోర్ట్ యూనివర్శిటి ప్రకటించిన 'ప్రపంచ ఉత్తమ 2శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఎనిమిది మంది ఫ్యాకల్టీ సభ్యులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి తిరుపతి ఐసర్ కొత్తగా ఒరెండు సంవత్సరాల మాస్టర్ బై రీసెర్చ్ (ఎంఎస్-ఆర్) కోర్సును ప్రారంభిస్తున్నట్లు వివరించారు.ఈ విద్యాసంవత్సరం కొత్తగా 400 మంది విద్యార్థులు చేరుతున్నట్లు వివరించారు. స్పోర్ట్స్ కాంప్లెక్సు, ఫైవ్‌స్టార్‌ల్యాబ్స్,పేఅండ్ ఈట్ మెస్, ఆధునిక నివాసాల మధ్య విద్యార్థుల సంపూర్ణ అబివృద్ధికి ఏర్పాట్లు చేస్తున్నట్లు భట్టాచార్య వివరించారు. నేల ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చగల శక్తికి శాస్త్రవేత్తలకు ఉంది. సోమయ్య ముఖ్యఅతిథిగా వచ్చిన గోదావరి బయోరిఫైనరిస్ లిమిటెడ్ చైర్మన్ సోమయ్య విద్యాసంస్థల ఛాన్సలర్ సమీర్ సోమయ్య విద్యార్థులను ఆకర్షిస్తూ తన ప్రసంగాన్ని ఆంగ్లంలోనూ,హిందీలో సాగించారు.

## రైల్వే జోనల్ ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో గజరాజు ప్యానల్ ఘన విజయం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** అకిల భారత రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం దక్షిణ మధ్య రైల్వే జోనల్ కమిటీకి నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి బి వీరన్న,రైల్వే పరిశీలకుడు యట్టయ్యలు ప్రకటించారు. అసోసియేషన్ జోనల్ కమిటీకి రానున్న మూడేళ్ళ కాలవ్యవధికి నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో ఏనుగు(గజరాజు), ధర్మచక్రం ప్యానల్‌ల మధ్య పోటీ హోరా హోరీగా సాగింది. ఈ ఎన్నికలలో ఓటర్లు ఏనుగు (గజరాజు) ప్యానల్‌కు పట్టం కట్టారు. జోనల్ అధ్యక్ష పదవికి ఏనుగు ప్యానల్ నుండి పోటీ చేసిన ఏ వినోద్ తన ప్రత్యర్థిపై 11ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధర్మనాయక్ 12ఓట్ల మెజార్టీతోను, జోనల్ కార్యదర్శిగా జి దాశరథి క్రిష్ణ 14ఓట్ల మెజార్టీతో, జోనల్ అదనపు కార్యదర్శిగా కెపి హరిప్రసాద్ రెండు ఓట్ల మెజార్టీతో కీలకమైన జోనల్ కోశాధికారిగా రాయలసీమ గుంతకల్లు డివిజన్ నుంచి పోటీ చేసిన యస్ సాయిబాబా తన సమీప ప్రత్యర్థిపై అత్యధికంగా 20ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించినట్లు ఎన్నికల అధికార యంత్రాంగం ప్రకటించింది.

## అమరావతి నిర్మాణంలో ప్రజాభాగస్వామ్యం

**- విరాళాల స్వీకరణకు సిఆర్డీఎ ఆహ్వానం**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా విరాళాలు స్వీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలన్న ఆకాంక్ష ఉన్న వారి కోసం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ సిఆర్‌డిఏ.ఎపి.జిఓవి.ఇన్‌లో ఇందుకు ప్రత్యేకంగా 'డొనేట్ ఫర్ అమరావతి' నే ఆప్షన్ ఇచ్చారు. దీనిపై క్లిక్ చేస్తే...క్యూ ఆర్ కోడ్ వస్తుంది.ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే...పేమెంట్ గేట్‌వే వస్తుంది. అందులో విరాళం అందచేయాల్సిన మొత్తాన్ని నమోదు చేసి...మన యూపీఐ పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి.ఆ మొత్తం సీఆర్డీఏ ఖాతాకు జమవుతుంది.2015 అక్టోబరులో కొత్త రాజధాని నిర్మాణం కోసం అప్పటి సిఎం చంద్రబాబు...'మై బ్రిక్...మై అమరావతి'ని ప్రారంభించారు. ఒక్కో ఈ-ఇటుకను రూ.10 వెచ్చించి ప్రజలు కొనుగోలు చేశారు. దీనికి ప్రపంచ వ్యాప్తంగా ...పలు దేశాల నుంచి అనూహ్య స్పందన కనిపించింది.

## సెప్టెంబర్12నుండి తిరుపతిలో స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు



**తిరుపతి.ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తిరుపతిలో సెప్టెంబర్ 12నుండి 14వ తేదీవరకు మూడురోజులపాటు శ్రీకృష్ణదేవ రాయ స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శాస్త్రీయ నృత్య జానపద పోటీలు ఉంటాయన్నారు. బృందం నృత్యాలలో తమ ప్రతిభ చూపిన కళాకారులకు మొదటిబహుమతిగా 10వేల రూపాయలు, రెండోబహుమతిగా 6వేలు రూపాయలు, తృతీయ బహుమతిగా 3వేల రూపాయలు, సోలో నృత్యోత్సవాల్లో విజేతలకు మొదటి బహుమతి 4వేలు, రెండోబహుమతి 3వేలు. మూడోబహుమతి 2వేల రూపాయలు ,జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు మెమోంటోలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. తిరుపతి,చిత్తూరు, కడపజిల్లాల కళారారులు 12వతేదీ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రంగస్థలి కార్యదర్శి కెఎన్ రాజ,9347046608నంబర్‌కు సంప్రదించాలని, ఆగస్ట్ 20వతేదీ లోపు దరఖాస్తులు పంపాలని కోరారు.

## అమరావతిలో ముమ్మరంగా భూగర్భ విద్యుత్‌లైన్ల పనులు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఇక్కడ ఇప్పటికే జనావాసాలకు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయించింది..ఈ భూముల్లో చాలా చోట్ల 220 కెవీ.132 కెవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల స్థంభాలు ఉన్నాయి. వీటి వల్ల నిర్మాణాలకు ఇబ్బందులు రాకుండా భూగర్భ విద్యుత్ లైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రస్తుతం తాళ్ళాయపాలెం లోని 400 కెవీ సబ్‌స్టేషన్‌తో పాటులింగాయపాలెం,నేలపాడులో నిర్మించబోయే 220 కెవీ ఉపకేంద్రాల నుంచి లైన్లను భూగర్భంలో వేసే పనులు,ఇప్పటికే ఉనన టవర్లనుమార్చే పనులు జరుగుతు న్నాయి. భూగర్భంలో డక్ట్‌లు ఏర్పాటుచేస్తున్నారు.

# పరిశ్రమలో ఇంటర్న్‌షిప్‌లు.. భద్రతకు ఒప్పందాలు

**- కోర్సులు,సిలబస్ రూపకల్పనకు నోడల్ సెంటర్లుగా వర్సిటీలు**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు కల్పించడానికి,వాటి భద్రతకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు ఫ్యాక్టరీస్ విభాగం సోమవారం శ్రీ వెంకటేశ్వర,జెఎన్‌టీయూ-అనంతపురం విశ్వవిద్యాలయాలు,ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్‌తో ఒప్పందాలు కుదుర్చుకుంది. విజయవాడ లోని కార్మిక శాఖ కమీషనర్ కార్యాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో వీరు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ప్రతిపాదనను ఆ శాఖ కార్యదర్శి శేషగిరిబాబు తీసుకొచ్చారు. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తారు. పరిశ్రమల్లో భద్రతకు సంబంధించి విశ్వవిద్యాలయాలు సాంకేతిక మద్దతునిస్తాయి. రాష్ట్రం లోని 200 ప్రమాదకర పరిశ్రమల్లో ప్రస్తుత పరిస్థితులు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై థర్డ్‌పార్టీ ఇచ్చే నివేదికను వర్సిటీలు పరిశీలిస్తాయి. ఫ్యాక్టరీల్లో భద్రత అధికారులను నియమించుకోవాలనే నిబంధన ఉంది. ఇందుకోసం వర్సిటీలు పీజీ డిప్లొమా కోర్సులు తీసుకురావడం లేదంటే కోర్సుల్లోనే అదనంగా సబ్జెక్టును చేర్చడం లేదా కిన్ని చాప్టర్లు ప్రవేశపెట్టడం లాంటివి చేస్తాయి.ఐటీఐ,డిప్లొమా,

బీటెక్‌ల్లో సిలబస్‌ను ప్రవేశపెట్టేందుకు వర్సిటీలు నోడల్ సెంటర్లుగా పనిచేస్తాయి. భద్రతపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు.

# తిరుమల సమాచారం

## పవిత్ర ప్రతిష్టతో ఉత్సవాలు ఆరంభం





**తిరుమల,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో మూడురోజులు నిర్వహించే పవిత్రోత్సవాలు మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా ఆరంభమయ్యాయి. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే ఈ పవిత్రోత్సవాలు మంగళవారం నుండి మొదలయ్యాయి. వైఖానస ఆగమోక్తంగా జరిపించే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఉదయం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారిని సంపంగిప్రాకారంలోని పవిత్రమండపంలోనికి వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. వేడుకగా ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. వేదపండితులు వేదసూక్తాలను పఠించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామిఅమ్మవార్లు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాల్లో తొలిరోజు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పవిత్ర ప్రతిష్ట చేపట్టారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయ్యంగారు, చిన్నజీయ్యంగారు. టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం సీనియర్ ఐపిఎస్ కుమార్‌విశ్వజిత్ కుటుంబంతో కలసి, సినీనటుడు జయరాం కుటుంబం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనంతో అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రావణపౌర్ణమి రోజున మొగలిచర్ల దత్తాత్రేయ ఆలయంలో చండీహోమం



**తిరుపతి,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా 9వ తేదీ శనివారం నెల్లూరుజిల్లా లింగ సముద్రం మండలం మొగలిచర్లలోని దత్తాత్రేయస్వామి మందిరంలో చండీహోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమంలో భక్తులు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా పాల్గొనవచ్చని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆలయంలో నేరుగా హోమంలో పాల్గొనదలచిన భక్తులు 8వతేదీ నేరుగా ఉదయం 10గంటలకు ఆలయంవద్దకు చేరుకుని పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మొగలిచర్లగ్రామంలో శీతలాదేవి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంతో శుక్ర,శనివారాల్లో మొగలిచర్లకు రాకపోకలు నిలుపుదలచేశారన్నారు. మరిన్ని వివరాలకు 9908973699,9182882632 నంబర్లకు సంప్రదించాలని నాగేంద్రప్రసాద్ కోరారు.

## భాకరాపేటలో కుటుంబ కథాచిత్రం షూటింగ్

**యర్రావారిపాలెం,ఆగస్ట్ 5ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని భాకరాపేటలో సరికొత్త కుటుంబ కథాచిత్రం షూటింగ్ మొదలైంది. జైచిరంజీవ ఆర్ట్‌క్రియేషన్స్‌పై ప్రొడక్షన్ నంబర్ 3 చిత్రం కోదండరామ ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ముహూర్త సన్నివేశానికి ముఖ్యఅతిధులుగా తిరుపతి ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ కరుణానిధి క్లాప్‌కొట్టారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ డాక్టర్ జిఎస్ ప్రసాద్ కెమెరా ఆన్‌చేశారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. వాసుదేవరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎస్వీరంగారావు అవార్డు గ్రహీత రేవు సీతారం, సూర్యకాంతం అవార్డుగ్రహీత సుందరమ్మ, ఈశ్వర్‌సేత, తమ్మిశెట్టి మురళీరాయల్ ప్రదాన పాత్రల్లో నటించనున్నారు. గ్రామీణప్రాంతాల్లో షూటింగ్ జరుపుకోవడం వల్ల ఈ ప్రాంతాలు గురించి ప్రజలకు తెలుస్తుందన్నారు. పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం కలుగుతుందని డాక్టర్ కరుణానిధి తెలిపారు.

## మాటేసి.. వెంటాడి.. వేటాడి పిల్లిని పట్టుకోలేని చిరుత

**తిరుమల,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్ ప్రాంతంలోని గంగమ్మగుడిలో సోమవారం అర్ధరాత్రి సంచరించిన పిల్లిని సమీపంలోనే మాటేసి...చెట్టుపక్కన నక్కి దాగిఉన్న చిరుతపులి పట్టుకుని వేటాడేందుకు శతవిధాలా ప్రయత్నించింది. చివరకు సాక్షాత్తు ఆ గంగమ్మతల్లి పిల్లి ప్రాణాలు కాపాడిందనే స్థానికులు మంగళవారం ఉదయం చర్చించుకున్నారు. బాలాజీనగర్ ప్రాంతం వైపు, తిరుమలలో ఇటీవల చిరుతపులుల సంచారం ఉంది. సోమవారం అర్ధరాత్రి ఓ చిరుతపులి అడవిలోంచి ఆహారంకోసం అటుగా గంగమ్మగుడి వద్దకు వచ్చింది. అదే సమయంలో ఓ పిల్లి గుడిలో ఉంది. పిల్లిని చూసిన చిరుత మాటేసి వేటాడే ప్రయత్నం చేసింది. చిరుతపులి దాడితో పిల్లి కూడా కొన్ని సెకన్లు పోరాడి తప్పించుకుంది. అక్కడ నుండి పరుగులుతీసింది. దీనికి సంబంధించిన గుడి పక్కన ఉన్న సిసికెమెరాల్లో ఈ సంఘటన దృశ్యాలు రికార్డయ్యాయి. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి,గంగమ్మతల్లి పిల్లి ప్రాణాలు కాపాడారనేది స్థానికుల విశ్వాసం. చిరుత అక్కడ నుండి అడవిలోకి వెళ్ళింది. చిరుతపుల్లి గంగమ్మగుడి వరకు రావడంతో స్థానికులు, భక్తులు భయపడుతున్నారు. అటవీశాఖ అదికారులు చిరుతను పట్టివేయడానికి బోన్లు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పుష్కరిణి మరమ్మతు పనులు వేగవంతం

**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి.పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23నవెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపడుతున్నారు. ఈ పనులు వేగవంతంగా ,పారదర్శకంగా చేసేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు సూచించారు. 20వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలాచరిస్తున్నారు. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగించారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపట్టేందుకు సిద్ధమయ్యారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలో నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు.

వార్త

చెవిటివాడు ఎవరు? మాట వినలేనివాడు కాదు,
మంచి మాట విననివాడు.

-మార్టిన్ లూథర్ కింగ్

# 'జన' ఔషధి చౌక బేరం!

దేశంలో రోగాల విస్తృతి ఎంత మేరకు ఉందో అంతే స్థాయిలో నకిలీ ఔషధాల విక్రయమూ వ్యాప్తి చెందుతోంది. ఔషధ నియంత్రణ మీద ప్రభుత్వాల పట్టు గురించి చెప్పాల్సి వస్తే సరిపోదనే చెప్పాలి. నిషేధిత మందులే కాదు, నకిలీమందులు కాలం చెల్లిన ఔషధాలు కూడా ఇప్పటికే మందుల షాపుల్లో దొరకుతాయి. మందుల షాపు అనగానే అదేదో ఒక వ్యాపార విక్రయశాల కనుక తెలిసో తెలియకో విక్రయాలు జరుగుతున్నాయని సరిపెట్టుకోలేం. అక్కడ ఔషధ వినియోగం, దుష్ప్రభావాల గురించి బాగా తెలిసి వివరించ గలిగిన 'ఫార్మాసిస్ట్' ఉండడం తప్పనిసరి కావున. పైగా ప్రభుత్వాల ద్వంద్వ ప్రమాణాల కారణంగా మార్కెట్‌లో ఒక ఔషధాల కాంబినేషన్ ఫార్ములాలో ప్రఖ్యాతఫార్మసీ కంపెనీలు సాధారణ మందుల జనరిక్ మందులు బజార్లో విరివిగా దొరుకుతున్నాయి. ఈ రెండింటికీ మించి మరి కొన్ని ఫార్మా సంస్థలు సాధారణ ధరలు, జనరిక్ ఔషధ ధరలకు మధ్య ధరలకు మరికొన్ని కాంబినేషన్‌లను సరఫరా చేస్తున్నాయి. ఇలా ధరల తేడాల మధ్య ఒకే రకపు ఔషధాల కొనుగోలుకు వినియోగదారుడు వెంపర్లాడుతున్నాడు.గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే గతంలో నేరుగా మందుల షాపుల్లో కొనుగోలు చేసే రోగులు ఇప్పుడు తాజాగా పెయిన్ కిల్లర్‌లు, బి.పి.,మధుమేహం షుగర్‌ల వంటి వ్యాధులకు సంబంధించి కాంబినేషన్ డ్రగ్స్‌ను 'జనరిక్' పేర్లతో అతి తక్కువ ధరకు లభించే షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. దానివల్ల అవసరమైన ఔషధాలను తక్కువ ధరకు తెచ్చుకోగలుగుతున్నారు. డాక్టర్లు నేరుగా 'జనరిక్' పేర్లతో రాయడంలోనూ చొరవ చూపడం లేదు. జనరిక్ పేర్లతోనే ప్రిస్క్రిప్షన్‌లు రాసి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తగు ఉత్తర్వుల్చినా డాక్టర్లెవరూ వాటిని పాటించి తమ ప్రిస్క్రిప్షన్ తయారీలో వాడటానికి అలవాటు పడలేదు. ఇష్టపడడం లేదనే అనుకోవాలి. లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు చౌకధరలకే అత్యవసర ఔషధాలను అందిస్తున్నామని పదేపదే చెప్పదలచుకున్నా అందులో వాస్తవాలు అతి తక్కువగా ఉంటున్నాయి. మందులు రాసిన డాక్టర్ వివేకాన్ని బట్టి రోగులపైభారం పడుతుంది. నేరుగా ఏ డాక్టరూ 'జనరిక్' మందును ప్రిస్క్రిప్షన్ చేసిన దాఖలాలు కనబడవు. దానాదీనా ధరల భారం తగ్గించడంలో ప్రభుత్వ నిర్ణయాలు ఏ మాత్రం వినియోగదారునికి ఉపయోగపడేలా లేవు. ప్రభుత్వాలు తాము కాలం చెల్లిన మందుల్ని తొలగించినట్లు చెబుతూనే వాటి వాడకాలపై నిషేధం విధిస్తోంది. అలాగే కొన్ని కాంబినేషన్లను వాడొద్దని చెబుతోంది. కానీ అంతే ధైర్యంగా 'జనరిక్' మందుల విక్రయాలు అత్యంత అవకాశాలున్నాయని చెప్పడంలో ధైర్యం చేయలేకపోతోంది తాజాగా 35 అత్యవసర ఔషధాల ధరలు తగ్గించినట్లు ప్రకటించింది. అవన్నీ ప్రాణాంతక రోగాలకు వాడే మందులే.నిత్యావసర ఔషధాలే. మధు మేహం, గుండె సంబంధిత వ్యాధులు, యాంటీ బయో టిక్ సహా వివిధ రకాల కీలక ఔషధాలే ఉన్నాయి. కొత్త గా నిర్ణయించిన ఔషధాలు వాటి ధరలు తగ్గిన వైనాన్ని డీలర్లు తమ దుకాణాల్లో వినియోగదారులకు కనిపించేలా బోర్డులుపెట్టాలని జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థకోరింది. ప్రధానంగా పారాసిటమాల్, ఎసిలోఫెనాక్, ట్రిప్సిన్, కైమోట్రిప్సిన్ మెట్‌పార్మిన్, అటోర్వాస్టాటిన్ కాంబినేషన్ టాబ్లెట్‌లు మధుమేహ నియంత్రణ మాత్రల ధరలు కూడా తగ్గాయి. ఔషధాల ధరల నియంత్రణలో సత్ఫలితాలు లేవని గతంలో తెచ్చుకున్న స్టాక్‌ధర తగ్గించి అమ్మితే నష్టంవస్తుందని ఒకసారి, తీరా కొత్తగా సరకు రానందున పాతమాత్రలు పాతధరలు తప్పవంటూ కొన్నాళ్లు... ఆపైన వినియోగదారు తమ ఔషధ వినియోగాన్నే తప్ప ఇతరాలు పట్టించుకోరు.అదే వినియోగదారు కొంప ముంచుతోంది. మధ్యలో నకిలీ ఔషధాలు కూడా మార్కె ట్‌లోకి వచ్చేస్తున్నాయి. అసలైన ఔషధాల పేరిట మరికొన్ని ఔషధాలు మార్కెట్‌లో దొరకుతున్నాయి. వాటి గురించే ఇప్పుడు ఎల్లెడలా ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ ఔషధాల్లో హానికారక పదార్థాలుకానీ, ముడి పదార్థాలో ఒకవేళ కలిసి ఉంటే అవి ప్రాణాంతకం కావొచ్చు. శరీరంలో విషప్రభావాలు కల్పించవచ్చు. నకిలీ మందుల విక్రయంనేరమని తెలిసినా వాటినివ్యాప్తి చేయడం కొందరుపనిగా పెట్టుకుంటారు.అందుకు చాలామంది రోగగ్రస్తులు నమ్మకమైన మందుల షాపులలోనే మందులు కొనుక్కొంటారు. ఎలాంటి మందులు వాడినా డాక్టరు సునిశిత పరిశీలన,రోగవిశ్లేషణ ద్వారానే ఆరోగ్య వంతులు కాగలరు. అందుకే డాక్టరు సలహా సంప్రదింపులు అవసరం అని గుర్తించాలి. ఉత్తరప్రదేశ్‌లో గత యేడాది రూ. 30.77 కోట్ల మేరకు విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్నారు. అదే కాలంలో 1166 డ్రగ్ లైసెన్సులు రద్దు చేసి, 68 మందిని అరెస్టు చేశారు. పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో 1.4 కోట్ల రూపాయల విలువైన 1.4 కోట్ల టాబ్లెట్స్,2లక్షల క్యాప్సిల్స్ పట్టుకున్నారు. వీటిలో నకిలీ కొలెస్ట్రాల్ మందులు ఎక్కువగా ఉన్నాయి. సింథటిక్ డ్రగ్స్, మైఫిడ్రోన్,కొకైన్ రోజువాస్ వంటి నకిలీ ఉత్పత్తులను పట్టుకొన్నారు. ఇటీవలనే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో ఇద్దరు హోల్‌సేల్ ఔషధ విక్రేతల నుంచి కొలెస్ట్రాల్ నియంత్రణ మందులను పట్టుకుని డ్రగ్స్ సీజ్ చేశారు.ఈరకం మందులు సీజ్ చేయడం ఇదే తొలిసారని ఔషధ నియంత్రణ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా వాడే మందులకు ప్రత్యామ్నాయంగా చౌకధరకు లభించే జనరిక్ మందులు ఉన్నా ఇతరత్రా ప్రత్యేక ప్రత్యామ్నాయ మందుల కోసం ధరభారం తగ్గుతుందనే ఉద్దేశంతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో నేరుగా తక్కువ ధరకే దొరికే జనరిక్ ఉత్పత్తుల ప్రోత్సాహమూ అవసరమే!



గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.

లోవెల్



కీర్తి అత్తరులాంటిది. పైపైన చల్లుకోవాలే గాని తాగుతూ కూర్చోకూడదు.

హరివంశరాయ్ బచన్


# జల సమస్యను రెండు రాష్ట్రాలు పరిష్కరించుకోలేవా?

**కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంవల్ల మహారాష్ట్ర, ఒడిశా,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ వాటా పెంచాలని కోరే అవకాశం ఉంది. కాబట్టి, పరస్పర చర్చల ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిపుణుల అభిప్రాయం. ఇటీవలిజూలై 16న న్యూఢిల్లీలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో కీలక సమావేశం జరిగింది. కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకు ఆమోదం, వివాదాల పరిష్కారానికి సమగ్ర ఆలోచనలపై చర్చ లాంటి నిర్ణయాలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకంపై రాజకీయ లాభనష్టాలకంటే ప్రజల శ్రేయస్సు ముఖ్యం. నదీజలాలు భవిష్యత్ తరాలకు ప్రాణాధారం. అందుకే పారదర్శకత, శాస్త్రీయత, సమాఖ్య స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొత్త కమిటీపై ప్రజలు ఆశగా చూస్తు న్నారు. ఇది శాశ్వత పరిష్కారానికి తొలి అడుగు కావాలని కోరుకుందాం.**



మన్నారం నాగరాజు

పంతొమ్మిది వందల యాభై ఆరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యాక వ్యవసాయ అభివృద్ధిలో సాగునీటికి ప్రాధాన్యం పెరిగింది. రాష్ట్ర భౌగోళిక నిర్మాణం, సముద్ర తీర ప్రాంతం, నదుల సమృద్ధి, జనాభాలో 72.7 గ్రామీణులు వ్యవసాయంపై ఆధారపడటంతో సాగునీటి అవసరం స్పష్టమైంది. రాష్ట్రంలో సుమారు 40 శాతం పంట భూమి సాగునీటి ఆధారితంగా ఉండగా, అందులో 95శాతం వరి పంటకే ఉపయోగపడుతోంది. స్వాతంత్ర్యం తరువాత ఇంజినీర్లు, ఆర్థికవేత్తలు, వాతావరణ నిపుణులు కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించారు. బ్రిటిష్ కాలంలో నిజాం సాగర్, ప్రకాశం బ్యారేజ్, సర్ ఆర్థర్ కాటన్, గోదావరి డెల్టా వంటి కొన్ని ప్రాజెక్టులే ఉండగా, 1956 తర్వాత నాగార్జునసాగర్, శ్రీరాం సాగర్, సోమశిల వంటి మేజర్ ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్న నదులపై అనేక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. 2000-01 నాటికి 45.27లక్షల హెక్టార్లకు సాగునీరు అందించబడింది. ఉపరితల జలాలు, భూగర్భ జలాలపై ఆధారపడే ఈ వ్యవస్థలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పాత్ర ఉంది. అయితే సాగునీటి వనరుల వినియోగంలో సమర్థత, సమాన పంపిణీ, పర్యావరణ పరిరక్షణపై చర్చ అవసరం. రాష్ట్రాల మధ్య గోదావరి జలాలపై ఉన్న వివాదాలపై 1980లో ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా 6.5 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించబడింది. మిగతా ప్రాజెక్టుల వ్యయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఉదాహరణకు, శ్రీరాంసాగర్ వ్యయం రూ. 4,010 లక్షల నుండి రూ.31,800 లక్షలకు పెరిగింది. 2008 నాటికి 20ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. పోలవరం, తెలుగు గంగ, నెట్టెంపాడు, కల్వకుర్తి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్నాయి. తెలుగు గంగప్రాజెక్టు ద్వారా చెన్నై నగరానికి తాగునీరు, 2.3లక్షల హె.కి సాగు నీరు అందించబడుతోంది. చిన్నతరహా వనరుల అభివృద్ధి కూడా గణనీయంగా జరిగింది. 2000-01 నాటికి 20.3 లక్షల చిన్న వనరులు అందుబాటులో ఉన్నాయి. అయితే భూగర్భజలాల అధిక వినియోగం, చెరువుల పూడిక సమస్య, నిర్వహణ లోపాలు సాగు సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. చివరిగా, సాగునీటి రంగంలో మౌలిక మార్పులకు దోహదపడే విధంగా సమగ్ర ప్రణాళికలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తూ, మధ్యతరహా ప్రాజెక్టులకు, చిన్నవనరుల అభివృద్ధికి దృష్టి సారించాలి. నిక్షిప్త వనరులను సమర్థవంతంగా వినియోగించేం




దుకు శాస్త్రీయ ధోరణిలో ముందుకెళ్లాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం దశాబ్దకాలంగా కొనసాగుతోంది. 2014 రాష్ట్ర విభజన జరిగినప్పటికీ, కృష్ణా, గోదావరి నదుల్లో నీటి పంపకంలో స్పష్టత లేకపోవడం, ప్రాజెక్టులపై అనుమతుల కలిగించకపోవడం, కేంద్ర ప్రభుత్వ జోక్యం స్పష్టంగా లేకపోవడం వల్ల సమస్య మరింత సంక్లిష్టమవుతోంది. తెలంగాణ ఏర్పాటైనప్పుడు రాష్ట్రానికి కృష్ణానదిలో తగిన వాటా లభించకపోవడం అన్యాయం అని భావించింది. ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్, నల్గొండ వంటి జిల్లాలు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొనడం, సాగు నీటి అవసరాలు తీరకపోవడం విశేషంగా ప్రస్తావించబడింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ద్వారా జరిగిన నీటి కేటాయింపులు తెలంగాణ రాష్ట్రం ఆమోదించలేదు. ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలై ఉంది. కేంద్రం మాత్రం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం వ్యవహరించాలని అభిప్రాయపడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను విస్తరించడంతో, కృష్ణా బేసిన్ వెలుపల నీటిని తరలించే ప్రణాళికలు ప్రారంభమయ్యాయి. 2020లో రాయలసీమ ఎత్తిపోతల పథకంకి జీవో 203 ద్వారా రూ.24000 కోట్లు మంజూరు చేయడం తెలంగాణ తీవ్ర వ్యతిరేకతను కలిగించింది. ఇది కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నా, కేంద్రం చర్యలు తీసుకోలేకపోయింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, సీతారామ, దేవాదుల వంటి గోదావరి ప్రాజెక్టులను కేంద్రం కొత్త ప్రాజెక్టులుగా గుర్తించి, డిపిఆర్‌లు సమర్పించమని కోరడం రాష్ట్రాన్ని నిరాశకు గురిచేస్తోంది.అవి 2014కు ముందే ప్రారంభమైన ప్రాజెక్టులని తెలంగాణవాదిస్తోంది. మరోవైపు, కేంద్రం ఈ ప్రాజెక్టులకు సాంకేతిక సలహాకమిటీ ఆమోదం లేకుండా ముందుకెళ్లవద్దని సూచిస్తోంది. గోదావరి నదిపై ఇప్పటికే బచావత్ అవార్డు, జిడబ్ల్యుడిటి, కెడబ్ల్యుడిటి1 వంటి జలపంపక అవార్డులు ఉన్నాయి. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంవల్ల మహారాష్ట్ర, ఒడిశా,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ వాటా పెంచాలని కోరే అవకాశం ఉంది. కాబట్టి, పరస్పర చర్చల ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిపుణుల అభిప్రాయం. ఇటీవలిజూలై 16న న్యూఢిల్లీలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో కీలక సమావేశం జరిగింది. కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకు ఆమోదం, వివాదాల పరిష్కారానికి సమగ్ర ఆలోచనలపై చర్చ లాంటి నిర్ణయాలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకంపై రాజకీయ లాభనష్టాలకంటే ప్రజల శ్రేయస్సు ముఖ్యం. నదీజలాలు భవిష్యత్ తరాలకు ప్రాణాధారం. అందుకే పారదర్శకత, శాస్త్రీయత, సమాఖ్య స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొత్త కమిటీపై ప్రజలు ఆశగా చూస్తు న్నారు. ఇది శాశ్వత పరిష్కారానికి తొలి అడుగు కావాలని కోరుకుందాం. ●

# మానవతా విలువలు పెంచే విద్య కావాలి

సోరుపాక అనిల్ కుమార్

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల స్థాయిలో, చదువుల ఒత్తిడికి తట్టుకోలేక ఎంతోమంది యువత జీవితం మీద ఆశ కోల్పోతున్నారు. ప్రతి సంవత్సరం పది, ఇరవైకాదు,వందల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఈ దారుణ వాస్తవం మన సమాజం, విద్యా వ్యవస్థ, తల్లిదండ్రుల బాధ్యతా భావాన్ని ప్రశ్నించే స్థితికివచ్చింది. చదువు అనే పవిత్రమైన పదం ఇప్పుడు విద్యార్థులకు భయపదకంగా మారింది. జీవితాన్ని వెలిగించాల్సిన విద్య, ఎందుకు చీకట్లో ముంచుతోంది? ఒక విద్యార్థి ఉదయం నాలుగు గంటలకే లేచి, రాత్రి పది గంటల వరకు ఒక మెషీన్లా చదివే విధంగా షెడ్యూల్ చేస్తే అతని వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, భావోద్వేగాల స్థానమే ఎక్కడ ఉంది? అతని ఆనందం, కలలు, విశ్రాంతి అన్నీ పాఠ్యపుస్తకాల మధ్య రేకుల్లా తుడిచిపెట్టినట్లు పోతున్నాయి. చదువు అనేది నేర్చుకోవడం కోసం, జీవన నైపుణ్యాల కోసం ఉండాలి. కానీ అది ఇప్పుడు గడియారాన్ని లెక్కపెట్టి బాధగా మారింది. ప్రత్యేకించి ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు వారి 100 రిజల్ట్ స్టేట్ టాపర్ మా కళాశాల నుంచే అనే ప్రకటనల కోసం విద్యార్థుల జీవితాన్ని సర్వస్వంగా వాడుకుంటున్నాయి. పబ్లిక్ ప్రాపర్టీ కంటే తక్కువ స్థాయిలో కూడా విద్యార్థులను గౌరవించకపోవడం, వారిని టార్గెట్ ర్యాంక్ల కోసం ఒత్తిడికి గురిచేయడం, మానవ సంబంధాలే లేకుండా ఒక పరీక్షల యంత్రంగా మలచడం ఇవన్నీ విద్య అనే మహత్తరమైన భావనను మట్టికరిపిస్తున్నాయి. నువ్వు ఈ టెస్టులో పాస్ కాకపోతే తల్లిదండ్రులకు ఫోన్ చేస్తాం, తక్కువ మార్కులు వస్తే వర్క్ సెక్షన్లో పెట్టేస్తాం, మరెక్కడైనా అడ్మిషన్ తీసుకోరు వంటి బెదిరింపులు ఇవే వారి భవిష్యత్తు నిర్మించాల్సిన గురువుల మాటలైతే, విద్యార్థులు దిక్కుతోచని స్థితిలోకి ఎందుకు వెళ్లరు? అంతేకాదు, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు పరిమితమయ్యాయి. విద్యార్థుల అనుభవాలు, భావోద్వేగాలు, అభిరుచులు అన్నీ అణగిపోతున్నాయి. సమస్య చెప్పుకునే వేదిక లేదు. నాలో ఏదో తేడా



ఉంది, నేను ఎందుకు ఇతరుల్లా చదవలేకపోతున్నాను?అనే స్వీయ సందేహాలు విద్యార్థులను మానసికంగా నశింపజేస్తున్నాయి. ఇవన్నీ కలిసినప్పుడు ఒక విద్యార్థికి అసలు బతకాల్సిన ఉత్సాహం మిగలదు. అది జీవితానికి శాపంగా మారుతుంది. మనం ఒక యుగాన్ని నిర్మించాలనుకుంటున్నాం కానీ చదువు పేరుతో మనం ఆ యువతని నాశనం చేస్తున్నాం. ఇది వ్యక్తిగతంగా ఒక్కరి బాధ కాదు, సమాజం మొత్తానికి ఒత్తిడిగల హెచ్చరిక. ఒక విద్యార్థి ఆత్మహత్య వెనక ఒక్క పరీక్ష ఫెయిలు కాదు, కళాశాల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, గురువుల విమర్శలు, మానసిక ఒంటరితనం అన్నీ కలిసివుంటాయి. నీవు సరిగా చదవడం లేదనిపిస్తోంది. మా గౌరవాన్ని నాశనం చేస్తున్నావు, నీ వల్ల నేను మిగిలిన తల్లిదండ్రుల ముందు తలవంచుకోవాలి. ఇవన్నీ ప్రేమగా చెప్పిన మాటలు కావచ్చు, కానీ ఒక్క పిల్లోడి మనసులో అవి ఏ పిరికితనాన్ని పెంచుతున్నాయో మనం ఊహించలేము. చదువు అనేది ఎప్పటికీ ఒత్తిడిగా ఉండకూడదు. విద్యార్థులు బలంగా, ఆనందంగా, స్వేచ్ఛగా ఎదగాలంటే చదువును మానవతా విలువలతో కలిపి పోషించాల్సిన అవసరం ఉంది. ప్రతి కళాశాలలో మానసిక కౌన్సిలింగ్ ఉండాలి. విద్యార్థి పరీక్షల్లో విఫలమయ్యాడంటే ఇంకోసారి ప్రయత్నించు అనే శబ్దం వినిపించాలి. అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలను లక్ష్యాల కోసం ఉపయోగించే టూల్స్‌లా కాకుండా, మనుషులుగా చూడాలి. మార్కుల కన్నా ముందు మనిషిత్వం, విజ్ఞానం కన్నా ముందు విశ్వాసం అవసరం. ఒక్క పరీక్షలో ఫెయిలైతే జీవితమంతా ఫెయిలైపోయినట్టు భావించే దశకు విద్యార్థిని తీసుకెళ్లొద్దు. మనమందరం కలిసి ఈ విద్యా వ్యవస్థను పునరాలోచించాలి. విద్యార్థి మానవ హక్కులను కాపాడాలి. మనోబలాన్ని, వ్యక్తిత్వాన్ని పెంచేలా విద్యను రూపుదిద్దాలి. చదువు అనేది ఒక వేదం అది చైతన్యానికి, అభివృద్ధికి మార్గం చూపాలి. కానీ అదే వేదం ఒక మృత్యు సమాచారంగా మారడం అత్యంత భయంకరమైనదిగా మారకూడదు. మనం విద్యార్థిని పుస్తకాల్లో కూర్చోపెట్టి పరీక్షల బలిగొంపులో నెట్టకూడదు. మనం ఒక జీవితాన్ని బ్రతికించాలి. ఒక్క పరీక్ష ఓటమి కాదు ఒక జీవితానికే తలవంచే సందర్భం కూడా కాదు. అందుకే, ఇప్పుడు ఓ మార్పు అవసరం. మరింత ఆలస్యం చేస్తే మరో విద్యార్థి కలలు చిత్తుగా మారతాయి. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. ●

# అమెరికాను సంపన్న దేశంగా మారుస్తున్న భారతీయులు

మేకిరి దామోదర్

ఆధునిక టెక్నాలజీ ఫలితంగా ప్రపంచమే ఓ 'కుగ్రామంగా' మారింది. దీనితో ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో విశ్వవ్యాప్తంగా తెలుస్తోంది.మన భారతీయులు ప్రపంచంలోని అనేక దేశాల్లో స్థిరపడి రాజకీయ,సాంకేతిక, వ్యాపార రంగాల్లో ఆర్థికంగా కుబేరులుగా ఎదిగి ఆయా దేశాల్లో పాలకులై, ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.వారి ప్రగతి చూస్తూ మా వాళ్లని పొంగిపోతున్నారు. మనవారెక్కడున్నా జన్మభూమి రుణం తీర్చుకోవడం, మూలాలను విస్మరించకుండా మనవాళ్లను తరతరాలుగా పట్టిపీడిస్తున్న పేదరికం, ఉపాధి లేమి, నిరుద్యోగం తదితర సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి తోడ్పడాల్సిన బాధ్యతల గురించి తెలుసుకుందాం. అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ వినూత్న వ్యూహాలతో సంపదను పెంచుకున్నారు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల సంఖ్య2025లో 3028కి పెరగడం ఇందుకు నిదర్శనం. వీరి మొత్తం సంపద విలువ 16.1లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. 2025 జూలైకు సంబంధించి ఫోర్బ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం..ఎలాన్ మస్క్ ప్రపంచ అగ్రగామి కుబేరుడుగా కొనసాగుతున్నారు. 2024 మేలో 400 బి. డాలర్ల మైలురాయిని అధిగమించిన తొలి కుబేరుడుగా నిలిచి మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ప్రపంచ అగ్రగామి 10 మంది కుబేరుల సంపద విలువ జూన్ 1 నాటికి 100 బిలియన్ డాలర్లకు అధికమై 2లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ఇది ఇలా ఉంటే ప్రపంచ కుబేరుల జాబితాలో దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఇప్పుడు టాప్ 10 జాబితాలో స్థానం కోల్పోయారు. ఆయన చేసిన భారీ దానధర్మాల కారణంగా ప్రపంచ సంపద గణనలో జరిగిన మార్పులతో ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఐదో స్థానంలో ఉన్న ఆయన ఏకంగా 12వ స్థానానికి పడిపోయారు. దాదాపు 116 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో 15వ స్థానంలో ముఖేష్ అంబానీ ఉన్నారు. వంద బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8.85 లక్షల కోట్ల) క్లబ్‌లో ఉన్న ఏకైక ఆసియావాసి ఈయనే. అమెరికాలోని సంపన్న భారతీయులు 43 దేశాలకు చెందిన 125 మంది బిలినీయర్లలో మన వాళ్లే 12 మంది. అగ్రస్థానంలో జయ చౌధ్రీ, తొలిసారిగా సుందర్ పిచాయ్,సత్య నాదెళ్లకు చోటు దక్కింది. అమెరికాను ప్రవాస భారతీయులు మరింత సంపన్న దేశంగా మారుస్తున్నారు. ఫోర్బ్స్ జాబితా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తోంది. మొత్తం 43 దేశాలకు చెందిన 125 మంది ప్రవాస బిలియనీర్లు అమెరికాలో ఉన్నట్టు ఫోర్బ్స్ గుర్తించింది. వీరిలో 12 మంది భారతీయులే ఉన్నారు. ఈ సంఖ్య పరంగా ఇజ్రాయిల్‌ను మన దేశం అధిగమించింది. ఈ జాబితాలోని 10దేశాల ప్రవాస బిలియనీర్లలో మూడవ వంతు మంది భారత్‌కు చెందిన వారున్నారు. ఇజ్రాయిల్, తైవాన్, కెనడా, చైనా మరో 5 దేశాలకు చెందినవారు ఉన్నారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యా



నాదెళ్ల, నికేశ్ అరోరా తొలిసారిగా ఈ జాబితాలో చేరారు. అగ్రస్థానంలో 17.9 బి. డాలర్ల సంపదతో జయ్ చౌధ్రీ (65) అగ్రస్థానంలో ఉన్నారు. 1980 ప్రాంతంలో యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటిలో చేరడం కోసం తొలిసారిగా విమానం ఎక్కిన ఈయన 2008లో స్కాలర్ అనే సైబర్ సెక్యూరిటీ సంస్థను ఏర్పాటు చేశారు. 2018లో నాస్ డాక్‌లో లిస్ట్ అయిన ఈ కంపెనీలో ఆయనకు, ఆయన కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. హిమాలయాల్లోని చిన్న గ్రామం ఈయన స్వస్థలం. 8వ తరగతి వరకు ఆ ఊరికి విద్యుత్, పదవ తరగతి వరకు సురక్షిత నీటిసరఫరాలేదు. అటువంటి ప్రాంతం నుంచి వచ్చి అమెరికాలో చదువుకుని, ఉద్యోగంలో చేరిన ఆయన.. తర్వాత తన భార్యతో కలిసి సెక్యూర్ ఐటి అనే అంకురాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత బిలియనీర్ గా మారగలిగారు. ఈ జులై నాటికి 1బిలియన్ డాలర్ల (రూ.8550 కోట్ల) కంటే అధిక సంపద ఉన్నవారితో ఈ జాబితాను ఫోర్బ్స్ ప్రకటించింది. ఇది ఇలా ఉంటే భారత దేశంలో గత ఏడాది 2024 పై యూబీఎస్ నివేదిక మేరకు 39 వేల మంది కొత్త మిలియనీర్లు అవతరించారు. అంత క్రితం ఏడాదితో పోలిస్తే వీరి సంఖ్య 4.4శాతం వృద్ధి చెందడంతో ప్రపంచవ్యాప్తంగా మిలియనీర్ల సంఖ్య వృద్ధి విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉందని, యుబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ వెల్లడించింది. తొలి మూడు స్థానాల్లో తుర్కియే, యూఏఈ, రష్యా ఉన్నాయి. మొత్తం 9,17,000మంది మిలియనీర్ల (కనీసం 10లక్షల డాలర్లు రూ. 8.5 కోట్ల సంపద ఉన్నవారు)లో బ్రెజిల్, రష్యా, దక్షిణాఫ్రికా కంటే మెరుగ్గా భారత్ ఉంది. అయితే చైనా 63లక్షల మంది మిలియనీర్లతో అగ్రస్థానంలో ఉంది.మొత్తం 56 దేశాల నుంచి సమీకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం అమెరికా, మెయిన్ ల్యాండ్, చైనా చేతిలోనే సగానికి పైగా వ్యక్తిగత సంపద ఉంది. ప్రపంచ సంపదలో భారత్ వాటా 3.4శాతమే. ఆదాయ వృద్ధి తక్కువ, గత ఐదేళ్లుగా సగటు ఆదాయం వృద్ధి విషయంలో అట్టడుగు స్థానాల్లో ఉన్న ఆరు దేశాల్లో భారత్ కూడా ఒకటి. వచ్చే 25 ఏళ్లలో సంపద గరిష్టంగా బదలీ అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటిగా మారుతుంది. ఈ దేశంలో ఉన్న యువ జనాభా కారణంగా ఒక తరం నుంచి మరో తరానికి సంపద బదలీ అవుతుంది. మన దేశ వ్యక్తిగత సంపదలో అగ్రగాములు అంబానీ వారసులే. దేశంలో వ్యక్తిగత సంపద విలువ రూ.1,000కోట్లకు మించిన వాణిజ్యవేత్తలతో 360 వెల్త్ వన్ సంస్థ రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ముఖేష్ అంబానీ వారసులు నిలిచారు. తొలితరం పారిశ్రామికవేత్తలతో పాటు వారసత్వంగా వచ్చిన వ్యాపార సామ్రాజ్యాలను మరింతగా విస్తృతం చేసిన వారు ఈ జాబితాలో చోటు చేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులుగా మన భారతీయులు(తెలుగు)వారు కొనసాగుతున్నారు. వీరి మూలాలైన తాత, ముత్తాతలు, వీరికి ఆ స్థాయిని కల్పించిన జన్మభూమి భారత దేశానికి తమ వంతు బాధ్యతతో సేవలు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈదేశంలో పేదరికం, అసమానతలు ఉపాధి లేమి, నిరుద్యోగం లాంటి సామాజిక రుగ్మతలను రూపుమాపాల్సిన అవసరం ఉంది.వారి సేవలను స్వాగతించుకుంటూ భారత ప్రభుత్వం తోడ్పాటుతో పరిశ్రమలు పెట్టడానికి సౌకర్యం కల్పించి సద్వినియోగపరుచుకోవాల్సినబాధ్యత కూడా మెండుగా ఉంది. దాతృత్వంతో మన దేశంలోనిపేదరికాన్ని రూపుమాపి సోదర భారతీయుల కళ్ళల్లో ఆనందంతోపాటు దేశప్రతిష్టను పెంచడంలో ఉన్న సంతృప్తి వెలకట్టలేనిది.ప్రవాస భారతీయకుబేరులు జన్మభూమి రుణం తీర్చుకోవడంలో ఇదే శ్రేష్ఠమైన కార్యంగా భావించాలి. ●

# ప్రజావాక్కు



## అవయవదానంలో ముందంజ

తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం అభినందనీయం.అవయవదానంలో దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఇది రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకారం, తెలంగాణ రాష్ట్రం 2024లో అత్యధిక అవయవదానాలు చేసింది. జాతీయ అవయవ మార్పిడి సంస్థ ఈ గణాంకాలను విడుదల చేసింది.జీవితం అనంతరం దానం చేసిన అవయవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. తెలంగాణ ఈ విభాగంలో దేశంలోనే ముందంజలో ఉంది. ఇది సామాజిక చైతన్యానికి నిదర్శనం. రాష్ట్రప్రభుత్వం నడుపుతున్న 'జీవన్ దాన్' కార్యక్రమం కీలకం. ఈపథకం ద్వారా అవయవ దాతల సంఖ్య వేగంగా పెరిగింది. ఇది రాష్ట్ర విజయానికి వెన్నెముకగా నిలిచింది.అవయవదానంలో దేశానికే ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేశం స్వచ్ఛ భారత్‌వైపు ముందుకు సాగుతూ ఉంది కాబట్టిప్రజలు పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా గ్రామస్థాయి నుండి నగరస్థాయి వరకు ప్రజలు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే బహిరంగ ప్రదేశలైనబస్టాండ్, రైల్వే స్టేషన్, పార్కులు, సినిమా హాళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే నగర పాలకసంస్థ వారు నగరాన్నిఅందంగా తీర్చిదిద్దాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## వాహనాల లైటింగ్ తగ్గించాలి

ఒకప్పుడుస్వదేశీఅంబాసిడర్, మారుతి వంటి కార్లు,బస్సులు, ద్విచక్ర వాహనాల వంటి మోటారు వాహనాలు పరిమిత వేగంతో పయనించటమే గాక వాటి హెడ్‌లైట్లపై సగం నల్లరంగు వేయడటమో నల్ల స్టిక్కర్లు అంటించటమో జరిగేది. ఫలితంగా కాంతి అన్ని వైపులా ప్రసరించకుండా ఎదుటి వాహనాలు స్పష్టంగా కనిపించేవి. కనుక ఇకనైనా వాహన తయారీ కంపెనీలు ఎదుటి వాహనాలకు ఇబ్బంది లేని విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలి.

- టి. సాంబశివరావు, గుంటూరు

## పెరిగిన ఫీజులు

ఇటీవలి కాలంలో ఇంజినీరింగ్ కళాశాలలు తమ ఫీజులను భారీగా పెంచబోతున్నారన్న వార్తలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్న మధ్య తరగతి, పేద కుటుంబాలకు మరింత భారంగా మారుతోంది. కోచింగ్, హాస్టల్, ప్రయాణ ఖర్చులతో విద్యార్థులు ఇప్పటికే తీవ్ర ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు అదనపు ఫీజుభారం వల్ల వారి విద్యను మధ్యలోనే నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇంజినీరింగ్ విద్య యువత భవిష్యత్తుకు పునాది. దీన్ని వ్యాపార ఉద్దేశాలతో నడపడం సమాజానికి హానికరం. విద్యను కేవలం ధనవంతులకు పరిమితం చేయడం వల్ల సామాజిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఫీజు సమీక్షించాల్సి ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## అక్రమ కట్టడాలను నిర్మూలించాలి

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో పేద ప్రజలకు పంచిన ఇళ్ల స్థలాలలో కబ్జాదారులు కన్ను వేసి చాలా గజాలు ఆక్రమించుకోవడం జరుగుతుంది. అక్రమకట్టడాలు నిర్మించడం జరుగుతుంది.కాలనీలలో కొన్ని ఇండ్లస్థలాలు కొనుగోలు అమ్మకాలు జరిగాయి. ప్రభుత్వ రెవెన్యూ రికార్డులలో ఎవరికి ఎంత భూమి ఎంత ఇంటి స్థలం ఉందో రికార్డులు చూపుతున్నాయి. కానీ కబ్జాదారులు ఇళ్ల స్థలాల అక్రమణకు పాల్పడుతున్నారు. దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. రెవిన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఇలాంటి ఫలితం లేకుండా ఉంటుంది. కనుక రాష్ట్ర రెవిన్యూ శాఖ మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో ఉన్న కాలనీలలోఇంటి స్థలాల కొలతలు,సరిహద్దులు, వంటి విషయాలను పరిశీలించి వివాదాలు లేకుండా చూడాలి.

- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## కనీస సదుపాయాలు కల్పించాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి సైకిల్ ముందుకు వెళుతుంది. ఇసుక,సిమెంట్, ఐరన్ వంటి సామాగ్రికి డిమాండ్ పెరిగి ఉత్పత్తి పెరుగుతుంది. అంతమాత్రమేకాదు గ్రామాలలో కూలీలకు డిమాండ్ పెరుగుతుంది. ఉత్పత్తి వస్తువుల డిమాండ్ పెరిగేలా చూడడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

Main tab page 111_Main tab page 111.qxd 8/5/2025 11:50 PM Page 1



## పాఠశాలలు, కళాశాలలో కృత్రిమ విద్య పెంపుపై మాగుంట ప్రశ్న

ఒంగోలు, ప్రభాతవార్త




దేశం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో పాఠశాలలో కళాశాలలో కృత్రిమ విద్య, యంత్ర అభ్యసనం(మెషిన్ లెర్నింగ్), సాంకేతిక నూతన ఆవిష్కరణ, శిక్షణ కార్యక్రమాలు, కోర్సులు, మౌలిక వసతుల కల్పన గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ.. జాతీయ విద్యా విధానం 2020 కృత్రిమ విద్య, యంత్ర అభ్యసనం(మెషిన్ లెర్నింగ్), సాంకేతిక నూతన ఆవిష్కరణ ప్రాముఖ్యతను గుర్తించిందని, కృత్రిమ విద్య, డిజైన్ రూపకల్పన, సమగ్ర ఆరోగ్యం, సేంద్రీయ జీవనం, పర్యావరణ విద్య, ప్రపంచ పౌరసత్వ విద్య మొదలగు సమకాలీన విషయాల పరిచయం గురించి వివిధ ముఖ్య నైపుణ్యాలను విద్యార్థులలో పెంపుదల చేయబడునని తెలిపారు. దేశంలో 6 నుండి 9వ తరగతిలో పూర్తి కృత్రిమ విద్య అందించే పాఠశాలలు 8,834 ఉండగా, 10 నుండి 12 తరగతులలో ఆప్షనల్ సబ్జెక్టుగా అందించే పాఠశాలలు 10,005 ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10వ తరగతిలో పూర్తి కృత్రిమ విద్య అందించే పాఠశాలలు 75 ఉండగా, 12 తరగతిలో 7 పాఠశాలలు ఉన్నాయని, ప్రకాశం జిల్లాలో 10వ తరగతిలో 5 ఉండగా, 12 తరగతి 1 పాఠశాల ఉందని తెలిపారు. దేశంలో 2019 నుండి 10 వేల మంది ఉపాధ్యాయులకు ఇంటెల్, ఐబీఎం నైటిల్ తదితర విద్యా సంస్థల నిపుణుల చేత కృత్రిమ శిక్షణ ఇవ్వడం, అందరికి ఆన్ లైన్ సెమినార్లు నిర్వహించి కృత్రిమ విద్య గురించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలో డెస్క్ టాపులు కలిగినవి,4,76,669 లాప్ టాపులు కలిగినవి 2, 56,392, టాబ్లెట్స్ కలిగినవి 2, పాఠశాలలో 75,857, స్మార్ట్ తరగతి గదులు కలిగినవి 3,59, 459,ఇంటర్నెట్ కలిగినవి 7,92,992 పాఠశాలలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలియజేశారు.

## స్మార్ట్ మీటర్లు వద్దు

చీమకుర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త



విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి, విద్యుత్ బారాలు రద్దు చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చీమకుర్తి విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి కే చిన్నపరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగం ప్రైవేటీకరణలో భాగంగా అదాని కంపెనీకి స్మార్ట్ మీటర్ల బిగింపు చేస్తూ, ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మారుస్తా ఉన్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ బిగింపు విద్యుత్ వినియోగదారులందరికీ ప్రమాదకరమైన చర్య దీనికి అయ్యే ఖర్చు అంతా వినియోగదారులపై వేస్తుందని ఉన్న మీటర్ల తొలగించి స్మార్ట్ మీటర్ బిగించాల్సిన అవసరం ఏమి ఉంది అన్నారు. స్మార్ట్ మేటర్ల బిగింపును తక్షణం ఆపాలని,బిగించిన స్మార్ట్ మీటర్ల వెంటనే తొలగించాలని, ట్రూప్ చార్జీలు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, అదాని కంపెనీతో జరిగిన సెకి ఒప్పందాలను రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం చేసినట్లుగా విద్యుత్తు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, కే ఎన్ పి ఎస్ మండల నాయకులు ఏ రాంబాబు, వృత్తిదారుల సంఘం నాయకులు సిహెచ్ కొండయ్య,కెవిపిఎస్ మండల నాయకులు తొట్టింపూడి రామారావుమాట్లాడారు,రైతు సంగం మండల నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, అక్కయ్య, నర్సింగరావు, సిఐటియు నాయకులు శీలం ఆదినారాయణ, ని నాగయ్య శంకర్ పాల్గొన్నారు

## అధికారబలంతో నామినేషన్ ఉపసంహరించేటట్టు చేయడం దుర్మార్గం

**- కొండపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆవేదన**

కొండపి, ప్రభాతవార్త



కొండపి పంచాయతీ ఎన్నికలకు ఈ రోజు నామినేషన్ ఉపసంహరణ ఆఖరి తేదీ రోజున కాంగ్రెస్ అభ్యర్థి వై సురేఖ అధికార బలంతో బెదిరింపు దోరణలతో నామినేషన్ ఉపసంహరించేటట్టు చేయడం దుర్మార్గం అని కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఎవరు శత్రుఓ ఎవరు మిత్రుడో అర్థం కావడం లేదని తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా అభ్యర్థిని పెట్టాం కానీ ఎవరికీ డబ్బు ఖర్చు కాకుండా ఎన్నికలు జరగకుండా అధికార పార్టీ అభ్యర్థి యునానిమస్ కావడం ఎవరికి అర్థం కావటం లేదని బలమైన ప్రతిపక్షం అని చెప్పుకునే వైసిపి కూడా దీనికి సమాధానం చెప్పాలని శ్రీపతి సతీష్ ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థికి వెన్నుదన్నుగా ఉండటంలో పిసిసి అధ్యక్షురాలు వైస్ షర్మిల రెడ్డికి రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే సైదా కి కొండేపి మండల అధ్యక్షులకు కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని రోజులు ఒకలా ఉండవు అని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదగటం లో తమ వంతు కృషి చేస్తామని సతీష్ తెలియజేశారు.

## పెత్తందారులను వదలండి లిబరేషన్ కాంగ్రెస్‌లో చేరండి

**- పేదరిక విముక్తి కొరకే లిబరేషన్ పార్టీ: విజయ్ కుమార్**


కొత్తపట్నం, ఆగస్టు 5. ప్రభాతవార్త




వైసిపి టిడిపి బిజెపి లాంటి పెత్తందారుల పార్టీలను వదిలి పేదలు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీలో చేరాలని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి కొత్తపట్నం కొత్తపట్నంలో ఏర్పాటుచేసిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిరుతోటి శోభన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ రాబోయే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీలో చూడబోతున్నారు అన్నారు 75 సంవత్సరాల పాలన.సాగించిన ప్రభుత్వాలు ఏ విధంగా విఫలమయ్యారు మనం ప్రత్యక్షంగా తీశామన్నారు వైసీపీ హయాంలో రెండున్నర లక్ష కోట్లతో బట్టన్ నొక్కే విధానం ద్వారా పేదలకు డబ్బులు పంపిణీ చేసే తప్ప సమగ్ర అభివృద్ధి చూపించలేకపోయారన్నారు. ఇక టిడిపి మూడు లక్షల కోట్లతో హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారన్నారు. ఆధిపత్యం వారికి ఓటు వేసి మనపై పెత్తనం చేసేలా మనం చేస్తున్నమే తప్ప మన జాతి కోసం ప్రయత్నం చేయడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి నగర కార్పొరేషన్ మేయర్ వరకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజనలో బిజెపి టిడిపి టిడిపిలో ప్రత్యేక హోదా ఇవ్వాలని కాంగ్రెస్పై శిక్ష ప్రచారాలు చేసి దుష్ప్రచారాలు చేసి అధికారం చేపట్టగానే వాటిని తుంగలో తొక్కారన్నారు. రాజధాని నిర్మాణానికి 1000 కోట్లు ఇచ్చి ఆపివేయడం జరిగిందన్నారు. విశాఖ రైల్వే జోన్ రామాయపట్నం పోర్ట్ నెల్లూరు పోర్ట్ లను ఆపివేశారన్నారు. 20 14 ఎన్నికల్లో జిల్లా ఎన్నికల అధికారిగా ఉండి కేవలం గంటన్నర లోపు ఒంగోలు అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ ఫలితాలను ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర సుమారు 2257 కిలోమీటర్లు చేసి ప్రజాదర్బాల్లో వేలమంది హాజరై అనేక సమస్యలు తీర్చామన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా కన్వీనర్ ఐశ్వర్య జిల్లా కన్వీనర్ కేశవ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

ఒంగోలు, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ఆదేశాల రాష్ట్రంలోనే అన్ని జిల్లాల, తాలూకా కార్యవర్గ సభ్యులు తలపెట్టిన రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అన్న కార్యక్రమం ప్రకాశం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు రాంనగర్ 5వ లైన్ల ఫుడ్ సేఫ్టీ ఆఫీస్ నందు ఉద్యోగుల సమస్యలపై చర్చించుకొనుట జరిగింది ప్రధానంగా చర్చించిన విషయాలు మనకు ప్రభుత్వం నుండి రావాల్సిన నాలుగు డీఏలు పీఆర్సీ కమిటీని వేయుట(ఐఆర్) మధ్యంతర భృతి కల్పించుటకు ప్రభుత్వాన్ని విన్నవించుట గురించి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వివిధ వర్గాల నుండి సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార దిశగా ప్రయత్నం చేయుట గురించి చర్చించుటకు గాను సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, ఉపాధ్యక్షులు రామణ వెంకటేశ్వరరెడ్డి, గోపికృష్ణ, కోశాధికారి రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, కోశాధికారి ఏసురత్నం, శ్రీనివాసరావు, సునీల్, జవహరాలి, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, కార్యదర్శి శ్రీదేవి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మానస వనజ, సుమతి, గౌరీ తదితరులతో పాటు ఫుడ్ సేఫ్టీ ఆఫీసుకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## అవినీతి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి: బిళ్ళా చెన్నయ్య

ఒంగోలుటౌన్, ప్రభాతవార్త



నగరంలోని అంజయ్య రోడ్డులో ఎస్సీ హాస్టల్2 వార్డెన్ అవినీతిపై విచారణ జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిళ్లా చెన్నయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా కలెక్టర్కు విన్నమించారు. హాస్టల్లో ఉంటున్న దళిత విద్యార్థులకు సరిగా భోజనం పెట్టడం లేదు. హాస్టల్లో సరుకులు అన్నీ రాత్రివేళ వళ్ళ బజారుకు ప్రైవేటు వ్యక్తి ద్వారా తరలిస్తున్నారు. ఈ విషయమై అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు ఆ విధంగా నల్లబజారుకు తరలిస్తున్న సరుకులను ప్రైవేటు వ్యక్తి ద్వారా బయటకు పంపే సమయంలో వీడియో కూడా తీయడం జరిగింది. ఈ విషయాన్ని పలుమార్లు జిల్లా ఉ న్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదన్నారు. విద్యార్థులకు సక్రమంగా భోజనం పెట్టకుండా సరుకులను నల్లబజారుకు తరలిస్తున్న వార్డెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి దళిత విద్యార్థులకు న్యాయం చేస్తామని బిళ్లా పేర్కొన్నారు. వార్డెన్‌ని సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసు పెట్టి అరెస్ట్ చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# కొరిశపాడు రిజర్వాయర్ పూర్తిచేసే బాధ్యత నాది








కొరిశపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త

**- రాష్ట్ర అభివృద్ధి ప్రజలసంక్షేమాలకై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చూడాలి**
**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల కేంద్రమైన కొరిసపాడు గ్రామంలో మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఉదయం కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి గొట్టిపాటికి కార్యకర్తలు మేళతాళాలతో, ఎదురే ఘన స్వాగతం పలికారు, ముందుగా ఆయన కొద్దిరోజుల క్రితం దుండగులు గొలుసు దొంగతనం కేసులో గాయపడిన మహిళను ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు,అనంతరం అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 32 లక్షలకు పైగా వ్యయంతో కాలేజీలో నిర్మించిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ సిసి రోడ్ లను ప్రారంభించారు. జగ్జీవన్ రామ్ కాలనీలో కూడా 31 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. గ్రామంలో ఒక కోటి 66 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కూడా అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఇలా పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడమే కాకుండా నూతనంగా నిర్మించబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు కూడా చేశారు. గ్రామంలోని డి ఆర్ కె రెడ్డి హైస్కూల్ వద్ద విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కొందరు దివ్యాంగులు కూడా గ్రామపంచాయతీ వద్ద మూడు చక్రాల స్కూటర్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద గ్రామసభను బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా అభివృద్ధి చేయుటకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు వేల వృద్ధాప్య పెన్షన్లు, దివ్యాంగులకు దీర్ఘకాలిక రోగులకు వితరణతో అత్యధికంగా పెన్షన్ అందిస్తున్నామన్నారు, నియోజకవర్గంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సమయానికి పాఠశాలను చేరుకోవడానికి స్వచ్ఛంద సంస్థల సహకారంతో సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నియోజకవర్గంలో పదివేల సైకిలను సుమారు అయిదు కోట్లు వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇప్పటికీ రెండు వేల మంది విద్యార్థిని విద్యార్థులకు బ్రాండెడ్ సైకిల్స్ మంచి క్వాలిటీ తో అందించామన్నారు. డిసెంబర్ లోగా నియోజకవర్గంలో నీప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేస్తామన్నారు. అలాగే గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తన శాఖపై ప్రత్యేక దృష్టి నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో విద్యుత్ సరఫరాకు ఆటం కం లేకుండా కరెంటు పోల్స్ నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని డి ఆర్ కె రెడ్డి హైస్కూల్లో సైకిల్ పంపిణీ చేసేటప్పుడు విద్యార్థుల శాతం చాలా తక్కువగా ఉండటాన్ని గమనించామన్నారు . ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడానికి నిర్ణయం తీసుకుందన్నారు అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు మెటీరియల్ అందిస్తున్నామని తల్లికి వందనం కూడా ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి 15వేల రూపాయలు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పిల్లల శాతం పెంచాలని అలాగే వారు పక్క గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా వారికి తగు సూచనలు తెలియజేయాలన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు నేరుగా అందించాలని తమ ప్రభుత్వం వాట్సాప్ సేవలను ప్రవేశపెట్టమన్నారు. గతంలో 500 సేవలు అందుబాటులో ఉంటే ఆగస్టు 15 నాటికి 700 సేవలు దాకా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే గ్రామంలోని కొరిసపాడు రిజర్వాయర్ పథకం పూర్తి కావడానికి 30 కోట్లు దాకా నిధుల అవసరమైతాయని ఆ నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టు పూర్తయ్యే బాధ్యతను తాను తీసుకుంటున్నా అన్నారు. గుండ్లకమ్మ ముంపు బాధితులైన కొందరు ఎస్టీలు తమకు ఇళ్ల స్థలాలు కావాలని మంత్రి దృష్టికి రావడంతో వారి సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొందరు రైతులు ఇనాం భూముల కు బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇవ్వడం లేదని దృష్టికి తీసుకురాగా తాసిల్దారు ఆ భూములకు సర్టిఫికెట్ ఇస్తారని ఆ సర్టిఫికెట్ ని బ్యాంకులకు చూపించి రుణాలు తీసు కోవచ్చునితెలిపారు. ఇలా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపారు తమ ప్రభుత్వం రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతుందంటూ ముగించారు. కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, తహసిల్దార్ జి వి సుబ్బారెడ్డి, ఎంపీపీ ప్రసన్నకుమారి, జడ్పిటిసి తుళ్లూరు వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షుడు మున్నంగి వెంకటసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయకుమార్, టిడిపి నాయకులు ఎడం భవాని ప్రసాదరెడ్డి, గొల్లమూడిసురేందర్ రెడ్డి, సాదినేని మస్తాన్రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, చెన్నుపాటి హరిబాబులతో పలు గ్రామాల గొట్టిపాటి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువులు సకాలంలో సరఫరా జరిగేలా చర్యలు




ఒంగోలు, ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం అమరావతి సచివాలయంనుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్రంలో ఎరువుల నిల్వలు, వినియోగంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల వ్యవసాయాధికారులు, మార్క్‌ఫెడ్ జిల్లా సహకార శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ సహకార శాఖ అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికలు చేయడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 16.76 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయింపు చేయడం జరిగిందన్నారు. కో ఆపరేటివ్ సొసైటీ, రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్ హోల్ సేల్ కంపెనీ ద్వారా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఎక్కడా లేదని సీజన్‌కు సరిపడా ఎరువుల రైతులకు సరఫరా కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఎరువుల నిల్వలను సమీక్షించుకుంటూ పంటల సరళిని బట్టి ముందుగా ఇండెంట్ పెట్టాలని అన్నారు. ప్రైవేటు వ్యాపారులకు కేటాయింపులు తగ్గించి, రైతు సేవ కేంద్రాలకు ఎరువులు కేటాయింపు పెంచాలని అన్నారు. వ్యవసాయశాఖ అధికారులు ఎక్కడ యూరియా అవసరం ఉందో గమనించి అక్కడి రైతు సేవ కేంద్రాలకు మాత్రమే యూరియా పంపాలని అన్నారు. అలాగే ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు అమ్మకుండా, ఇతరాలు యూరియాతో లింక్ చేయకుండా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా వ్యవసాయాధికారి మార్క్‌ఫెడ్ సహకార శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో ఎరువుల లభ్యత, నిల్వలు, పంపిణీపై సమీక్షించి రైతులకు అవసరమైన ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 54,468 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నాటికి 27,111 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, ఈ నెల 5వ తేదీ నాటికి జిల్లాకు 27,861 మెట్రిక్ టన్నులు జిల్లాకు రావడం జరిగిందని, ఇప్పటి వరకు రైతులు 24,471 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ నెల 5వ తేదీ నాటికి జిల్లాలో 30,501 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

## ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దు

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్**

కొత్తపట్నం. ఆగస్టు 5, ప్రభాతవార్త




రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల మీద భారాలు మోపటం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఈతముక్కల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలి, విద్యుత్ భారాలు ప్రజల మీద మోపద్దని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి ఎస్ స్వామి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందుగా రాష్ట్రంలోని కూటమి పార్టీలు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని వీలైతే తగ్గిస్తామని చెప్పారని అన్నారు. నేటి విద్యాశాఖ మంత్రి యువ గళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేసి ఆనాటి వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని, ఇది ప్రజల మీద భారాలు పెంచుతుందని స్మార్ట్ మీటర్లు పగలగొట్టండిని తమ ప్రభుత్వం వస్తే వాటిని తొలగిస్తుందని నమ్మబలికి నేడు స్మార్ట్ మీటర్ల పెట్టకపోతే మాడు పగలగొడతామనటం అమానుషమని అన్నారు. గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం రెండు కూడా మోడీ చెప్పిన బాటలో నడుస్తున్నాయని, మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదానీ బాటలో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. అధికరేట్లకు అదానీ కంపెనీ నుండి సోలార్ విద్యుత్తును కొనుగోలు చేస్తున్నారని ఆనాడు ప్రతిపక్ష నేతలుగా ఉన్న నేటి మంత్రులు నాడు కోర్టులో కేసువేసి ఈరోజు నోరు మెదపకపోవడం విచారకరమని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సూర్ని స్వామి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వం సంస్థలకు ఈపాటికే స్మార్ట్ మీటర్లు పెట్టారని, విద్యుత్ భారాలు మోపే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ ఎప్పుడో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు చార్జీలు కట్టాల అనటం సమర్థనీయం కాదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పట్టపు ప్రకాశం, పిల్లి కృష్ణ, వి. యానాది, టి రామిరెడ్డి టి లక్ష్మమ్మ, కట్ట కుమారి, కే కోటేశ్వరరావు, కే బ్రహ్మయ్య , బత్తుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండపి సర్పంచ్‌గా కొమ్ము సుశీల ఎన్నిక ఏకగ్రీవం

**- ఉపసర్పంచ్‌గా కూనంనేని వాసంతి**

కొండపి, ప్రభాతవార్త



కొండపి పంచాయతీ సర్పంచ్‌గా కొమ్ము సుశీల ఉపసర్పంచిగా కునంనేని వాసంతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గత 14 సంవత్సరాలుగా వివిధ కారణాలతో నిలిచిన పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశారు.సర్పంచ్ పదవి ఎస్సి మహిళలకు రిజర్వుడు కాబడింది ,ఆ మేరకు ఎన్నికలకు నామినేషన్లు దరఖాస్తుకు అధికారులు అక్టోబర్ 30 నుంచి నోటిఫికేషన్ జారీ చేశారు, కొండపి కొండపి సర్పంచ్ పదవికి 15 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా పంచాయతీలోని 14 వార్డులకు 38 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు, నామినేషన్ పత్రాలు పరిశీలన అనంతరం ఈనెల 5వ తేదీన దరఖాస్తు ఉపసంహరణ కార్యక్రమాన్ని , నిర్వహించారు, ఎన్నికల అధికారి జె రవిబాబు సమక్షంలో





సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన 15 మందిలో 14 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించు కోగా కొమ్ము సుశీల సర్పంచ్ గా కగ్రీవంగా ఎన్నికయ్యారు, 14 వార్డులకు నామినేషన్లు వేసిన 38 మందిలో 24 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో 14 మంది అభ్యర్థులు తమ వార్డులకు ఆయా వార్డులకు ఏకగ్రీవంగా సభ్యులుగా ఎన్నుకోబడ్డారు అనంతరం 14 వార్డులకు ఎన్నికైన సభ్యులు 9వ వార్డులో ఎన్నికైన కునం నేని వాసంతిని ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సర్పంచ్ గా ఎన్నికైన కొమ్ము సుశీల ఉపసర్పంచ్ గా ఎన్నిక కాబడిన కోనమ్నేని వాసంతియులకు ఎన్నికల అధికారి ఎన్నిక పత్రాన్ని అందజేశారు వార్డు సభ్యులకు అందజేయించారు అనంతరం ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల చేత ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు తమ గెలుపుకు సహకారం అందించిన రాష్ట్ర మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాజీ ఏఎంసీ రామయ్య చౌదరి టిడిపి నాయకులు నన్నూరు సుబ్బరామయ్య బోదాటి సోమయ్య కొండపి నాయకులు బి నారాయణస్వామి తిప్పారెడ్డి కృష్ణారెడ్డి ఆరికట్ల వెంకటనారాయణ నారాయణకు ఎన్నికైన సర్పంచ్ కొమ్ము సుశీల ఉపసర్పంచ్ కోనమనేని వాసంతి వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఎన్నికైన వార్డు సభ్యులు...**

కొండపి పంచాయతీలోని 14 వార్డులకు ఎన్నికైన సభ్యుల పేర్లు ఒకటో వార్డు ముక్కు ప్రసాద్, రెండవ వార్డ్ కడియం నరసింహారావు, మూడో వార్డు కోణం నేచర్ రవికుమార్, నాలుగో వార్డ్ నలమాల శివకుమారి, ఐదవ వార్డ్ బాలిశెట్టి సువార్తమ్మ, ఆరో వార్డు మునగల కృష్ణమ్మ, 7వ వార్డు వెంకటేశ్వర్లు, 8వ వార్డు ఏపూరి రోజా, తొమ్మిదవ వార్డ్ కోనమనేని వాసంతి, పదవ వార్డు పల్లె శివరావు, 11వ వార్డు నాగలక్ష్మీ, 12వ వార్డు తన్నీరు సుబ్బులు, 13వ వార్డు మామిళ్ళపల్లి గోవిందమ్మ, 14వ వార్డు చింతల సుజాత.

6_6.qxd 8/5/2025 11:59 PM Page 1



## పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం



**దొనకొండ,జూలై 5,ప్రభాతవార్త**
ఈ రోజు దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు ATMA తరపున వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి శిక్షణ కార్యక్రమం దొనకొండ వ్యవసాయ అధికారి బాల కృష్ణనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇప్పుడు వేసిన కంది, ప్రత్తి పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విత్తనశుద్ధి మరియు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు.KVK scientist వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రత్తి, కందిలో వచేటువంటి తెగుళ్లు, పురుగుల గురించి వివరించి వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తిగిలీతి తీగిలీ నాగభూషణం గారు, జుతితి అనిల్ గారు పాల్గొనడం జరిగినది.

## 35 కీలక ఔషధాల ధరలు తగ్గించిన కేంద్రం

**దొనకొండ,జూలై 5,ప్రభాతవార్త**
సామాన్యులకు భారీ ఊరట.. బీపీ, షుగర్ మందులు ఇకపై చౌనొప్పి నివారణ, యాంటీబయాటిక్ మందులు కూడా చౌకొత్త ధరల జాబితాను దుకాణాల్లో ప్రదర్శించాలని ఆదేశంఅధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలని ప్రభుత్వ హెచ్చరిదీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఊరటనిచ్చే నిర్ణయంసామాన్యులకు, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 35 రకాల నిత్యావసర మందుల రిటైల్ ధరలను తగ్గిస్తున్నట్లు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిర్ణయంతో మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, నొప్పి నివారణ, యాంటీబయాటిక్ వంటి కీలక ఔషధాల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.ఏయే మందుల ధరలు తగ్గాయి?ధరలు తగ్గించిన జాబితాలో ప్రముఖ ఫార్మా కంపెనీలు తయారుచేసే అనేక ముఖ్యమైన మందులు ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ మార్కెటింగ్ చేస్తున్న ఏసెక్లోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ కాంబినేషన్ టాబ్లెట్ ధరను రూ. 13గా ఎన్‌పీపీఏ నిర్ధారించింది. ఇదే ఫార్ములేషన్‌తో క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే టాబ్లెట్ ధర రూ. 15.01గా నిర్ణయించారు.గుండె జబ్బులకు వాడే అటోర్వాస్టాటిన్ (40 ఎంజీ), క్లోపిడోగ్రెల్ (75 ఎంజీ) కలిగిన టాబ్లెట్ ధరను రూ. 25.61గా ఖరారు చేశారు. వీటితో పాటు విటమిన్ డి లోపానికి వాడే కోలికాల్సిఫెరాల్ చుక్కల మందు, చిన్న పిల్లలకు ఇచ్చే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్, నొప్పి నివారణకు ఉపయోగించే డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ (ఒక మిల్లీలీటర్‌కు రూ. 31.77) వంటివి కూడా ఈ జాబితాలో ఉన్నాయి.నిబంధనలు తప్పనిసరికొత్తగా నిర్ణయించిన ధరల జాబితాను రిటైల్ వ్యాపారులు, డీలర్లు తమ దుకాణాల్లో స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఎన్‌పీపీఏ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ ధరల కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా రాబట్టడంతో పాటు, డ్రగ్స్ (ధరల నియంత్రణ) ఆర్డర్2013, నిత్యావసర వస్తువుల చట్టం1955 కింద చర్యలు తీసుకుంటారు.ఈ ధరలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అదనంగా ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఔషధ తయారీ కంపెనీలు తమ కొత్త ధరల పట్టికను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీడీఎంఎస్) ద్వారా జారీ చేసి, ఆ సమాచారాన్ని ఎన్‌పీపీఏకి, రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు సమర్పించాలని ఆదేశించారు. ఈ తాజా ఉత్తర్వులతో పాత ధరల ఉత్తర్వులు రద్దయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**దొనకొండ,జూలై 5,ప్రభాతవార్త**
కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు పంపిణీ చేయనుంది. ATM తరహాలో ఉండే ఈ కార్డులపై ఒకవైపు ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కుటుంబ పెద్ద ఫొటో ఉంటాయి. వచ్చే నెల నుంచి ఈ కార్డులపైనే రేషన్ పంపిణీ చేస్తారు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ డిపోలకు దూరంగా ఉన్న వారికి ఇంటి వద్దే సరుకులు ఇస్తామని మంత్రి మనోహర్ తెలిపారు. ఇందుకోసం 69 మినీ రేషన్ డిపోలను ఏర్పాటు చేస్తామన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ముప్పూరి వెంకటేశ్వర్లు



**దొనకొండ,జూలై 5,ప్రభాతవార్త**
పల్నాడు జిల్లాకి చెందిన విద్యావేత్త, ముప్పూరి వెంకటేశ్వర్లుకు మాగులూరి మానవ హక్కులు సంఘం, కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ భారతదేశ ప్రభుత్వం రిజిస్టర్ సంస్థ నందు ముప్పూరి వెంకటేశ్వర్లుని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మరియు ఫౌండర్ ప్రెసిడెంట్ మాగులూరి రమేష్ ప్రసాదరావుల ద్వారా అపాయింట్ మెంట్ కార్డు, నియామకపత్రాన్ని విషయాన్ని తెలియజేశారు. త్వరలోనే కొత్తగా నియామక పత్రాన్ని మరియు హ్యూమన్ రైట్స్ కిట్ నీ పోస్టల్ ద్వారా గాని లేదా నేరుగా గాని అందజేస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా ముప్పూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం మన ప్రదేశాల్లో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు నేరం మరియు అవినీతి వ్యతిరేకంగా పోలీసులు, సిబిఐ, సిఐడి విజిలెన్స్, ఇతర ప్రభుత్వశాఖలలో ప్రజలకి అన్యాయం జరగకుండా చూడడం. ప్రాథమిక హక్కులకు ఉల్లంఘన కలగకుండా చూడడం. ప్రతి వ్యక్తి భారత రాజ్యాంగపరంగా అన్ని హక్కులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి వ్యక్తికి కూడా చైతన్యపరిచి ఎవరు హక్కులవారు సద్వినియోగం చేసుకునే విధంగా తీసుకెళ్లడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం. మరియు సంస్థ జాతీయ అధ్యక్షుడు ఆదేశానుసారం నేటి నుండి 50 మండల సభ్యులను జిల్లా వారీగా కమిటీలు వేసి తద్వారా కార్యక్రమాలు నిర్వహించే పూర్తి బాధ్యత చేపట్టడం జరిగింది.ఈ యొక్క తెలుగు రెండు రాష్ట్రాల కోఆర్డినేటర్ పదవిని అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ హోదాను కలిగించినందుకు మిత్రులు శ్రేయోభిలాషులు,తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పాకల జడ్పీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం



**సింగరాయకొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త**
పాఠశాలల్లో బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నేపథ్యంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా మానవ మృగాలు పాఠశాలల్లోనూ ఇతర ప్రాంతాల్లోనూ బాలికలపై వేధింపులకు పాల్పడుతున్నారు అని చెప్పారు.అలాంటి ఘటనలు జరిగితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినులు భద్రతపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని,విద్యాసంస్థలు సురక్షిత వాతావరణంగా ఉండాలని సూచించారు.బాలికలు ఎవరి ప్రవర్తన పట్ల అయినా అనుమానం అనిపిస్తే అది బ్యాడ్ టచ్ గా పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి. మహేంద్ర మాట్లాడుతూ బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను నిస్సంకోచంగా స్పందించాలని, అవసరమైతే నేరుగా పోలీసులను ఆశ్రయించవచ్చునని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట చరిత్ర మర్చిపోవద్దు - జల్లి విల్సన్



**అద్దంకి ,ఆగస్టు 5, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ గండం పొంచి ఉందని 2001విద్యుత్ పోరాట చరిత్ర మర్చిపోవద్దని మాజీ శాసన మండలి సభ్యులు జల్లి విల్సన్ అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమం లో విల్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, విద్యుత్ భారాలను పెంచే విధంగా ఈ ప్రభుత్వ నడక సాగుతుందన్నారు. ప్రతి పక్షం లో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలకొట్టమని పిలుపు నిచ్చిన లోకేష్ నేడు భిన్నంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. నరేంద్ర మోడీ అండతో అదాని దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలను దోచుకునే విధంగా విద్యుత్ సంస్కరణలు తీసుకొస్తున్నారు.స్మార్ట్ మీటర్స్ ద్వారా ప్రతి కుటుంబం నుండి 17000 లతో బాటు పీక్ అవర్స్ పేరు తో అధిక చార్జీలు ప్రతి కుటుంబం నుండి లూటీ చేసే విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. ఈ పాటికే బిగించిన స్మార్ట్ మీటర్స్ తో ప్రతి స్థాయిలో ఉన్న చిన్న చిన్న వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు,చిన్న చిన్న పరిశ్రమలు మూతబడే దశలో ఉన్నాయని తద్వారా ఉపాధిరంగాన్ని తీవ్రప్రభావం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐటీయుసి నాయకులు కె ఎల్లి ప్రసాద్, ఖాదర్ బాషా, సీఐటీయూ నాయకులు తిరుపతిరెడ్డి, పట్టణ పౌర సంఘాల నాయకులు బి.విజయకుమార్ లు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరీం,ఆదాము,నాగేశ్వరావు,సుబ్బారావు,వెంకటేశ్వర్లు,సామియేల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు, మహిళలపై దౌర్జన్యలకు వ్యతిరేకంగా స్థానిక 15 వ వార్డులో ప్రదర్శన కార్యక్రమం



**అద్దంకి ,ఆగస్టు 5, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ చందూరి మురళీ సుధాకర రావు,16వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎర్రాకుల వీరాంజనేయులు, అద్దంకి పట్టణ బిజెపి అధ్యక్షులు కాలేషావలి, విద్యాసాగర్, కట్టమూరు భాస్కరరావు, సచివాలయ సిబ్బంది మోనిక వీఆర్వో విజయ, శ్రీనివాసరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఆన్లైన్‌లో 700 రకాల వాట్సాప్ సేవలు ప్రవేశ పెడుతున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మురళీ సుధాకరరావు పేర్కొన్నారు. ప్రజలు సైబర్ నేరస్తుల బారిన పడకుండా, మహిళలు అరాచక శక్తుల బారిన పడకుండా శక్తి ఎపిపిని వినియోగించాలని కాలేషా వలి పేర్కొన్నారు.మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ని విని యోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ నంబర్ ద్వారా మీ ఆధార్ కార్డు నంబర్ లింక్ చేసి మీకు కావలసిన సేవలు, ఇన్కమ్ సర్టిఫికెట్స్, తల్లికి వందనం, కరెంటు బిల్లులు చెల్లింపులు సౌకర్యాలు పొందవచ్చు అని తెలిపారు.

## కౌలు కార్డుతో పంట నష్టం పరిహారం, పండించిన పంట

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చు**



**జె. పంగులూరు , ఆగస్టు 5, ప్రభాతవార్త**
మండలలో అలవలపాడు జాగర్లమూడి వారి పాలెం గ్రామాలలో రైతు సేవ కేంద్రం లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూపొలం పిలుస్తుంది కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. పొలం కౌలుకు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో వీఆర్వోలను కలిసి కౌలు కార్డులు తీసుకోవాలని సూచించారు. కౌలు కార్డు ఉన్న ప్రతి రైతు పంట నమోదు చేయించుకో వాలని దీనివలన ప్రకృతి వైపరిత్యలవల పంట నష్టం జరిగితే నష్టపరిహారం మరియు పండించిన పంటలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు దరకు అమ్ముకొనుటకు పంట రుణాలు పొందవచ్చుని, అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత పొందుటకు ఉపయోగపడతాయరు. ప్రతి రైతు సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించటం వలన రసాయనిక ఎరువులు వాడకము తగ్గి భూసారాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. పంటల బీమా పథకంలో భాగంగా వరి పంట ఆగస్టు 15 లోపు బ్యాంకులో లోన్ తీసుకునేవారు బ్యాంకు లోను మరియు లోను తీసుకోకుండా ఉన్న రైతులు రైతు సేవ కేంద్రంలో కలిసి పంట సాగు ధృవీపత్రం తీసుకొని మీ సేవ కేంద్రంలో కలిసి బీమా చెల్లించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు చినబాబు, గోపీ కృష్ణ, గ్రామాల రైతులు పోల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తహశీల్దాకు వినతిపత్రం అందజేత

**తాళ్లూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి నూతనంగా అక్రిడేషన్‌లు మంజూరు చేయాలని, ప్రమాద భీమా పాలసీ అమలు చేయాలంటూ పలుజర్నలిస్టుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే తాళ్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావుకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల అందరిని తన పరిధిలో న్యాయం చేస్తానని, మీ డిమాండ్లను జిల్లా కలెక్టర్‌కు పంపి విన్నవిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు సుసుర్ల నరేంద్ర నాథ్, తూము శ్రీనివాసరెడ్డి, వావిలాల శ్రీరామమూర్తి, మారెళ్ల నరసింహారావు, కొనికి రాంబాబు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**బల్లికురవ, ఆగస్టు 5, ప్రభాతవార్త**
మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో 1-4-2024 నుండి 31-3-2025వరకు జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో సామాజిక తనిఖీ బృందం గుర్తించిన అంశాలను వెల్లడించేందుకు, దానికే ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 10గంటలకు ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పాండురంగ స్వామి తెలియజేశారు. సామాజిక తనిఖీ బృందాలు 18-07-2025 నుండి 31-07-2025 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో తిరుగుతూ, పనులలోని అవినీతిని వెలికి తీశారు అన్నారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఉపాధి హామీ కూలీలు విధిగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శివరామపురంలో స్మశాన స్థలం పరిశీలన



**తాళ్లూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
శివరామపురం సర్వే నెంబరు 70/16లోని స్మశాన స్థలాన్ని తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు పరిశీలించారు. స్మశాన స్థలంకు ఏర్పాటు చేసిన ప్రహరి గోడను కూల్చి వేశారని ఫిర్యాదు అందటంతో పరిశీలన నిమిత్తం ఆయన వెళ్లారు. ఆ ప్రాంతంలో గోడను కూల్చి రోడ్డు వేయటం వలన ఆ ప్రాంతంతో మరొక కులానికి చెందిన స్మశానికి దారి లేకపోవడంతో ఆ వైపు ప్రహరీ కూల్చి దారి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీఆర్వో పి.చంద్రశేఖర్‌రావు, సర్వేయర్ డానియేల్, నాయకులు నారిపెద్ది శ్రీరామూర్తి, లక్ష్మీ నారాయణలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- అంబేద్కర్ బాలికల గురుకులంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీలో మంత్రి స్వామి**



**సింగరాయకొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త**
విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఐఐటీ నీట్ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లో 2017 అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో కేవలం మూడు ఐఐటీ/నీట్ కళాశాలలు మాత్రమే ఉండేవి అని, ప్రస్తుతం వాటిని పదింటికి పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.నీట్ పరీక్షలో అర్హత పొందలేకపోయిన 60 మంది ఎస్సీ, 20 మంది ఎస్టీ విద్యార్థులకు విజయవాడలో ప్రత్యేక లాంగ్ టర్మ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గురుకులల్లోని అధ్యాపకులకు ఐఐటీ, నీట్ సిలబస్‌పై శిక్షణ ఇవ్వడానికి మంత్రి నారాయణ చొరవతో సిబ్బంది ముందుకు రావడం శుభ పరిణామమని వ్యాఖ్యానించారు.విద్యార్థులు బాగా చదివి తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని,పేదరికం లేని సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం పి4 సర్వే నిర్వహిస్తోంది అని తెలిపారు. అనంతరం ఉచితంగా అందిస్తున్న మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మెటీరియల్స్ అందజేసిన మంత్రి నారాయణకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ



**సంతనూతలపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుడిపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నాడు దాతలు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాజా అంజలి, పరుశురామిరెడ్డి లు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములులు ఆవిష్కరించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాజా అంజలి, పరశురామిరెడ్డి కుమారుడు రేణుకేశ్ రెడ్డి జన్మదినంలో భాగంగా ఈ సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం తిరుపతి స్వామి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకారెడ్డి, విగ్రహరూప కర్త తన్నీరు రాజు, గ్రామ నాయకులు పెద్దిరెడ్డి కాజా సుబ్బారెడ్డి, కాజా రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది



**అద్దంకి , ఆగస్టు 5 ప్రభాతవార్త**
అర్హులు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. ధర్మవరం శంఖవరప్పాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఆధార్ తప్పుగా నమోదు అయిన వారికి తహసీల్దార్ కార్యాలయం లో సరి చేసుకున్నట్లయితే వారికి కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు మ్యుటేషన్ చేసి వారి వారసులకు ,జాయింట్ ల్యాండ్ పార్సిల్ లు విడదీసి దానిలో ఉన్న రైతులు కు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిణి దీప్తి మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య,ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**జె. పంగులూరు,ఆగస్టు 5, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.సుమంత్ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవము ముందస్తు కార్యక్రమంలో భాగంగా మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్వతంత్ర సమరయోధులు, వారు చేసిన త్యాగాలు గురించి వివరించారు. దేశభక్తిని ప్రతిబింబించే విధముగా డ్వాక్రా మహిళలకు ముగ్గుల పోటీలు (రంగవల్లులు) కార్యక్రమము నిర్వహించారు. రంగోలి పోటీలలో మొదటి విజేత సిహెచ్. అంజమ్మ, జి .ధనలక్ష్మి ౖ, నూజిలపల్లి రెండవ విజేత సిహెచ్. సుబ్బాయమ్మ, నూజిల్లపల్లి మూడో విజేత కె ఆదిలక్ష్మి ౖ, ఏ. జయలక్ష్మి ౖ రేణింగవరం వీరికి ఎంపీడీవో కే సుమంత్, మండల పరిషత్ పాలన అధికారి టి రమేష్, ఏపీఎంసీహెచ్ కోటేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి టి.రమేష్ , మండల పరిషత్ సిబ్బంది, ఏ.పి.యం. సిహెచ్.కోటేశ్వరరావు, పంగులూరు పంచాయితీ కార్యదర్శి బి.రాంబాబు, రేణంగివరం పంచాయితీ కార్యదర్శి ఎల్. సునీత, హెల్త్ డిపార్ట్ మెంట్ వై.అనురాధ, సచివాలయ సిబ్బంది, పంగులూరు నాయకులు గుడిపూడి రామారావు, పంగులూరు గ్రామస్తులు, పలు గ్రామాల డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నన్స్ పై అవగాహన సదస్సు

**జె. పంగులూరు , ఆగస్టు 5 ప్రభాతవార్త**
ప్రభుత్వ ఆదేశాల మేరకు పంగులూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. సుమంత్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె. సుమంత్ మాట్లాడుతూ ప్రజల చేతిలో ప్రభుత్వం అంటూ వాట్సప్ మనమిత్ర ప్రభుత్వం వాట్సప్ వాట్సప్ నెంబరు 95 52 3000009 మనమిత్ర పేరుతో సేవ్ చేసుకోండి. మీకు కావాల్సిన సేవ్ చేసుకోండి వాట్సప్ లో ఏ ఐ ఆధారిత చాట్ బాట్ లో అన్ని ప్రభుత్వ సేవల జాబితా మీకు కనిపిస్తుందని, జాబితా ద్వారా చేసుకుని వాయిస్ కామెంట్ కూడా ఉపయోగించుకోవచ్చు ఉదాహరణకు ఎలక్ట్రిసిటీ బిల్ పేమెంట్ , మీ ఆధార్ నెంబరు, మొబైల్ నెంబరు సర్వీస్ రిక్వెస్ట్ ఐడీ లాంటివి కూడా వినియోగించుకోవచ్చు ఇలాంటివి 200 పైచిలుకు ప్రజలకు సేవలను కూడా వియోగించుకోవచ్చు. వాట్సప్ గవర్నర్ లోని చారిటబుల్ చార్ట్ మీకు ఈ ధ్రువపత్రాలు ధ్రువీకరణ పత్రాలు రసీదులు లేదా ఈ అక్నాలెడ్జిమెంట్లను రూపొందించి మీకు అందజేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండలపరిషత్ పరిపాలన అధికారి టి రమేష్ మండల పరిషత్ సిబ్బంది ఏపీఎం సిహెచ్ కోటేశ్వరరావు పంగులూరు పంచాయతీ కార్యదర్శి బి రాంబాబు, రేణింగవరం పంచాయతీ కార్యదర్శి ఎల్ సునీత హెల్త్ డిపార్ట్మెంట్ వై అనురాధ, సచివాలయ సిబ్బంది, పంగులూరు నాయకులు గుడిపూడి రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్నా పాత్రికేయుల సమస్యలకు పరిష్కారం లేదు

**- సీనియర్ జర్నలిస్ట్ బి.కృష్ణారెడ్డి**

**- కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్**

**- తహశీల్దార్‌కు వినతి పత్రాలు అందజేత**



**సంతమాగులూరు ,ఆగస్టు 5 ,ప్రభాతవార్త**
ప్రభుత్వాలు మారుతున్నా పాత్రికేయుల సమస్యలకు పరిష్కారం లేదని ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ బి.కృష్ణారెడ్డి అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెల పరిష్కారం కోరుతూ యూనియన్‌ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్రవ్యాపితంగా పానరతికేయులు ఉద్యమ కథం తొక్కారు. సంతమాగులూరు లో యూనియన్ సంఘ ప్రతినిదులు తాహసీల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని పాత్రికేయులు టీడీపీ పాలనలో ప్రభుత్వాలు గతంలో పాత్రికేయులకు అండగా నిలచేవన్నారు. గత వైసీపీ పాలనలో పాత్రికేయులకు అన్యాయం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం ఎనిననకలకు ముందు జర్నలిస్టులకు అండగా ఉంటామని వారి సమస్యలను అదికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కాని అదికారంలోకి వచ్చి ఏడాది దాటినా పాత్రికేయుల సమస్యల పరిష్కారంలో ఏమాత్రం మార్పురాలేదన్నారు.నూతనంగా అక్రిడియేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో ఉన్నవాటినే ఎప్పటికప్పుడు మూడునెలలపాటు పొడిగిస్తూ వస్తున్నారన్నారన్నారు. ఈ ఏడాది జనవరిలో నే అర్హులైన వారందరికి నూతన అక్రిడియేషన్లు ఇచ్చిఉంటే వారందరూ ప్రభుత్వం జర్నలిస్టులకు అందించే నివేశన స్థలలకు, ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి, హెల్త్ కార్డులకు నేడు అర్హులయ్యేవారన్నారు. ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పానరతికేయులు బి.కృష్ణారెడ్డి, గుర్రాలరామ్మోహన్, సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అద్యక్షులు కంచర్ల సుబ్బారావు, మొగిలి సుబ్బారావు, షేక్‌కాలేషావలి,సురేష్,వినోద్,బాలాంజనేయులు, వెంగళరెడ్డి,నాగూర్‌వలి, అంగలకుదిటి కోటేవ్వరరావు, కృష్ణకూటతదితరులు రెండు విడతలుగా మండల తాహసీల్దార్ రవిబాబుకు, మండల రెవెన్యూఇనిస్పెక్టర్ రామారావుకు వినతి పత్రాలు అందజేశారు.

## ఎన్ఎస్ఎంసీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా త్యాగరాజు



**నాగులుప్పలపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా గద్దె త్యాగరాజును నియమిస్తూ జాతీయ ప్రెసిడెంట్ చరణ్ సింగ్ టాక్ మంగళవారం తెలియజేశారు. ఇటీవల మహారాష్ట్రలోని షోలాపూర్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ నూతన రాష్ట్ర కమిటీ నిర్మాణం కొరకు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవ్యాంధ్రలో సఫాయి కార్మికుల కొరకు చేపట్టే కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన కమిటీ నియామకం చేపట్టటం జరిగింది. ఈ కమిటీ నియామకం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి కూడా సమాచారంను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంగా భూపతి అప్పారావుతో పాటుగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరుకు చెందిన గద్దె త్యాగరాజును నియమించడం జరిగింది. రాష్ట్రంలో సఫాయి కార్మికుల హక్కుల కొరకు పోరాడాలని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారి హక్కులు, సంక్షేమం కొరకు తీసుకునే చర్యలను ఎప్పటికప్పుడు మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ పర్యవేక్షిస్తూ వారి కొరకు నిరంతరంగా పాటుపడాలని జాతీయ ప్రెసిడెంట్ చరణ్ సింగ్ టాక్ నూతన కమిటీకి తెలియజేశారు. తనను రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా నియమించిన జాతీయ ప్రెసిడెంట్ చరణ్ సింగ్ టాక్, రాష్ట్ర ప్రెసిడెంట్ భూపతి అప్పారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు త్యాగరాజు తెలియజేశారు. 18 ఏళ్ల పాటు జర్నలిజంలో పని చేశారు. సామాజిక అంశాలపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటం దీంతో పాటుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రావు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక సేవ కార్యకర్తగా ప్రజా సంఘాలలో పని చేసిన అనుభవం త్యాగరాజుకు ఉంది. జాతీయ స్థాయిలో వందేళ్లుగా పేరు ప్రఖ్యాతలు ఉన్న ట్రేడ్ యూనియన్‌లో తనకు పదవి దక్కటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా సఫాయి మజ్దూర్ కార్మికుల హక్కులతో పాటుగా వారి సంక్షేమం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా తాను పాటుపడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. త్యాగరాజు నియామకం పట్ల జిల్లాలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**జూనియర్ బాల బాలికలకు**

## షూటింగ్ బాల్స్ సెలక్షన్స్

**టంగుటూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికలకు షూటింగ్ బాల్స్ సెలక్షన్స్ ఏడవ తేదీ గురువారం మధ్యాహ్నం 3గంటలకు టంగుటూరు మండలం జమ్మలపాలెం జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల ఆవరణలో షూటింగ్ బాల్ సెలక్షన్స్ జరుగును. కావున పాల్గొనదలచిన వారు బాలబాలికల వయసు 01-06-2006 తరువాత పుట్టిన వారే ఉండాలి, 19 సంవత్సరాలు కలిగి ఉండాలి, పాల్గొనే వాళ్ల జమ్మలపాలెం పీడీ అశోక్ బాబును సంప్రదించాల్సిందిగా కోరుతున్నట్లు కార్యదర్శి కే.వెంకటేష్ తెలియజేశారు.

## జర్నలిస్టులందరికీ నూతన అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలి

**- ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ డిమాండ్**



**మార్కాపురం రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ నూతనంగా అక్రిడేషన్లు వెంటనే మంజూరుతో పాటు ప్రమాద భీమా పాలసీని వెంటనే అమలు చేయాలని ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డిమాండ్ డే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ మాట్లాడుతూ ఆనవాయితీగా జర్నలిస్ట్‌లకు ఇస్తున్న అక్రిడిడేషన్‌ల మంజూరు విషయంలో ప్రభుత్వం ఎందుకు ఇన్ని వాయిదాలు వేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 16మాసాలు కావస్తున్నప్పటికీ నూతన అక్రిడిడేషన్‌లను మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రిడిడేషన్‌లు, ప్రమాదభీమా పాలసీతోపాటు చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం పలు మార్లు స్వయంగా కలిసి విన్నవించినప్పటికీ ఫలితం లేదని ఆయన అన్నారు. కొత్తగా జర్నలిస్ట్ వృత్తిని స్వీకరించిన వారు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకంటే అక్రిడిడేషన్ కార్డు ఉంటేనే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం వరిస్తుందని అన్నారు. అలాగే పాత్రికేయ వృత్తిలో అనేక సేవలు అందించి సమాజ అభివృద్ధికి పాటుపడి పదవి విరమణ చేసిన జర్నలిస్ట్‌లకు బీహార్ రాష్ట్ర తరహాలో ఏపిలో కూడా రూ.20వేలు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఆయన రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ప్రదర్శన అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా నూతన ఆర్ఐఓగా ఆంజనేయులు



**మార్కాపురం రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యామండలి ప్రకాశం జిల్లా నూతన ఆర్ఐఓ (రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్)గా కె ఆంజనేయులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారని జిల్లా ఆర్ఐఓ కార్యాలయం నుంచి ఒక ప్రకటనల విడుదల చేశారు. ప్రస్తుతం జిల్లా ఆర్ఐఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ సైమన్ విక్టర్ ఇంటర్ బోర్డు సిఓఈగా పదోన్నతిపై తాడేపల్లి ఇంటర్ కేంద్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ప్రకాశం ఆర్ఐఓగా కె ఆంజనేయులు బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ఆర్ఐఓగా నియమితులైన ఆంజనేయులు జిల్లాలో పలు కళాశాలలలో అధ్యాపకులుగా, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఇంటర్ విద్యామండలి అమలు పరిచిన పలు ఆదేశాల విషయంలో, పరీక్షల నిర్వహణలో ప్రకాశం జిల్లా ముందు వరుసలో ఉండేదని, దానికి కారణం ఆర్ఐఓ, ఆర్ఐఓ నేతృత్వంలో పనిచేసిన డిఈసి కమిటీ అని ఆ డిఈసి కమిటీలో ఒకరిగా పనిచేసిన ఆంజనేయులు ఉన్నారని పలువురు తెలిపారు. నూతన ఆర్ఐఓ కె ఆంజనేయులుకు జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సిబ్బంది, ప్రభుత్వ ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్, కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ అసోసియేషన్, ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్స్, ఆర్ఐఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## త్రిపురాంతకంలో రాష్ట్ర వ్యాప్త విలేకరుల సమస్యల పరిష్కారం కోరుతూ తహాశీల్దార్‌కు వినతి



**త్రిపురాంతకం, ఆగస్టు 5 ,ప్రభాతవార్త**

త్రిపురాంతకం మండల విలేకరులు జర్నలిస్టుల రాష్ట్ర వ్యాప్త కోర్కెల దినం కార్యక్రమం నిర్వహించారు. త్రిపురాంతకం మండలతహశీల్దార్ వెంకటేశ్వర్లుకు మంగళవారం స్థానిక విలేకరులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. పాత అక్రిడిటేషన్ల గడువును ఇక ముందు పొడిగించకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిష్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలతలో జర్నలిష్టుల యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిష్టులకు హెల్త్‌స్కీమ్ మరింత ప్రయోజనకరంగా ఉపయోగపడేలా, స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక నిర్దిష్టమైన పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిష్టుల ప్రమాద భీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛనను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం విలేకరులు శేషు, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను ప్రజలంతా వ్యతిరేకించాలి



**సంతనూతలపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలంతా వ్యతిరేకించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు ప్రజలను డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ విద్యత్ భారాలను రద్దు చేయాలని కోరుతూ సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బంకా సుబ్బారావు మాట్లాడుతూ ట్రూ ఆఫ్ ఛార్జీలు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై అనేక రకాల భారాలను ప్రజలపై వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వానికి లొంగి రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తుందని ఆయన ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు బిగించుకుంటే భవిష్యత్తులో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించుకుంటే ముందుగానే రీఛార్జ్ చేయించాలని, రీఛార్జ్ చేయకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యుత్ సంస్థ మొత్తం ఆదాని కంపెనీ చేతిలోకి పోయినట్టు ఆయన ఆరోపించారు. ప్రజలు ఆలోచించి స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి షేక్ మస్తాన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు అద్దంకి భగత్ సింగ్, మంచికలపాటి శ్రీనివాసరావు, ఆముదాల కోటేశ్వరరావు, గుండవరపు సుబ్బారావు, కోదాటి కోటేశ్వరరావు, ముద్రగడ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల సాధన కోసం నడుం బిగించాలి - ఐద్వా



**సంతనూతలపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మహిళల సమస్యల సాధన కొరకు నిరంతరం పోరాడాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పేర్కొన్నారు. సంతనూతలపాడులోని సుందరయ్య భవన్లో మంగళవారం జరిగిన ఐద్వా సంతనూతలపాడు మండల ఏడవ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడారు. సభకు ఐద్వా నాయకురాలు అన్నా బత్తిన రమణమ్మ, కిలారి రాజ్యంలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సభలో కంకణాల రమాదేవి మాట్లాడుతూ మహిళల సమస్యలు పాలకులకు పట్టడం లేదని ఆమె విమర్శించారు. మహిళలను మభ్యపెట్టి ఓట్లు గుంజుకుంటున్నారే తప్ప వారి అభివృద్ధికి పాడుపడడం లేదని విమర్శించారు. ఐద్వా లాంటి మహిళా సంఘాల అనేక పోరాటాల ఫలితంగా అనేక మహిళా చట్టాలను సాధించుకోగలిగామని ఆమె అన్నారు. పాలకులు మహిళలను ఓటింగ్ యంత్రాలుగానే ఉపయోగించుకుంటున్నారు తప్ప వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. మహిళలకు సంబంధించి ఎన్ని చట్టాలు సాధించుకున్నప్పటికి నేటికి వరకట్న వేదింపులకు గురవుతూనే ఉన్నారన్నారు. సభలో మండల కార్యదర్శి నెరుసుల మాలతి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సభకు ముందుగా ఐద్వా జెండాను అబ్బూరి బసవమ్మ ఆవిష్కరించారు. సభలో జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, తమ సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బంకా పద్మ, నెరుసుల మాలతిలు ఎన్నిక :

ఐద్వా సంతనూతలపాడు మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బంకా పద్మ, నెరుసుల మాలితలు ఈ సందర్భంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షేక్ నాగూర్ బి, అబ్బూరి బసవమ్మలు సహాయ కార్యదర్శులుగా కే.బుజ్జి, షేక్ మస్తాన్,బి ఆర్.ఆదెమ్మ, కమిటీ సభ్యులుగా ఏ.రమణమ్మ, కే.రాజ్యం, కే.పద్మ, ఎన్.ప్రేమ కుమారిలను ఎన్నుకున్నారు.

## రాజంపల్లిలో ముగిసిన "తృతీయ సోపాన్ స్కాట్స్ అండ్ గైడ్స్ శిక్షణా శిబిరం"





**పెద్దారవీడు, ఆగస్టు 5 ,ప్రభాతవార్త**

కేంద్రీయ విద్యాలయ రాజంపల్లిలో ఆగష్టు 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన తృతీయ సోపాన్ సాట్స్ అండ్ గైడ్స్ శిక్షణా శిభిరం మంగళవారం విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ నాలుగు రోజుల శిక్షణ శిబిరం అయితేనూ, మొత్తం నాలుగు రోజులపాటు నిర్వహించి విద్యార్థులకు విస్తృత ప్రయత్నాలు, నైపుణ్య పరీక్షా కార్యక్రమాలు ఏర్పటు చేయబడ్డాయి అన్నారు. ప్రాంతీయ శిక్షణా కార్యక్రమాల క్రింద జరిగిన ఈ కార్యక్రమం స్కౌటింగ్ డ్యూటీ, మొదటి చికిత్స (ఫస్ట్ ఎయిడ్), పరిచయం పొందనివి మొదలైన అంశాలను సమగ్రంగా కవరుచేసిందని తెలిపారు. ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ శిబిర ముగింపు వేడుక తుది రోజు నిర్వహించి విజేతలకు ధన్యవాదాలు, సర్టిఫికేట్‌లు మరియు గుర్తింపులు ఇచ్చారు. స్కౌటింగ్ కార్యకలాపాలలో విద్యార్థులు సదా శాలీనం, బృంద శక్తి, సామరస్యంతో పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు తృతీయ సోపాన్ నిర్దష్ట నైపుణ్యాలను మెరుగుపరచడం, ప్రఖ్యాతి సాధించే స్థాయికి చేరడం దష్ట్యా రూపొందించబడి ఉందన్నారు. ట్రేడ్ స్కిల్స్, సదవహారులపై ఉన్న నైపుణ్య పరిచయాలు, ఆధునిక మార్గదర్శకతలపై అనుసరణతో విద్యార్థులు మరింత ప్రగతి సాధించడానికి ఇది దోహదపడింది. పైనీరింగ్ ప్రాజెక్టు నిర్మాణం, విభిన్న నైపుణ్య పరీక్షలు (ఫస్ట్ ఎయిడ్, పయనీరింగ్, ప్రొఫిషన్సీ బ్యాడ్జెస్)లో అధికారులు ముందుండి జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షా విధానాలతో అనుభవాన్ని సంతరించుకున్నారు. తృతీయ సోపాన్ స్కాట్స్ అండ్ గైస్ క్యాంపు పాల్గొన్న వివిధ పాఠశాల విద్యార్థులను మరియు స్కాట్స్ గైడ్స్‌లకు కెవి రాజంపల్లి ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఏపి ఇంటర్ నూతన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా ఏ సైమన్ విక్టర్



**మార్కాపురం రూరల్, ఆగష్టు 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యామండలి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ నూతన సిఓఈగా ఏ సైమన్ విక్టర్ మంగళవారం తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు కేంద్ర కార్యాలయం నందు ప్రస్తుత సిఓఈగా బాధ్యతలు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన సుబ్బారావు చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగుతూ అలాగే ప్రకాశం జిల్లా ఇంటర్ విద్యామండలి ఆర్ఐఓగా గత మూడు సంవత్సరాల నుంచి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బందితో సోదరభావంతో ఉంటూ వారికి అకడమిక్ పరీక్షలకు సంబంధించిన స్పాట్ వ్యాల్యూయేషన్ విషయంలో, వ్యక్తిగత సర్వీస్ నిబంధనల విషయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరి మెప్పును పొందారు. అలాగే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యామండలి సెక్రటరీ ఆదేశాల మేరకు ఇంటర్ విద్యావ్యవస్థను పటిష్టంగా అమలు పరచటంలో ఇరువురికి వారధిగా ఉన్నారని అందరి చేత ప్రశంసలు పొందారని, ఆయన సిఓఈగా బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలో పనిచేస్తున్న సిబ్బంది, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యలు, కళాశాలలు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత- డీపీఓ పద్మావతి



**బల్లికురవ, ఆగష్టు 5, ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని డీపీఓ పద్మావతి అన్నారు. మంగళవారం వాట్స్ ఆప్ గవర్నెన్స్(మనమిత్ర), హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాట్సప్ గవర్నెన్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, చుట్టు పక్కల చెత్త ఎక్కడ వేయకుండా ఉండాలని, ఆ విధంగా వ్యవహారించిన రోజున ప్రమాదకర సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. దానికి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక విద్యా వనరుల భవనంలో జరుగుతున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రవి నాయక్, ఎంపీడీఓ పాండురంగ స్వామి, సాగర సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, ఎంఈఓలు శ్రీనివాసరావు, రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీఓ డి.సుమతి, ఏపీవో రమాదేవి, బల్లికురవ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బల్లికురవ, పంచాయతీ కార్యదర్శులు మీరావళి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పల్లెనిద్ర - ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు,ఆగష్టు 5, ప్రభాతవార్త**

నేరాల నియంత్రణకే పోలీసులు పల్లే నిద్ర చేస్తున్నారని ఎస్సై కే.మాధవరావు అన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలంలోని హాజీపురం గ్రామంలో సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, నేరాలు, స్థానిక సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, మహిళల భద్రత, శక్తి యాప్, రహదారి భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను, శాంతి భద్రతల సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, అక్రమ మద్యం రవాణా విక్రయాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసు అధికారులకు లేదా 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. గ్రామాలకు అనుమాన స్పద వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యరక్షా కవచం

**- అయినముక్కల ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు**



**పెద్దదోర్నాల, ఆగష్టు 5, ప్రభాతవార్త**

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్య రక్షా కవచమని అంగన్‌వాడీ కార్యకర్త జడి లక్ష్మమ్మ వివరించారు. మండలంలోని అయినముక్కల ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు దోర్నాల సీడీపీఓ వి.కమల కుమారి పర్యవేక్షణలో సూపర్‌వైజర్ ఎన్.అంజమ్మ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవంఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను ఉద్దేశించి అంగన్‌వాడీ కార్యకర్త జడి లక్ష్మమ్మ మాట్లాడుతూ శిశువుకు తల్లిపాలే మొదటి టీకా అని, ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో విలువైనవని అన్నారు. తల్లిపాలు అనేవి కేవలం ఆహారం మాత్రమే కాదు. అది ప్రేమ, పరిరక్షణ, ఆరోగ్యం, భద్రత అన్నింటి సాంకేతమని తల్లిపాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో తల్లులు పాల్గొన్నారు.

## శ్రీహర్షిణి కాలేజీలో అంతర్జాతీయ ట్రాఫిక్ లైట్ దినోత్సవం



**మార్టూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త**

మార్టూరు గ్రామంలోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల నందు ఉదయం 11.30గంటలకు రోటర క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ట్రాఫిక్ లైట్ దినోత్సవం సందర్భంగా కాలేజీ పిల్లలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్టూరు పోలీసు స్టేషన్ ఆఫీసర్ అయినటువంటి సీఐ మద్దినేని శేషగిరిరావు పాల్గొని ఈ కార్యక్రమంలో భాగంగా నేటి బాలలే రేపటి పౌరులుగా అనే నినాదంతో భవిష్యత్ తరాలకు మీరు మంచి పౌరులుగా ఎదగాలి భాగా చదువుకొని సమాజానికి మీరు ఎంతగానో ఉపయోగపడాలి అని చెప్పి రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తగా సిగ్నల్స్ దగ్గర ఎలా ఉండాలి, మోటారు సైకిల్ మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలి, లైసెన్స్ పొంది ఉండాలి ఇలాంటి అన్ని జాగ్రత్తలు పాటిస్తేనే మీతో పాటు అందరూ బాగుంటారు అని ఎంత గొప్పగా ఈ కార్యక్రమం గురించి పిల్లలకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా షేక్ సైదా, ఎస్సై హర్షిణి, కాలేజీ ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు మద్దులమాల కోటేశ్వరరావు, సీనియర్ రొటిరియన్ కొయిలపూడి హనుమంతరావు, మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు, షేక్ ఖాజా హుస్సేన్, రొటీరియన్స్ పెంట్యాల లక్ష్మీ నారాయణ, చల్లగుంట్ల శ్రీనివాసరావు, కాలేజీ పిల్లలు, కాలేజీ బస్సు డ్రైవర్లు సుమారు 200 మందికి పైగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఎన్ఎంకు ఆత్మీయ వీడ్కోలు



**మద్దిపాడు, ఆగష్టు 5, ప్రభాతవార్త**

స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన 15 మంది ఏఎన్ఎంలను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్లు వినీల చౌదరి జగదీష్‌బాబు అవినాష్‌లు మాట్లాడుతూ మద్దిపాడు పీహెచ్‌సీకి ఇంతకాలం వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు తీసుకొచ్చారని, బదిలీపై వెళ్లడం బాధాకరమైన అది తప్పని విషయమని అన్నారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసిన విధంగానే బదిలీపై వెళ్లిన చోట కూడా మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆశించారు. నూతనంగా బదిలీపై వచ్చిన వారికి ఆహ్వానం పలుకుతూ ఆసుపత్రి పేరును నిలబెట్టాలని కోరారు. అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సిబ్బందికి స్వాగతం పలుకుతూ, బదిలీపై వెళ్తున్న వారిని ఘనంగా సన్మానించి వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్‌లు రజిత కుమారి, లలితమ్మ, హెచ్‌వీలు నాగరాజు, సీతమ్మ, సూపర్‌వైజర్ బాలకోటయ్య, వైద్య శాఖ సిబ్బంది, హెచ్‌పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**వెలిగండ్ల, ఆగష్టు 5, ప్రభాతవార్త**

మండలంలోని 12 సచివాలయాల పరిధిలో సమాచార హక్కు చట్టంపై సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర సమాచార కమీషనర్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై మంగళవారం మండలంలోని మరపగుంట్ల గ్రామస్తులకు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి అధికార యంత్రాంగంలో పారదర్శకత జవాబుదారితనం తీసుకురావడం కోసం అధికార యంత్రాంగంలో ఉన్న సమాచారాన్ని ప్రజల అదుపులోకి తీసుకురావడం కోసం పౌరులకున్న సమాచారాన్ని చట్టబద్దత చేయడం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా మెరుగైన పరిపాలన పారదర్శకత అందించడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా సమాచారాన్ని ప్రజలు పొందవచ్చు అని సమాచారం రాని యెడల రాష్ట్ర సమాచార కమీషనర్‌కు దరఖాస్తు చేసుకొని సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరపగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ ఒంగోలుశ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు సీహెచ్ ధనుంజయ్, గిరిధర్,విజయభాస్కర్, జయలక్ష్మీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురం, కొటాలపల్లిలో పొలం పిలుస్తోంది



**వెలిగండ్ల, ఆగష్టు 5, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలంలోని హుస్సేన్‌పురం, కొటాలపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయాధికారిణి తమ్మినేని శిల్ప పాల్గొన్నారు. వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలానే ఈ పంట యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. అలాగే క్రాప్ ఇన్సూరెన్స్ లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్‌కు ప్రీమియం కట్టుకోవచ్చని రైతులకు తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5పంటలకు ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడిగించారు అని వరి పంటకి ఆగష్టు 15వ తేదీ వరకు అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా పెసర, సజ్జ పైరులను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా డబ్బులు పడని రైతులు ఎవరైనా ఉంటే రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలు ఖండించాలి

**- రైతులకు వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్ సూచన**



**పెద్దదోర్నాల, ఆగష్టు 5, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలంలోని చిన్నదోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులకు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన కంది, మినుము, అలసంద, మొక్కజొన్న పంటలు సాగు చేయాలని తెలిపారు. అలాగే రైతులు సాగు చేసిన పంటన్నింటి ఈ పంట డిజిటల్ సర్వే గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి పొందని రైతులు రైతు సేవా కేంద్రం నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి నాగరాజు నాయక్, వీహెచ్ఏ శిరీష, వీఏఏ సూరజ్ భాష, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతంకు తోడ్పడిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు

**- గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య**



**గిద్దలూరు, ఆగస్టు 5 ,ప్రభాతవార్త**

ఈ నెల 4వ తేదీ సోమవారం గిద్దలూరు పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పాటునందించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, జిల్లాలోని శాసనసభ్యులు, తెలుగుదేశంపార్టీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల సమక్షంలో తాను గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో వేలాదిగా హాజరై గిద్దలూరు చరిత్రలో కని వినీ ఎరుగని రీతిలో ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేకంగా తోడ్పడిన యువనాయకులు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ద్వారా నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**గిద్దలూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 15 నుండి ప్రారంభిస్తున్న స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు పథకం ద్వారా నష్టపోతున్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పథకం కింద రూ.15వేలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ సదస్సు మంగళవారం స్థానిక నరవ రోడ్డు నందు ఆటో స్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టి ఆవులయ్య మాట్లాడుతూ నష్టపోతున్న ఆటో కార్మికులకు వివిధ రకాల పెంచిన టాక్సులు, ఇన్సూరెన్స్‌లు, ఆటోలకు చేస్తున్న బ్రేక్ ఫైన్లు తగ్గించాలని, డీజిల్ సబ్సిడీతో ప్రతి ఆటో కార్మికుడికి 10లీటర్ల వరకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా రంగంపై అనేక గుర్తులు జీవనం గడుపుతున్నాయని అన్నారు. ఆటో కార్మికుల సమస్యలపై ఈనెల 12వ తేదీన గిద్దలూరు తహాశిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని ఈ ధర్నాలో ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు పి బాలగురవయ్య, ఎస్‌కె రఫి, ఎస్ రాజేష్, ఎస్‌కె ఉస్మాన్‌లు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఆటో కార్మిక సంఘం నాయకులు కె హుస్సేన్, నరేంద్ర, రమేష్, ఏ బాలవర్ధిరాజు, ఎస్‌కె కరీం, రసూల్, దానం, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బి పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు నూతన ఎంఈఓ -1గా నల్లబోతుల అశ్వనీ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**గిద్దలూరు, ఆగష్టు 5 ప్రభాతవార్త**

గిద్దలూరు మండల నూతన ఎంఈఓ -1గా నల్లబోతుల అశ్వనీ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశ్వనీ కుమార్‌ను ఎంఈఓలు కావడి వెంకటేశ్వర్లు, పి నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యాయులు టికెఎస్ ప్రసాద్, రామమోహన్, రాఘవరెడ్డి, రఫి, షరీఫ్, రమేష్, రమణ తదితర ఉపాధ్యాయుల బృందం కలిసి అభినందనలు తెలియజేశారు.

8_8.qxd 8/6/2025 12:00 AM Page 1



# క్వారీ ప్రమాదంపై సమగ్ర విచారణకు సీపీఎం డిమాండ్

- కార్మిక చట్టాల ఉల్లంఘన ప్రస్ఫుటం
- ప్రమాదంపై సమగ్ర విచారణకు డిమాండ్
- మృత్యులకు 50 లక్షలు, క్షతగాత్రులకు 20 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే
- బల్లికురవలోని సత్యకృష్ణ గ్రానైట్ క్వారీని సందర్శించిన సీపీఐ, ఏఐటీయుసీ బృందం
- క్షతగాత్రులను పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్




**బల్లికురవ, ఆగస్టు 5, ప్రభాతవార్త**
గత ఆదివారం స్థానిక సత్య కృష్ణ గ్రానైట్ గనిలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్సీ సీపీఐ నేత జల్లి విల్సన్ డిమాండ్ చేశారు. మంగళవారం బల్లికురవ, అద్దంకి సీపీఐ, ఏఐటీయుసీ నేతలతో కలిసి సత్యకృష్ణ గ్రానైట్ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా విల్సన్ మీడియాతో మాట్లాడుతూ క్వారీలో 16 మంది కార్మికులు పనిలో ఉన్నట్లు తెలిసింది. ప్రమాద సమయంలో ఆరుగురు మాత్రమే మృతి చెందారు అనేది బహిర్గతం చేయడం, ప్రమాదస్థలంలో మీడియానునియంత్రించడం, పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. అధికారులు అమాయకులైన కూలీల మరణాన్ని పట్టించుకోకుండా రాజకీయ నేతల ప్రాపకాండ కోసం పాకులాడటం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసరావుపేట వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదం ఎలా సంభవించిందో వారిని అడిగి తెలుసుకున్నామని చెప్పారు.

**కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఆగ్రహం :**
గ్రానైట్ గనులలో కార్మిక చట్టాల ఉల్లంఘన కార్మికుల మృతి ఘటనపై జల్లి విల్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సత్య కృష్ణ క్వారీ యాజమాన్యం అనుమతులకు మించి తవ్వకాలు జరపడం, కానీ ఈ సబ్ భద్రత చర్యలు, చేపట్టకపోవడం, హెల్మెట్లు, బూట్లు కూడా ఇవ్వకుండా వెట్టిచాకిరి విధానాన్ని అవలంబించడం పట్ల యాజమాన్య విధానాలను దుయ్యబట్టారు. సెలవు రోజుల్లో కూడా పనులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రం వారిని చులకన భావంతో వెట్టిచాకిరి పురమాయించడం కార్మిక చట్టానికి విరుద్దంగా ఉందని యాజమాన్యం తీరును ఖండించారు. ఒడిశా నుంచి వలస కూలీలను వేల సంఖ్యలో తరలించి, వారికి భద్రత లేని పరిస్థితుల్లో పని చేయించడం పూర్తిగా చట్ట వ్యతిరేకమని మండిపడ్డారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ, అధికార పార్టీ అండదండలతో నిబంధనలను ఉల్లంఘిస్తూ క్వారీలను నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందులో సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీసు, కార్మిక శాఖల పాత్ర కూడా ఉందని స్పష్టమవుతుందని అన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ వలస కూలీల జీవితాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మృత్యుల కుటుంబాలకు రూ.50లక్షలు, గాయపడిన కార్మికులకు రూ.20లక్షల పరిహారాన్ని క్వారీ యాజమానితో పాటు ప్రభుత్వం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా క్షతగాత్రులకు వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరించాలని చెప్పారు. భద్రతా ప్రమాణాలు పాటించని క్వారీల అనుమతులను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విల్సన్ వెంట సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరాయకొండ, పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సామ్యేల్, నరసరావుపేట పట్టణ కార్యదర్శి షేక్ సైదా, నాయకులు కేఎల్డీ ప్రసాద్, తుమ్మల పూర్ణచంద్రరరావు, నిమ్మల అప్పయ్య, తానకొండ శంకర్ ఉన్నారు.

# ఘనంగా చెన్నకేశవ, త్రిపురాంతక స్వామి వార్ల ఆలయాల నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార వేడుకలు

- చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్‌గా దుంపా సుబ్బారెడ్డి, త్రిపురాంతకస్వామి దేవస్థానం చైర్మన్‌గా శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు నియామకం




**సంతనూతలపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో మంగళవారం ఒంగోలు డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వేణుగోపాల్,ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక చెన్నకేశవస్వామి, త్రిపురాంతకస్వామి వారి ఆలయాల నూతన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ టీడీపీ బాపట్ల పార్లమెంటు ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ, టీడీపీ నేత తన్నీరు శ్రీనివాసరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేవీ శ్రీలత, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ శిఘాకొల్లి వెంకట సుబ్బారావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదట చెన్నకేశవస్వామి ఆలయంలో దేవస్థానం అధికారులు పాలక వర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్‌గా దుంపా సుబ్బారెడ్డి, పాలక వర్గ సభ్యులుగా తన్నీరు ఏడుకొండలు, మద్దిరాల శ్రీనివాసరావు, తానికొండ సూర్యావతి, కొత్తపల్లి పద్మావతి, మనుబోతు బ్రహ్మయ్య, పులి మల్లేశ్వరి, ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా అర్చకులు పరాంకుశం వరదాచార్యులుచే ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్థానిక త్రిపురాంతకస్వామి వారి ఆలయంలో ఎండోమెంట్ అధికారులు పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.త్రిపురాంతక స్వామి దేవస్థానం చైర్మన్‌గా, శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు,పాలకవర్గ సభ్యులుగా ఆనాల శ్రీనివాసరావు, నన్నమూరి వెంకట సుశీల,మద్దిరాల అంజమ్మ, గడ్డంలక్ష్మి, గుంటూరి రంగనాయకులు, నీలం చిన్న, ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా ఆలయ అర్చకులు ఎస్.బజ్జీబాబు శర్మచే ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుందని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వేణుగోపాల్,ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డిలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈసందర్భంగా సంతనూతలపాడులోని చెన్నకేశవస్వామి ఆలయం ప్రాంగణంలో జరిగిన సభలో పాలక వర్గ సభ్యులను మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు తదితరులు సత్కరించారు. ఆయా ఆలయాలకు నూతన పాలకవర్గ సభ్యుల ఎంపికకు సిఫార్సులు చేసిన సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌కు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట సుబ్బారావు తమ తమ ప్రసంగాల్లో మొదట ధన్యవాదాలు తెలిపారు. నూతన పాలకవర్గం చైర్మన్‌లు దుంపా సుబ్బారెడ్డి, ఎస్.ఉమామహేశ్వరావు, పాలక వర్గ సభ్యులు ఆలయాల అభ్యున్నతికి నడుం బిగించాలని మాజీ సర్పంచ్ ఆర్.అంకారావు తన ప్రసంగంలో కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభ్యున్నతకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దాతలు, ఎండోమెంట్ వారి సహకారంతో ఆలయాలను మరింత అభివృద్ధి చేయాలని మాజీ సర్పంచ్ అంకారావు కోరారు. ఇటీవల సంతనూతలపాడు లో టీడీపీ నేత మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు గృహంలో పాలకవర్గ సభ్యులు నూతన చైర్మన్‌లైన దుంపా సుబ్బారెడ్డి, శిఘాకొల్లి ఉమామహేశ్వరావులను ఏకగ్రీవంగా మాజీ సర్పంచ్ అంకారావు సమక్షంలో ఎన్నుకున్నారు. తదుపరి వారిచే ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు నిర్వహించారు. నూతన పాలకవర్గం ఆలయాల అభివృద్ధికి పాటు పడాలని మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు కోరారు. ఈ సభా కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శిఘాకొల్లి వెంకట సుబ్బారావు, అధ్యక్షత వహించ వ్యవహరించిన కార్యక్రమానికి టీడీపీ నేత మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు,నూతన చైర్మన్లు, ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నర్రానారాయణరెడ్డిని టీడీపీ నేతలు అంకారావు,శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీడైరెక్టర్ కేవీశ్రీలత,జిల్లా ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, సంతనూతలపాడు టీడీపీ నేతలు తదితరులు సత్కరించారు. నూతన చైర్మన్‌లైన సుబ్బారెడ్డి, ఉమామహేశ్వరరావులను వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి శేషారావు, గౌరవ అధ్యక్షులు పొదిలి గిరి, సెక్రటరీ పాపిడి సుధాకర్, మాజీ అధ్యక్షులు జి.బద్రి నారాయణ తదితరులు సత్కరించారు. అనంతరం టీడీపీ నేతలు అంకారావు,శ్రీనివాసరావు నూతన కమిటీని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దెందు సంఘం అధ్యక్షులు మన్నం రంగనాయకమ్మ,జిల్లా ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ నల్లగట్ల శ్రీనివాసరావు, మాజీ డైరెక్టర్ వెలుకూరు బోసు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ముడ్డగాడ ఫణీంద్ర, జనసేన పార్టీ నాయకులు గడ్డం ఏడుకొండలు, పి.శివ రంగయ్య, సంద్యాల రామయ్య, డి.అనిల్, కే.మనోజ్, టీడీపీ నాయకులు ఎస్.కే నాయబ్, నన్నమూరి సుబ్బనాచారి,బొడ్డు హరి,ఏ.శీను, నల్లూరి రూప్సీ, మట్ట పోలిశెట్టి, అడ్డిపల్లి కోటమరాజు,కొప్పోలు శ్రీనివాసరావు, దవల గిరి రాము, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రోత్సాహం.. ఇంజనీరు దాతృత్వం



**వేటపాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త**
బెంగుళూరులో ఫైనాన్షియల్ ఇంజనీరుగా పని చేస్తున్న బొడ్డు హేమచంద్రరరావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పందిళ్ళపల్లి హైస్కూల్ నుండి ట్రిబుల్ ఐటీ ఇడుపులపాయలో రెండువ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి విద్యా ప్రోత్సాహం నిమిత్తం తమ తాత బొడ్డు వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం పది వేల రూపాయలు విద్య ప్రోత్సాహకాలు ఇచ్చారు. చదువుకునే విద్యార్థులకు తన ప్రోత్సాహకం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు బుద్ది మోహన్‌రావు, ఎస్.రాజు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలకు నోట్ పుస్తకాలు పంపిణీ



**వేటపాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త**
వేటపాలెం మండలంలో గిరిజన, బడుగు బలహీన వర్గ ప్రాంతాలుగా ఉన్న సర్వోదయ కాలనీ, మంకినివారిపాలెల్లో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో పలకలు, నోట్ బుక్స్ పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంగో సంఘ అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలను ఎన్నుకొని, ఆ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం నోట్ పుస్తకాలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన సలహాదారులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగమాంబ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పట్టభద్రుల సంఘం కృషి అనిర్వచనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సజ్జా ఓం ప్రకాష్, కోట సువర్ణలత, చుండూరి ఆదిశేషమ్మ, మండల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ పింజల విజయ్ కుమారి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు ఎరువుల సదుపాయం కల్పిస్తాం - ఏవో సరిత



**వేటపాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త**
వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి-2, దేశాయిపేట-2 రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నాడు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.సరిత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5వేలు, పీఎం కిసాన్ కింద రూ.2వేలు నగదు రైతు బ్యాంకు ఖాతా నందు జమ కాబడినవని, కౌలు రైతులు కౌలు కార్డు చేసుకున్న యెడల వారికి కౌలు యొక్క లోన్ కూడా లభిస్తుందని, రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వరి పంట నందు కలుపు నివారణపై అవగాహన కల్పించారు. అలాగే రైతులకి ఎరువులు సదుపాయం కూడా కల్పిస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలి




**చీరాల, ఆగస్టు 5, ప్రభాతవార్త**
గుడ్ టచ్- బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సోమవారం పదిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి మహిళా సంబంధిత నేరాలు, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం లాంటిదని జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ వారి మొబైల్‌లో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల అవగాహన కోసం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ డెమో నిర్వహించామని, ఏ స్పర్శ మంచిది, ఏది చెడు అనే విషయాలను స్పష్టంగా వివరించామన్నారు. మహిళా సంబంధిత నేరాలు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు సైబర్ నేరాల గురించి వివరించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నెంబరు 110, 112, 1098, 181, 1930, 1972ల గురించి అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులచే శక్తి లోగో ప్రదర్శింప చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్, ట్రైనింగ్ ఎస్సై జగ్జీవన్‌రావు, చీరాల శక్తి సబ్ డివిజన్ టీం సభ్యులు మహిళా ఏఎస్సై శివకుమారి, కే.సుబ్బారావు, లోకేశ్వరరావు, ధనలక్ష్మీ, సునీత, ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెరవేరిన తల్లిదండ్రుల కల

- వేముల గ్రామంలో ఇద్దరు కానిస్టేబుల్ ఎంపిక



**ముండ్లమూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
మండలంలోని వేముల గ్రామానికి చెందిన బైలడుగు చెంచయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు బైలడుగు శ్రీనివాస్ ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్ పోస్టుకి ఎంపికయ్యారు. 200/150 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో 7వ ర్యాంకు సాధించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి పోలీసు కొలువు సాధించారు. దీంతో ఆ కుటుంబంలో ఒక్క సారిగా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తన కుమారుడు కాకి యూనిఫామ్ ధరించాలని చిన్నపాటి నుండి కన్న కలలు నిజం చేశారు. అదే గ్రామానికి చెందిన జానపాటి చిన్న కాశయ్య రాగమ్మల దంపతుల కుమారుడు భూ కాశయ్య 200/148 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో 15వ ర్యాంకు సాధించారు. ఇరు కుటుంబాలు నిరుపేదలు కావడం పొలం పనులకు వెళ్లి కష్టపడి తమ బిడ్డలను చదివించి ప్రభుత్వ కొలువలకు ఎంపిక కావడం పట్ల బంధువులు గ్రామస్తులు శ్రీనివాస్ కు భూ కాశయ్య కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జమ్మలమడక మారెళ్ళ గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**ముండ్లమూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**
మండలంలోని జమ్మలమడక, మారెళ్ళ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటకు పంట భీమా నమోదు చేయించుకోవాలని కోరారు. వరికి ఎకరాకు 860 రూపాయలు కందికి 430 రూపాయలు సజ్జకి 150 రూపాయలు మిర్చికి 4500 మినుముకు 205 రూపాయలు నువ్వులు 180 రూపాయలుగా ప్రీమియం గా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ప్రతి రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ నెంబర్‌తో పాటు పంట సాగు ధృవీకరణ పత్రం దగ్గర్లోని మీ సేవ కేంద్రం లేదా సీఎస్‌సీ సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైంది. పంటల భీమా నమోదుకు ఆఖరు తేదీ ఆగష్టు 14 అని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాల వెంకటయ్య, రాధామణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యోగేశ్వరమ్మ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి నాయకత్వంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డికి వినతి



**దర్శి, ఆగస్టు 5, ప్రభాతవార్త**
అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడింది. తర్వాత మీడియా తో మాట్లాడుతూ కేంద్ర కార్యాలయంలో మాట్లాడటం జరిగింది. ఈ వినతిపత్రం ద్వారా ఏపీఎస్‌ఆర్‌టీసీ ఉద్యోగుల, పింఛన్ పొందుతున్న రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల రవాణా సమస్యలు, ఖాళీ ఉద్యోగాలు భర్తీ, మహిళల ఉచిత ప్రయాణ పథకం అమలు, ఇంకా మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుకు కొత్త బస్సులు సిబ్బందిని పెంచాలి, దర్శి నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం కలిగించేలా కొత్త బస్సు మార్గాలు దొనకొండ నుంచి కురిచేడు వయా వినుకొండ, నరసరావుపేట, కలుపుతూ విజయవాడకి బస్సు సర్వీసు కల్పించాలి, తాళ్లూరు నుండి ముండ్లమూరు, వినుకొండ నరసరావుపేట బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కైపు వెంకటకృష్ణారెడ్డి కోరారు.

# కనిగిరిలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి

- 1,2 వార్డులో శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2 వార్డుల్లో మంగళవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. మున్సిపల్ అధికారులు గత రెండు రోజులుగా ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించి డ్రైనేజీ కాలువల శుభ్రపరచటం, చెట్లు తొలగించడం, చెత్త నివారణ వంటి పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. శుభ్రతపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌తో పాటు పలువురు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మా హాస్టల్ మాకు కావాలి

- కనిగిరి బీసీ విద్యార్థుల ఆవేదన - హాస్టల్ బదిలీకి వ్యతిరేకంగా ర్యాలీ, ధర్నా
- ఎస్ఎఫ్ఐ నేతృత్వంలో ఆందోళన



**కనిగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని బీసీ-2 హాస్టల్‌ను వెలిగండ్ల మండలంలోని ఇమ్మడిచెరువు గ్రామానికి తరలిస్తున్న ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన బాట పట్టారు. కనిగిరి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నలభై ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ హాస్టల్‌ను స్థానాంతరించే చర్య పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. మా హాస్టల్ తరలిస్తే ఊరుకునేది లేదు, దీక్షలు చేపడతాం అంటూ హాస్టల్ విద్యార్థులు స్పష్టం చేశారు. రెవెన్యూ కేంద్రంలో హాస్టల్ అవసరం ఉన్నప్పటికి ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీసుకున్న ఏకపక్ష నిర్ణయం బాధాకరం అని ఎస్ఎఫ్ఐ కనిగిరి కమిటీ మండిపడింది. వారు పేర్కొన్న విషయాల ప్రకారం జిల్లాలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న హాస్టల్స్, గతంలో మూత పడ్డ హాస్టల్స్ వంటి మార్గాలను పరిశీలించకుండా, సజావుగా నడుస్తున్న హాస్టల్‌ను తరలించడం వెనుక ఉద్దేశం ఏమిటో అధికారులే సమాధానం చెప్పాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తల్లిదండ్రుల అభిప్రాయాలు తీసుకోకుండా తీసుకున్న నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. దీనిపై మళ్ళీ సమీక్షించి, యధావిధిగా హాస్టల్‌ను కొనసాగించాలి. లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించింది.

# కనిగిరి బీసీ-2 హాస్టల్ తరలింపు నిర్ణయం అన్యాయం

- ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ డిమాండ్



**కనిగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
కనిగిరిలోని బీసీ-2 హాస్టల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 80 మంది పేద విద్యార్థులు ఉంటున్నారు. వీరు చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చి కనిగిరిలో విద్యనభ్యసిస్తున్నారు. ఇది నియోజకవర్గ హెడ్ క్వార్టర్ కావడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కనిగిరిలోని వివిధ హైస్కూల్‌ల్లో వారి పిల్లలను చదివిస్తున్నారు. ఇటీవల వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువు హైస్కూల్ వద్ద విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని పేర్కొంటూ బీసీ-2 హాస్టల్‌ను అక్కడికి తరలించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ తరలింపు బీసీ వర్గాల మనోభావాలను దెబ్బతీయడమేనని ఎఐఎస్ఎఫ్ మండిపడింది. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి షేక్ తాహిద్, మండల కార్యదర్శి ఇఫ్రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం హాస్టల్ భవనం భాగానే ఉంది. ఇటీవల సంవత్సరంలో 100 మంది విద్యార్థులు ఈ హాస్టల్‌లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కనిగిరిలోని బీసీ-2 హాస్టల్‌ను తరలించడం అన్యాయమైంది. ఇది బీసీలను అవమాన పరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వాన్ని తక్షణమే జారీ చేసిన జీవోను రద్దు చేసి హాస్టల్‌ను కనిగిరిలోనే కొనసాగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముసాధిక్, శివ, కౌశిక్, కార్తీక్, మణికంఠ, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని తీగలగొంది ప్రాంతంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వహణ, భోజన నాణ్యత, మెనూ అంశాలపై నిర్వాహకులను ప్రశ్నించారు. భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై మున్సిపల్ కమీషనర్ శ్రీకృష్ణ మోహన్‌రెడ్డి నుండి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు అందించారు.

# మంత్రి టీజీ భరత్‌కు ఘన సన్మానం

- వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో దేవకి వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు




**కనిగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
కర్నూలు పట్టణంలోని తన నివాసంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పుట్టిన రోజు వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వాసవి సత్ర సముదాయాల గౌరవ అధ్యక్షులు టీజీ వెంకటేష్ కుమారుడు అయిన భరత్‌ను, ఆ సముదాయం తరపున అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి భరత్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. శ్రీ వాసవి మాత ఆశీస్సులతో తండ్రిని మించి ఉన్నత స్థానాలకు చేరుకొని, సమాజానికి ఆర్యవైశ్యులకు మరిన్ని సేవలు అందిస్తారని ఆశిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య, ఆర్యవైశ్య నాయకులు పోతుల సురేష్, ఎం.వెంకటేశ్వర్లు, తటవర్తి రమేష్, బ్రహ్మాం గుప్తా, కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ గుప్తా, శ్రీకాకుళం శ్రీనివాస్, భవనాశి శ్రీనివాస్, నాగాల మల్లిఖార్జున, కోటా హనుమంతరావు, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుచావిడి ట్రాఫిక్‌కు పరిష్కారం

- రైతు బజార్‌తో నూతన మార్గం

**కనిగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని అన్న క్యాంటీన్ పక్కన రూ.1.10 కోట్ల వ్యవయంతో నిర్మించిన రైతు బజార్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కూరగాయాల వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ బొడ్డు చావిడి వద్ద ప్రస్తుతం ఉన్న కూరగాయాల దుకాణాలను రైతు బజార్‌కి తరలిస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. వ్యాపారులు అందరూ తమకు కేటాయించిన షాపుల్లోనే కూరగాయాల విక్రయం చేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే స్వయంగా రైతు బజార్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి,అధికారులు,మున్సిపల్‌సిబ్బంది,వ్యాపారస్తులు,స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.


# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం



**దర్శి, ఆగష్టు 5, ప్రభాతవార్త**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శివరాజ్‌నగర్ నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పూల మాలలు, దుశ్శాలువాతో ఆత్మీయ సన్మానం చేయటం జరిగింది. వీరితో వేరువ శ్రీనివాసరావు, వేమా రమణయ్య,ఆర్.మోహన్,ప్రియంవద, సామ్రాజ్యంలకు ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్‌వలి,రామారావు, ఆదిలక్ష్మీ, బీబీజాన్, సుజాత, రోశయ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

# ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాలు

## బ్రిక్స్‌దేశాలు మాకు అండగా ఉన్నాయి: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



**మాస్కో, ఆగస్టు 5:** గ్లోబల్ సౌత్ దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు అమెరికా ఆధునిక వలసవాద విధానాన్ని అనుసరిస్తోందని రష్యా మండిపడింది. సుంకాలు, ఆంక్షలు చరిత్ర సహజ గమనాన్ని మార్చలేవని పేర్కొంది. అంతర్జాతీయ వేదికపై స్వతంత్ర మార్గాన్ని ఎంచుకునే దేశాలపై అమెరికా రాజకీయ ప్రేరేపితమైన ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తోందని విమర్శించింది. అభివృద్ధి చెందుతున్న, ఆర్థికంగా వెనుకబడిన (గ్లోబల్ సౌత్) దేశాలతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, నిజమైన బహుళపక్ష వాదం, సమానత్వంతో కూడిన ప్రపంచ వ్యవస్థ సాకారానికి కృషి చేసేందుకు తమ దేశం సిద్ధంగా ఉందని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డజన్ల కొద్దీ దేశాలపై సుంకాలను విధించిన కొన్ని రోజుల తర్వాత మాస్కో నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఆయా దేశాలపై ఆంక్షలు విధించడం దురదృష్టకరం. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా అంగీకరించలేకపోతోంది. ఈ నేపథ్యంలో తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని అనుసరిస్తోంది. తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న, స్వతంత్ర మార్గాన్ని ఎంచుకునే దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు చేస్తోంది. గ్లోబల్ సౌత్ దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నం చేస్తోందని రష్యా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. ఏ సుంకాల యుద్ధాలు, ఆంక్షలు చరిత్ర సహజ గమనాన్ని ఆపలేవని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని మరియా తెలిపారు. తమకు పెద్ద సంఖ్యలో భాగస్వాములు, సారూప్యత కలిగిన మిత్ర దేశాలు, గ్లోబల్ సౌత్ దేశాలు, అన్నింటికంటే ముఖ్యంగా బ్రిక్స్ దేశాలు మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన ఏకపక్ష ఆంక్షలను ప్రతిఘటించడానికి మాస్కో సిద్ధంగా ఉందని అన్నారు. పాశ్చాత్య దేశాలు ఒకప్పుడు ప్రోత్సహించిన స్వేచ్ఛా వాణిజ్య రంగంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రేరేపిత రక్షణావాదం, సుంకాల అవరోధాలు ఏర్పడుతున్నాయని స్పష్టం చేశారు. కాగా, భారత్‌పై సోమవారం మరోసారి అక్కసు వెళ్లగక్కారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకాల వడ్డింపుతో తాను ఆగబోవడం లేదని, మున్ముందు వీటిని ఇంకా పెంచబోతున్నట్లు హెచ్చరించారు. రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తూ విపణిలో భారీ లాభాలకు విక్రయిస్తున్న భారత్‌పై గణనీయ స్థాయిలోనే సుంకాలు పెంచబోతున్నట్లు బెదిరించారు. రష్యాతో యుద్ధంలో ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినా భారత్ పట్టించుకోవడం లేదని, అందుకే ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని స్పష్టం చేశారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలపై భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఈయూ దేశాల అభ్యంతరాలను భారత్ గట్టిగా తిప్పికొట్టింది. యూఎస్, ఈయూ తమను లక్ష్యంగా చేసుకోవడంపై విరుచుకుపడింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చమురు దిగుమతులను యూఎస్ ప్రోత్సహించిందని ఎద్దేవా చేసింది. ఉక్రెయిన్ ఘర్షణ అనంతరం అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశ ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. తమను విమర్శించే దేశాలు రష్యాతో వాణిజ్యంలో అవసరం లేకపోయినప్పటికీ, మాస్కోతో వాణిజ్యంలో మునిగిపోతున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ విమర్శించింది.



# ఎవరు నిజమైన భారతీయులో నిర్ణయించేది జడ్జిలు కాదు..!

## పార్లమెంటు ఆవరణలో ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్నివ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం ఈ విధంగా స్పందించారు. పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, అయితే పౌరుల దేశభక్తిని నిర్ధారించడం వారి పని కాదని ఆమె అన్నారు. భారత సాయుధ బలగాల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి ప్రాథమిక బాధ్యత. మా సోదరుడు రాహుల్ గాంధీ సైన్యానికి వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడరు. ఆయనకు మన సైన్యం పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఉన్నాయని వివరించారు. ప్రతిపక్ష నాయకుల దేశభక్తిని, పౌరసత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు.

గతంలో 2019లో రాహుల్ గాంధీ పౌరసత్వంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు కూడా ఆమె ఇదేవిధంగా గట్టిగా బదులిచ్చారు. రాహుల్ గాంధీ భారతీయుడని దేశం మొత్తానికీ తెలుసు. ఆయన ఇక్కడే పుట్టారు, అందరి కళ్ల ముందే పెరిగారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు, ఇటువంటి అర్థంలేని ఆరోపణలు ఎందుకని ఆమె గతంలో వ్యాఖ్యానించారు.



# జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (79) కన్నుమూశారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసి ఆయన దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. 1960వ దశకంలో మీరట్‌లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యపాల్ మాలిక్, ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలోనే గడిపారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, పర్యాటక శాఖ సహాయ మంత్రిగా పలు ఉన్నత పదవులను ఆయన అలంకరించారు. కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన, చరిత్రాత్మకమైన ఘట్టం జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన కాలం. 2018 నుంచి 2019 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. ఆయన హయాంలోనే కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. కశ్మీర్‌కు గవర్నర్‌గా వ్యవహరించిన సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌తో పాటు బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా సత్యపాల్ మాలిక్ గవర్నర్‌గా సేవలందించారు. గవర్నర్ పదవిలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతుల హక్కుల కోసం ఆయన తరచూ గళం విప్పేవారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను బహిరంగంగా విమర్శించి సంచలనం సృష్టించారు. తన చివరి రోజుల్లో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, సామాజిక న్యాయం, బడుగు వర్గాల సంక్షేమంపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ మార్గనిర్దేశం చేశారు.

# లాస్‌ఏంజెల్స్‌లో మళ్లీ కాల్పులు: ఇద్దరు మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**లాస్ ఏంజెల్స్, ఆగస్టు 5:** అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. లాస్ ఏంజెలెస్ నగరంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఓ పార్టీలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఎల్‌ఏపీడీ) తెలిపిన వివరాల ప్రకారం, డౌన్‌టౌన్ లాస్ ఏంజెలెస్‌లోని 14వ ప్లేస్, పలోమా స్ట్రీట్ సమీపంలోని ఓ గిడ్డంగిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వారాంతంలో జరిగిన హార్డ్ సమ్మర్ మ్యూజిక్ ఫెస్టివల్ అనంతరం ఈ ఆఫ్టర్ పార్టీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో పార్టీలో కాల్పులు జరిగినట్టు సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆసక్తికరంగా, కాల్పులు జరగడానికి కొన్ని గంటల ముందే, అంటే ఆదివారంరాత్రి 11 గంటల సమయంలోనే పోలీసులు ఈ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. అనుమతి లేకుండా 50 మందికి పైగా పార్టీ చేసుకుంటున్నారని గమనించి, ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ సమయంలో తుపాకీ కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, పార్టీని ఖాళీ చేయించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, వారు వెళ్లిన కొద్ది గంటలకే అదే ప్రదేశంలో ఈ దారుణం జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తుపాకీ గాయాలతో పడి ఉన్న ఎనిమిది మందిని గుర్తించారు. వారిలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, 52 ఏళ్ల మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. బాధితుల వయసు 26 నుంచి 62 ఏళ్ల మధ్య ఉంటుందని చెప్పారు. ఈ దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని, నిందితుల గురించి ఎటువంటి సమాచారం లేదని లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది.



# దశాబ్దాలపాటు పాకిస్థాన్‌కు ఆయుధ సరఫరాచేసిన అమెరికా

## పాతకాలం నాటి క్లిప్పింగ్‌తో ఎండగట్టిన ఈస్టర్న్ కమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** అమెరికాతో భారత్ వాణిజ్య సంబంధాల విషయంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, భారత సైన్యం పరోక్షంగా చురకలంటించింది. ఉగ్రవాదులకు స్వర్గధామమైన పాకిస్థాన్‌కు అమెరికా దశాబ్దాల పాటు ఎలా ఆయుధాలు సరఫరా చేసిందో గుర్తుచేస్తూ ఒక పాత వార్తాపత్రిక కథనాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పోస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత సైన్యంలోని ఈస్టర్న్ కమాండ్, మంగళవారం "ఆ రోజు... ఈ రోజు 1971 ఆగస్టు 5" అనే శీర్షికతో 1971 నాటి ఒక ఆంగ్ల పత్రిక క్లిప్పింగ్‌ను షేర్ చేసింది. 1954 నుంచి పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఆయుధాలు అనే శీర్షికతో ఉన్న ఆ కథనం, బంగ్లాదేశ్ విమోచన యుద్ధం జరిగిన 1971 వరకు పాకిస్థాన్‌కు అమెరికా ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఎలా కొనసాగిందో వివరిస్తోంది. భారత్ రష్యా నుంచి రాయితీ ధరకు చమురు కొనుగోలు చేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కారణంగా భారత్‌పై భారీగా సుంకాలు విధిస్తామని, జరిమానా వేస్తామని హెచ్చరించారు. రష్యా యుద్ధ యంత్రం వల్ల ఉక్రెయిన్‌లో ఎంతమంది చనిపోతున్నా భారత్ పట్టించుకోవడం లేదు. అందుకే భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను నేను గణనీయంగా పెంచుతానని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. గట్టిగా బదులిచ్చిన భారత్ ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా ఆరోపణలు అన్యాయమైనవి, అహేతుకమైనవని తిప్పికొట్టింది. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైనప్పుడు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునేలా అమెరికాయే చురుకుగా ప్రోత్సహించిందని గుర్తు చేసింది. అంతేకాకుండా, అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల రెండు నాల్కల ధోరణిని భారత్ ఎండగట్టింది. అమెరికా ఇప్పటికీ తన అణువిద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను దిగుమతి చేసుకుంటోందని, కానీ భారత్‌ను విమర్శించడం సరికాదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, భారత సైన్యం అమెరికా పాకిస్థాన్ పాత బంధాన్ని గుర్తుచేయడం దౌత్యవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# అమెరికా నిర్ణయం.. ఐరోపాకు ప్రాణసంకటం


## అణుఒప్పందం నుంచి వైదొలగిన రష్యా

**మాస్కో, ఆగస్టు 5:** రష్యాను బెదరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న ఓ తొందరపాటు నిర్ణయం ఐరోపా దేశాలకు ప్రాణ సంకటంగా మారనుంది. మధ్యశ్రేణి క్షిపణులను మోహరించకుండా మాస్కో-వాషింగ్టన్‌ల మధ్య ఉన్న ఐఎన్‌ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ట్రీటీ) ఒప్పందాన్ని ఇక ఏమాత్రం అనుసరించబోమని రష్యా ప్రకటించింది. పశ్చిమదేశాలు తమ జాతీయ భద్రతకు నేరుగా ముప్పును సృష్టించాయని ఆరోపించింది. ఈ క్రమంలో ఒప్పందాన్ని అనుసరించే పరిస్థితులు లేవని తేల్చిచెప్పింది. ఈ మేరకు రష్యా విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. తాము కొన్ని రకాల క్షిపణులను మోహరించకుండా విధించుకున్న ఆంక్షలను ఇక పాటించబోమంది. అమెరికా దళాలు ఫిలిప్పీన్స్‌లో టైఫూన్ క్షిపణి లాంచర్లను మోహరించడం, ఆస్ట్రేలియా సమీపంలోని టలిస్మాన్ సాబ్రె డ్రిల్స్‌లో క్షిపణులను పరీక్షించడం దీనికి ప్రధాన కారణంగా వెల్లడించింది. మరోవైపు ట్రంప్ చర్యలు కూడా దీనికి ఆజ్యం పోశాయి. ఇటీవలే రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదేవ్ ప్రకటనకు స్పందనగా రెండు ఒహైయో శ్రేణి అణుజలాంతర్గాములను మోహరించేలా ఆదేశాలు జారీ చేశారు.



**అసలేమిటి ఈ ఐఎన్‌ఎఫ్ ఒప్పందం..?**

1987లో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్, రష్యా అధినేత మిఖాయిల్ గోర్బచేవ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ఫోర్స్ ట్రీటీగా దీనిని వ్యవహరిస్తారు. దీనిప్రకారం భూ ఉపరితలంపై నుంచి ప్రయోగించే మధ్యశ్రేణి రేంజి క్షిపణుల మోహరింపును నిషేధించారు. 500 కిలోమీటర్ల నుంచి 5,500 కిలోమీటర్ల మధ్యలోవి ఈ ఒప్పంద పరిధిలోకి వస్తాయి. అప్పట్లో ఐఎన్‌ఎఫ్ ట్రీటీ కారణంగా సోవియట్ అమెరికాలకు చెందిన దాదాపు 2,692 క్షిపణులను ధ్వంసం చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ప్రచ్ఛన్న యుద్ధాన్ని మలుపుతిప్పిన సంధిగా భావిస్తారు. వాస్తవానికి ఈ ఇంటర్మీడియట్ రేంజి క్షిపణుల మోహరింపుతో అమెరికా మిత్రులైన ఐరోపా దేశాలకే ప్రధాన ముప్పు. 2019లో ట్రంప్ ఈ ఒప్పందం నుంచి అమెరికాను బయటకు లాగేశారు. రష్యా సుదీర్ఘకాలంగా దీనిని ఉల్లంఘిస్తోందని ఆయన నాడు ఆరోపించారు. 9ఎం729 లేదా ఎస్‌ఎస్‌సి-8 క్షిపణులను మోహరించిందని పేర్కొన్నారు. దీనిని నాడు మాస్కో తిరస్కరించింది. ఇప్పుడు ట్రంప్ అణు జలాంతర్గాముల మోహరింపు ఆదేశాలు వెలువడిన మూడు రోజులకు రష్యా కూడా ఈ ఒప్పందం నుంచి బయటకు వచ్చేస్తామని ప్రకటించింది.



# రష్యా తరపు యుద్ధంలో పాక్, చైనా కిరాయి సైనికులు!

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, ఆగస్టు 5:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ కీలక ఆరోపణలు చేసింది. తమ దళాలు మాస్కో సైనికులతోపాటు పాకిస్థాన్, చైనాకు చెందిన కిరాయి సైనికులతో కూడా పోరాడాల్సి వస్తుందని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను పాక్ ఖండించింది. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చైనా, తజకిస్థాన్, పాకిస్థాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు తమ దళాలు గుర్తించాయన్నారు. దీనికి తమ ప్రతిస్పందన గట్టిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# హోంమంత్రిగా అమిత్‌షా రికార్డు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనత తను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీ కేంద్ర హోంమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపి గాలింపును తీవ్రస్థాయిలో కొనసాగించే చర్యలుచేపట్టారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు, ఎగువసభలో తీర్మానానికి ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టారు. 2025 ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బీరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356కింద అమలులోకివచ్చే ఈ నిర్ణయం ప్రకారంరాష్ట్రపతి ఇప్పుడు గవర్నర్ ద్వారా మణిపూర్ రాష్ట్ర పరిపాలనా విధులను నేరుగా నియంత్రిస్తారని అర్థం.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖజారీ చేసిన భారతగెజిట్‌లో ప్రచురించబడిన ఈప్రకటన,మణిపూర్ శాసనసభఅధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపివేస్తుందని పేర్కొంది.

# పంద్రాగస్టు వేడుకలకు భద్రత డొల్ల

## డమ్మీబాంబు గుర్తింపులో వైఫల్యం, ఏడుగురు కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు


**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని సిద్ధమవుతున్న వేళ, ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోటలో తీవ్ర భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది అప్రమత్తతను పరీక్షించేందుకు నిర్వహించిన ఒక మాక్ డ్రిల్‌లో భాగంగా పెట్టిన డమ్మీ బాంబును గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏడుగురు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఆగస్టు 15 వేడుకల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం స్పెషల్ సెల్ బృందం ఎర్రకోట వద్ద భద్రతను పరీక్షించేందుకు ఒక మాక్ డ్రిల్ నిర్వహించింది. సాధారణ పౌరుల వలె దుస్తులు ధరించిన స్పెషల్ సెల్ సిబ్బంది, ఎవరి కంటా పడకుండా ఒక డమ్మీ పేలుడు పదార్థాన్ని కోట ప్రాంగణంలోకి తీసుకెళ్లి రహస్యంగా ఉంచారు. అయితే, ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది దీనిని పసిగట్టలేకపోయారు. ఈ విషయం బయటపడటంతో ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని సిబ్బంది నిర్లక్ష్యంగా భావించి, బాధ్యులైన ఏడుగురు కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లపై తక్షణమే చర్యలు తీసుకున్నారు. కొందరిని సస్పెండ్ చేయగా, మరికొందరిని మందలించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. డమ్మీ బాంబును తీసుకెళ్లిన బృందం ప్రధాన ద్వారం వద్ద భద్రతా తనిఖీలను దాటుకుని లోపలికి వెళ్లింది. సిబ్బంది దీనిని గుర్తించకపోవడం వారి అప్రమత్తతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఓ సీనియర్ పోలీస్ అధికారి వ్యాఖ్యానించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే 700 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేయనున్నారు.



## సంక్షిప్తంగా..

### పుతిన్‌పై రహస్యకుమార్తె తిరుగుబాటు

**ప్యారిస్,ఆగస్టు 5:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు వ్యతిరేకంగా ఆయన రహస్య కుమార్తెగా భావిస్తున్న యువతి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దూమారం రేపాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, తన జీవితాన్ని కూడా నాశనం చేసిన వ్యక్తి ఆయనేనంటూ ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నో ఏళ్లుగా మౌనంగా ఉన్న ఆమె తొలిసారిగా తన తండ్రిగా భావిస్తున్న వ్యక్తిపై తిరుగుబాటు స్వరం వినిపించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, స్వెత్లానా క్రివోనోగిఖ్‌కు జన్మించిన కుమార్తెగా ఎలిజవేతా క్రివోనోగి(22)ను అంతర్జాతీయ మీడియా వర్గాలు ఎప్పటినుంచో పేర్కొంటున్నాయి. స్వెత్లానా ఒకప్పుడు సాధారణ క్లీనింగ్ వర్కర్‌గా పనిచేసి, పుతిన్ అధికారంలోకి వచ్చాక అనూహ్యంగా అపార సంపదకు యజమానురాలయ్యారు. పండోరా పత్రాల వంటి లీకులు ఆమె ఆస్తుల వివరాలను బయటపెట్టాయి.



### తృణమూల్ ఎంపి పార్టీ చీఫ్‌విప్ పదవికి రాజీనామా



**కోల్‌కత్తా, ఆగస్టు 5:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ఎంపీల మధ్య పెరుగుతున్న కలహాలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సీరియస్ అయ్యారు. పార్టీ ఎంపీలు కల్యాణ్ బెనర్జీ మహువా మొయిత్రా మధ్య 'పంది','మహిళా వ్యతిరేకి', 'కొంపలు కూల్చే మహిళ'వంటి తీవ్రమైన పదాలతో సాగిన పరస్పర వాగ్వివాదంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో క్రమశిక్షణ పాటించాలని ఆమె ఎంపీలకు సూచించారు. ఈ ఘటన తర్వాత జరిగిన వర్చువల్ సమావేశంలో పార్టీ ఎంపీల మధ్య సమన్వయం లోపించిందని మమత చెప్పడంతో, దానికి బాధ్యత వహిస్తూ లోక్‌సభలో పార్టీ చీఫ్ విప్ పదవికి తాను రాజీనామా చేసినట్టు కల్యాణ్ బెనర్జీ తెలిపారు. ఎంపీలు పరస్పర విమర్శలకు దిగకుండా నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సీ) వంటి జాతీయ సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాలని మమతా బెనర్జీ సూచించారు.

### భారత సంతతి ఆటోడ్రైవర్‌పై జాతి వివక్ష దాడి

**డబ్లిన్, ఆగస్టు 5:** ఐర్లాండ్‌లో భారత సంతతికి చెందిన క్యాబ్ డ్రైవర్‌పై దారుణమైన జాతి వివక్ష దాడి జరిగింది. మీ దేశానికి మీరు తిరిగి వెళ్లిపోండి అంటూ ఇద్దరు యువకులు ఆయనపై సీసాతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటన డబ్లిన్ శివారు ప్రాంతమైన బాలిమన్‌లోని పాపిన్‌ట్రీ సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గత 23 ఏళ్లుగా ఐర్లాండ్‌లో నివసిస్తూ, పదేళ్లుగా క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న లఖ్‌వీర్‌సింగ్ తన క్యాబ్‌లో ఇద్దరు యువకులను ఎక్కించుకున్నారు. వారు కోరిన ప్రాంతానికి చేర్చిన తర్వాత, అకస్మాత్తుగా ఆ యువకులు కారు డోర్ తెరిచి, తమ వెంట తెచ్చుకున్న సీసాతో లఖ్‌వీర్ సింగ్ తలపై రెండుసార్లు బలంగా కొట్టారు. అనంతరం మీ దేశానికి వెళ్లిపోండి అంటూ జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తూ అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఊహించని దాడితో లఖ్‌వీర్ సింగ్ తీవ్ర రక్తస్రావంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. సహాయం కోసం సమీపంలోని ఇళ్ల తలుపులు తట్టినా ఎవరూ స్పందించలేదు. చివరకు, ఆయనే అత్యవసర సేవలకు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, పారామెడికల్ సిబ్బంది ఆయన్ను బ్యూమాంట్ ఆసుపత్రికి తరలించారు.



### కాలిఫోర్నియాలో కార్చిచ్చు.. 65వేల ఎకరాల్లో చెలరేగిన మంటలు

**వాషింగ్టన్, ఆగస్టు 5:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో భారీ కార్చిచ్చు సంభవించింది. గత శుక్రవారం మొదలైన ఈ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. ఈ క్రమంలో గాలినాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 'గిఫోర్డ్'గా పేర్కొనే ఈ కార్చి చ్చు ప్రస్తుతం 65వేల ఎకరాలకుపైగా విస్తరించింది. లాస్ ఏంజెలెస్, వెంచురా, కార్న్‌వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసతులతో పాటు పొరుగునున్న లాస్‌వెగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. సోమవారం నాటికి 3శాతం మాత్రమే మంటలను అదుపు లోకి తీసుకురాగలిగామని అధికారులు తెలిపారు.



6-8Pg6exHMNWJQE 10 pg_6-8Pg6exHMNWJQE.qxd 8/6/2025 12:20 AM Page 1



## దిగ్విజయంగా 2025 హజ్ యాత్ర పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు - రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా,. సభ్యులు కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆ విజ్ఞాపన పత్రంలో తెలియజేసిన అంశాలు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ఉత్తర్వులు (జీవీ) జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయం మంజూరు చేసి విడుదల చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరింత మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంచుకునేలా ప్రోత్సహించడంలో సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో 2025 హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి రాష్ట్ర ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలిజేస్తుందన్నారు. 2025 సంవత్సరానికి రాష్ట్రం నుండి మొత్తం 1,618 హజ్ యాత్రికులు వెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విస్తృత ఏర్పాట్లతో వారి యాత్ర ఆధ్యాత్మికంగా, సంతృప్తికరంగా సాగిందన్నారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన 5 నుండి 6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణం కోసం దిళిదీతి ద్వారా కేటాయించవలసిందిగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు..



# ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక రూపొందించాలి

**- సొసైటీలు, మార్క్‌ఫెడ్‌లకు ఎరువుల సరఫరా ఆలస్యం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ, ఆగస్ట్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత సంభవించే అవకాశం ఉంటే ముందుగానే గ్రహించి ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సహకార సంస్థను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను రాష్ట్రానికి తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై పత్రికలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలు వస్తున్నాయన్న విషయాన్ని గ్రహించి వాటి కారణాల గురించి మంత్రి వాకబు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్ ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టు లో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని అందుకు గాను 18000 మెట్రిక్ టన్నుల ఎరువులు (9000 సొసైటీలు+ 9000 ప్రైవేట్ కంపెనీలకు) అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంత్రికి వివరించారు. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులు కొనటానికి విముఖత చూపిస్తున్నారని , వారు గ్రామంలో ఉన్న రైతు సేవాకేంద్రాలకు ఎరువులు అందించాలని కోరుతున్నారని తెలిపారు. గతంలో ఎరువుల తక్కువ అవసరం ఉన్న ఆర్ ఎస్ కే (ఠిఠీఠీ) లకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. ప్రభుత్వ కోట 50 శాతం ఎరువులు మన్యం, విజయనగరం జిల్లాల సొసైటీలు, ఆర్ ఎస్ కే (ఠిఠీఠీ) లకు వెళ్తున్నాయని, శ్రీకాకుళం జిల్లాకు ప్రైవేట్ డీలర్ లకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద వీఆర్ఓ ల పర్యవేక్షణలో అమ్మిస్తున్నామని తెలిపారు. నంద్యాల, అవనిగడ్డ కు సంబంధించి వచ్చిన వార్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలను కొండంతలుగా ప్రచారం చేసి కొంత మంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వకూడదు కలెక్టర్లకు మంత్రి సూచించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి రావల్సిన బకాయి ఎరువులను వెంటనే రాష్ట్రానికి పంపాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మంత్రికి వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి త్వరితగతిన యూరియాను రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపుతామన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు హాలహర్వి సర్పంచ్‌కు ఆహ్వానం

**- ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన మల్లికార్జున**

**హాలహర్వి, ఆగస్టు 05, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా హాలహర్వి, మండలకేంద్రమైన హాలహర్వి సర్పంచ్ మల్లికార్జునకు కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం వచ్చింది. ఈనెల 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున పాల్గొననున్నారు. హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున 2022లో సర్పంచుగా ఎన్నికయ్యారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారం, వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు ఇంకుడు గుంతలు, పంపింగ్ మోటార్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు వృథా చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో విద్యుత్ సౌకర్యం, పాఠశాలలో అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేసి సర్పంచ్ మల్లికార్జున ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ మల్లికార్జున చేసిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది. దీంతో హాలహర్వి గ్రామ ప్రజలు సర్పంచ్ మల్లికార్జునను అభినందించారు.

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**మంత్రి వి.సుభాష్**



భవన నిర్మాణ సంక్షేమ బోర్డు సమావేశంలో మంత్రి సుభాష్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్.వైద్య బీమా సేవల శాఖామంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ.ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ఫ్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఒయు చేసుకున్నామని వివరించారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు.

## మద్యం కుంభకోణం కేసులో వైసిపి ఎంపి మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పు రిజర్వ్

**విజయవాడ, ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలోఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్నారు.ఈ కేసులో అరెస్టయిన ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మద్యం స్కామ్‌కు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.సెట్ తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. డి కార్ట్ లాజిస్టిక్స్, స్నై ఆగ్రోస్ నుంచి నగదు మిథున్ రెడ్డి కంపెనీల్లో బదిలీ జరిగింది ఏసీబీ కోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా తెలియజేశారు. పీఎల్ఆర్ కంపెనీ లావాదేవీల్లో లిక్కర్ నగదు బదిలి అయినట్లు సిట్ ఇప్పటికే గుర్తించిందని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దంటూ కోర్టును అభ్యర్థించారు. మంగళవారం ఈ వాదనలు విన్న ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది ,ఇక ఇదే కేసులో నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్ పిటిషన్‌పై కోర్టు విచారించింది.విచారణ మరల వాయిదా వేసింది.

## సీమ,అజ్మీర్‌ల మీదుగా కోయంబత్తూరు-జైపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** రాయలసీమ ముస్లింల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అజ్మీర్‌ల మీదుగా కోయంబత్తూరు,జైపూర్, కోయంబత్తూరుల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి జైపూర్ వెళ్లేనెంబర్ 06181ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 7నుంచి సెప్టెంబరు 4వరకు ప్రతి గురువారం తెల్లవారు జామున 2.30గంటలకు కోయంబత్తూరులో బయలుదేరి రెండోరోజు మధ్యాహ్నం 1.25గంటలకు జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి కోయంబత్తూరు వెళ్లేనెంబర్ 06182ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10నుంచి సెప్టెంబరు 7వరకు ప్రతి ఆదివారం రాత్రి 10.15గంటలకు జైపూర్‌లో బయలుదేరి మూడవరోజు ఉదయం 8.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది.ఈ రైలు సర్వీసులు తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, కడప,ఎర్రగుంట్ల,గుత్తి,డోన్,కర్నూలు,గద్వాల,వ ఏహబూబ్‌నగర్,కాచిగూడ,కామారెడ్డి,నిజామాబా ద్ స్టేషన్‌లతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,రాజస్థాన్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## దుర్గమ్మ సేవలో మంత్రి అచ్చెన్నాయుడు



అచ్చెన్నాయుడు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఒ

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త దుర్గమ్మవారిని రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

–ఉచిత ప్రసాదానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణకు రు.1లక్షను హైదరాబాద్‌కు చెందిన రమణారెడ్డి, అంజలి, వారి కుమారుడు లోకేష్‌రెడ్డి, కుమార్తె శరణ్య లు మంగళవారం ఆలయ ఇఓ వికె శీనా నాయక్‌కు విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## సమస్యల పరిష్కారానికి 'టీ తాగుతూ చర్చించుకుందాం' కార్యక్రమానికి శ్రీకారం



కలెక్టరేట్ క్యాంటీన్ ఆవరణలో ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం

చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికే ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శివయ్య అన్నారు. కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌లో మంగళవారం జిల్లా ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై టీ తాగుతూ వారి సమస్యలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికి పైగా కావచ్చినా ఉద్యోగుల సమస్యలపై ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగులకు 25 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సివుందని, ఈ మొత్తంను ఎలా చెల్లిస్తుందనే విషయం అర్థం కావడం లేదన్నారు. జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా వున్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ళ స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించినట్లు అవుతుందని తమ యూనియన్ అభిప్రాయం అన్నారు. ఉద్యోగులకు సంబంధించి ఎదైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకంటామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఈ కార్యక్రమంను చేపట్టడం లేదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ళుగా పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు ఏవి అందలేదని, వారి పిల్లలకు వివాహాది కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నాయకులు నరేష్‌బాబు, దేవకుమార్, బాలాజీరెడ్డి, ప్రసాద్, మనోజ్, గౌరీశంకర్, పూర్ణం, గిరి, శైలజ, సౌజన్య, విజయ, మోహన్, పయణి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సిపి ఎంపి మిథున్ రెడ్డి పై చంద్రబాబు తప్పుడు కేసులు బనాయించారు

**ఆరోపించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 5 (ప్రభాతవార్త):** వైయస్ఆర్‌సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై సిఎం చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించి సెంట్రల్ జైల్లో పెట్టించారని మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ,పినిపే విశ్వరూప్ లు విమర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి పై చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టినందుకు జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలిసేందుకు వచ్చానన్నారు.అధికార బలంతో ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా కోర్టులో వాటిని రుజువు చేయలేరని త్వరలోనే మిథున్ రెడ్డి నిర్దోషిగా బయటకు వస్తారని రామచంద్రారెడ్డి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై వారిని తప్పుదోవ పట్టించేందుకు ప్రతి పక్ష నేతలపై కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు.

జైలు దగ్గర కలిసిన ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్,రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు వంగ గీతా,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మామను చంపిన అల్లుడు

**- భార్యనుంచి దూరం చేశారని ఆవేశం.. కుప్పంలో సంఘటన !!**

**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త** తన భార్యను తననుంచి కాపురానికి రాకుండా దూరం చేశారని భావించి మామను అల్లుడు బండరాయితో కొట్టి హతమార్చిన సంఘటన మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పం పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధి ంచి అర్బన్ సిఐ శ ంకరయ్య తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం పట్టణంకు చెందిన లక్ష్మి అనే మహిళ తన కుమార్తెను తమిళనాడు రాష్ట్ర ం కృష్ణగిరికి చెందిన రాజ్‌కుమార్‌కు ఇచ్చి వివాహం చేసింది. కాగా రాజ్‌కుమార్ భార్య ఏడు నెలల క్రితం డెలివరీ అయింది. అయితే మూడు రోజులకే తన భార్యను తనతో పాటు పంపాలని రాజ్‌కుమార్ అత్త లక్ష్మిని కోరగా అనంతరం కొనా ్నళ్లకు భర్త ఇంటికి వెళ్లిన లక్ష్మి కుమార్తె అనంతరం మరలా తన పుట్టింటికి చేరింది. ఈ నేపథ్యంలో సుమారు ఆర్నెల్ల కాలంగా తన భార్యను, తన కుటుంబాన్ని దూరం చేశారని అందుకు కారణం మామ అయిన తమిళనాడు రాష్ట్ర ం ధర్మపురికి చెందిన రామదాస్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. మంగళవారం మద్యం తాగే నెపంతో మామ రామదాస్‌ను తనతో పాటు తీసుకెళ్లిన రాజ్‌కుమార్ కమతమూరు సమీపంలో చెరువు వద్ద తన మామ రామదాస్‌ను బండరాయితో మోది హతమార్చాడన్నారు. సంఘటనా స్థలిని పరిశీలించి మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**- 50 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గత 5 రోజుల కిందట వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీని పోలీసులు స్వల్ప కాలంలో ఛేదించారు. వివరాల్లోకి వెళితే ఈనెల ఒకటో తేదీ స్థానిక జీవిఆర్ఆర్ కళాశాల సమీపంలో ఉన్న ఖాన్ ప్రాపర్టీస్ కార్యాలయంలో చోరీ జరిగింది. ఈ చోరీపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది చోరీ చేసిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో స్టేషన్ పరిధిలోని అంబర్ వుడ్ స్కూల్ సమీపంలోను అనుమానాస్పదంగా తిరుగుతున్న పఠాన్ అష్రాఫ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా ఖాన్ ప్రాపర్టీస్ లో దొంగతనానికి పాల్పడింది అతనేనని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అతని వద్ద నుండి సుమారు 50 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.

అతి స్వల్ప సమయంలో కేసును ఛేదించిన వేదయపాలెం పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. త్వరితగతిన కేసులు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు నవీన్, సాయి కళ్యాణ్, ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి రూ.8.25కోట్ల బకాయిల చెల్లింపులు



పదవి విరమణ చేసిన రైల్వే సిబ్బందికి బకాయిలను అందచేస్తున్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో జూలై మాసంలో ఉద్యోగ విరమణ గావించిన సిబ్బందికి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా రూ.8.25కోట్ల బకాయిలను, పెన్షన్ సంబంధిత కీలక పత్రాలను లబ్దిదారులకు అందచేశారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన బకాయిల చెల్లింపుల కార్యక్రమంలో డివిజన్ పరిధిలో జూలై నెలలో వివిధ విభాగాలలో,స్టేషన్లలో పనిచేసిన 15మంది రైల్వే సిబ్బంది పదవి విరమణ చేశారు. వీరికి రూ.7,11,14,331లను,వీరితో పాటు వివిధ కారణాల వల్ల ఉద్యోగ విరమణ చేసిన మరో 8మందికి సంబంధించి రూ.1,14,39,256లను కలిపి మొత్తం 23మంది లబ్దిదారులకు రూ.8,25,53,587లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపిఒహెచ్ఎల్ఎన్ ప్రసాద్, సీనియర్ డిఎఫ్ఎం వై.సందీప్,పర్సనల్ బ్రాంచి సెటెల్మెంట్ విభాగం చీఫ్ ఆఫీస్ సుపరింటెండెంట్ మాబూ,పర్సనల్,అకౌంట్స్,విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు,వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఉద్యోగులకు అదనంగా రూ.10 వేలు అలవెన్స్

**త్వరలోనే అధికారిక ఉత్తర్వులు**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని మెప్మా ఉద్యోగులకు శుభవార్త. త్వరలోనే అలెవెన్సులతో కూడిన పూర్తి జీతం అందనుంది. రూ.10 వేల అలవెన్సు అదనంగా ఇవ్వనున్నారు. గత యేడాది ఆగస్టులో సెర్ప్ సిబ్బందితో సమానంగా పూర్తి పేస్కేల్ పొందుతున్న 378 మంది ఉద్యోగులకు.. మే నెల నుంచి తగ్గిపోయిన జీతాలు త్వరలో మళ్లీ పూర్తి స్థాయిలో రానున్నాయి. అలవెన్సుల విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా..వారికి తిరిగి రూ.32 వేల వరకు జీతం ఇవ్వా లని నిర్ణయించినట్లు సమాచారం.పురపాలక సంస్థల్లో పేదరిక నిర్మూలన పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు త్వరలో ప్రభుత్వం నుంచి ఒక శుభవార్త అందనుంది. వారికి అన్నిరకాల అలవెన్స్‌లతో కూడిన పూర్తి వేతనం ఇవ్వ దానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుత వేతనంతో పాటు అదనంగా రూ.10 వేలు ఇచ్చేందుకు సర్కార్ రెడీగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు త్వరలోనే జారీ కానున్నాయని ఉన్నత స్థాయి వర్గాల ద్వారా తెలిసింది. కాగా, మెప్మాలో పనిచేస్తున్న 378 మంది ఉద్యోగులకు గత యేడాది ఆగస్టులో సెర్ప్ సిబ్బంది మాదిరిగానే పూర్తి పేస్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారు ఈ ఏడాది ఏప్రిల్ వరకు ప్రతి నెలా సుమారు రూ.32,000 వేతనం పొందేవారు.అయితే మే నెల నుంచి వారి వేతనంలో దాదాపు రూ.10 వేల వరకు తగ్గించి ఇవ్వడం ప్రారంభించారు. భవిష్యత్తులో ఆర్థికపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండటానికి అలవెన్సులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ, అలవెన్స్‌లతో కూడిన పూర్తి వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

## లేఔట్ క్రమబద్ధీకరణ పథకం నోటిఫికేషన్ గడువులోగా చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకే అనుమతి

**- పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** లేఔట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) నోటిఫికేషన్ జారీ అయిన జులై 26వ తేదీ నుంచి నిర్ధేశించిన 90 రోజుల గడువులోగా ధరఖాస్తులు చేసుకోనట్లైతే...ఆ తర్వాత అనుమతించేది లేదని పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన పోర్టల్ హెచ్‌టిటిపిఎస్:/ఆర్ఎస్‌డిటిసిపి.ఎపి.జిఒవి.ఇన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.2025 జూన్ 30కి ముందు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లే క్రమబద్ధీకరించుకునే వీలుంది.వ్యక్తిగతంగా ప్లాట్ యజమానులు,కాలనీ సంక్షేమ సంఘాలు,డెలపర్లు ధరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్క ప్లాట్ అయినా నిర్ధేశించిన కటాఫ్ తేదీకి ముందు విక్రయించినా...లేఔట్ మొత్తం క్రమబద్ధీకరణకు అర్హత సాధిస్తుంది. అమరావతి రాజధాని ప్రాంతం మినహా మిగిలిన మున్సిపాలిటీలు,పట్టణాభివృద్ధి సంస్థలు,మాస్టర్‌ప్లాన్ గల గ్రామ పంచాయితీల్లో నిబంధనలకు లోబడి లేఔట్‌లు క్రమబద్ధీకరించుకోవచ్చు'అని సురేష్‌కుమార్ పేర్కొన్నారు.ఫీజుల్లోనూ రాయితీ...'క్రమబద్ధీకరణకు నిర్ణయించిన రుసుములు(ఫీజులు) ధరఖాస్తు చేసిన 45 రోజుల్లోగా చెల్లిస్తే ఫీజు మొత్తంలో 10%రాయితీ,90 రోజుల్లోగా చెల్లిస్తే 5% రాయితీ వర్తిస్తుంది. ప్రభుత్వ భూములు,చెరువులు,రహదారులకు కేటాయించిన భూములు,వివాదాస్పద స్థలాలు,వరద ముప్పు ప్రాంతాలు,గ్రీన్ బఫర్ జోన్లు,తీరప్రాంత నియంత్రణ మండలి (సీఆర్‌జడ్) పరిధిలో ప్లాట్లు,లేఔట్లలో ఎల్ఆర్ఎస్ అనుమతించరు. క్రమబద్ధీకరణ కింద వసూలు చేసిన ఫీజు మొత్తాలు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకే ప్రభుత్వం ఖర్చు చేస్తుంది'అని సురేష్‌కుమార్ వివరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. 8న కేంద్రమంత్రి బండి సంజయ్ వాంగ్మూలం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాత వార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబం ధించి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ నెల 8న ఈ కేసు ను విచారిసున్న సిట్ అధికారుల ఎదుట హాజరు కానున్నారు. ఈ మేరకు ఆయన సిట్ అధికారులకు మంగళవారం నాడు లేఖ ద్వారా సమాచారం అందించారు.

6-8P g7exHMNWJQE 11pg_6-8P g7exHMNWJQE.qxd 8/6/2025 12:22 AM Page 1



# ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రూ.700 కోట్లు చెల్లింపు

## నిధుల కొరత లేకుండా చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు రూ.700 కోట్లు విడుదల చేయగా.. ఆగస్టు 4న ఒక్కరోజే రూ.130 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. గృహ నిర్మాణాన్ని ప్రోత్స హించేందుకు ప్రతి సోమవారం డబ్బులు బదిలీ చేస్తున్నారు. ఈ పథకం కోసం హడ్కో నుంచి రూ.500 కోట్ల లోన్ కూడా తీసుకున్నారు. ప్రస్తుతం లక్షన్నరకుపైగా ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. 6గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా.. లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నరకు పైగా ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ మేరకు లబ్ధిదారులకు తీపికబురు చెబుతూ అకౌంట్లలో డబ్బులు జమ చేస్తోంది. ప్రభుత్వం ఇప్పటివరకు రూ.700 కోట్లు విడుదల చేసింది.

ఇళ్ల నిర్మాణాన్ని ప్రోత్స హించడానికి, నిధులు ఆలస్యం కాకుండా ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బు బదలీ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 3,08,702 ఇళ్లను మంజూరు చేయగా వాటిలో 1,77,932 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు లబ్ధిదారులకు రూ.5 లక్షలు సాయాన్ని మొత్తం నాలుగు దశల్లో అందజేయ నున్నారు. ఈ నెల 4నఒక్కరోజే రూ.130 కోట్లు లబ్ధిదా రుల బ్యాంకు ఖాతాలకు బదలీ చేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ప్రారంభించే సమయంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత రాకుండా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీకి అనుగుణంగా.. నిధుల విడుదలలో ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ విధానాన్ని అనుసరిస్తోంది. లబ్ధిదారులకు సకాలంలో నిధులు విడుదల చేసేందుకు గృహ నిర్మాణ పథకం కోసం హడ్కో నుంచి రూ.500 కోట్ల లోన్ కూడా సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్లు, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు వేలం నిర్వహించడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకానికే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగవంతంగా ముందుకు సాగుతుం దని.. నిధుల కొరత లేకుండా లబ్ధిదారులకు సకాలంలో సాయం అందుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్ని జిల్లాల అధికారులతో ఇళ్ల నిర్మాణం పురోగతి, సమస్యల గురించి చర్చించిన సంగతి తెలిసిందే.



మంగళవారం ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మంత్రులు సీతక్క, పొన్నం తదితరులు

# ఉపాధి హామీ నిధులు పెంచాలి

## కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రి సీతక్క భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంగళవారం సమావేశమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్‌తో కలసి కేంద్ర మంత్రితో భేటీ అయి శాఖపరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను పెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కేంద్రం 12 కోట్ల పని దినాలు మంజూరు చేసినప్పటికీ, ఈ సంవత్సరం కేవలం 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేయడం గ్రామీణాభివృద్ధికి అడ్డంకిగా మారిందని ఆమె పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఉపాధిపై ఆంక్షలు లేకుండా నిధులను పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని కేంద్రమంత్రికి అందచేశారు. సీతక్క విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

# నేడు దోస్త్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు

## సీట్లు పొందిన వారు 8 వరకు కాలేజీల్లో చేరాలి

## 11, 12 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(బుధవారం) సీట్ల కేటాయింపు చేయనున్నారు. స్పెషల్ ఫేజ్ దరఖాస్తు గడువును మొదట జులై 25 నుంచి 31 వరకు అవకాశం కల్పించగా.. దానిని కాస్త ఈ నెల 2 వరకు పొడిగించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు రాని వారు.. కొత్త వారితోపాటు ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే కాలేజీల్లో చేరిన వారు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అనుమతించలేదు. ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లను ఇచ్చిన వారికి నేడు సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 8 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించగా.. 6 నుంచి 8 వరకు కాలేజీల్లో చేరాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 11, 12 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. స్పాట్ అడ్మిషన్లు పొందడానికి నోకల్, నాన్‌లోకల్ విద్యార్థులు అర్హులని.. అయితే స్పాట్ అడ్మిషన్లలో సీటు పొందిన వారు స్కాలర్‌షిప్ పొందడానికి అర్హులు కాదని వెల్లడించారు.

# రాష్ట్రానికి 2 క్రిటికల్ మినరల్ రీసెర్చ్ సెంటర్లు

## దేశవ్యాప్తంగా 7 కేంద్రాలకు ప్రణాళిక

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణకు కీలకమైన ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఇండియాలోనే అత్యవసరంగా కావాల్సిన కీలక ఖనిజాలపై జరగనున్న 7 రీసెర్చ్ సెంటర్లను కేంద్ర ఏర్పాటు చేస్తోంది. వాటిల్లో రెండు రీసెర్చ్ సెంటర్లు రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కీలకమైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకుంది. ఈ రెంటిలో ఒకటి ఐఐటి హైదరాబాద్ కాగా, మరొకటి రాష్ట్రంలోని హకీంపేట్‌లో గల నాన్స్ ఫామ్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎన్ఎఫ్‌టిడిసి)లో క్రిటికల్ మినరల్ రీసెర్చ్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడున్న టెక్నాలజీతో పాటు, ఫ్యూచర్‌కి కావాల్సిన ఎనర్జీ, బ్యాటరీలు, స్పేస్ లాంచ్‌లు, డిఫెన్స్ టెక్నాలజీ ఇవన్నీ ఓ ప్రత్యేకమైన మినరల్స్ మీదే ఆధారపడి ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే కేంద్రం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటు చేసింది. ఈ మిషన్ కింద రూ16,300 కోట్లు బడ్జెట్ కేటాయింపులు జరిపింది. ఇవే కాకుండా మరో రూ.18 వేల కోట్లు పీఎస్‌యూల నుంచి తీసుకోనుంది. మొత్తం దేశాన్ని కవర్ చేసేందుకు ఏడేళ్ల ప్లానింగ్ రెడీగా ఉంది. ఈ ప్లాన్‌లో భాగంగానే దేశవ్యాప్తంగా 7 సెంటర్స్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తోంది.

# ముగిసిన ఎడ్‌సెట్ వెబ్‌ఆప్షన్లు

## నేడు ఎడిట్‌కు అవకాశం.. 9న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా మంగళవారంతో వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ ముగిసింది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 9న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 11 నుంచి 14 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆయా కాలజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 18 నుంచి క్లాసులను ప్రారంభించాలని ఇప్పటికే ప్రకటించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎడ్ సెట్-2025కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 14న జారీ చేయగా.. జులై 21 నుంచి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. ఎడ్ సెట్-2025లో అర్హత సాధించిన అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి జులై 21 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను జులై 23 నుంచి 26 వరకు నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను శనివారం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. కౌన్సెలింగ్‌కి అర్హత సాధించిన వారు సోమ, మంగళవారాల్లో రెండు రోజులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(బుధవారం- నెల 6న) ఆప్షన్లను ఎడిట్ చేసుకోవడానికి అవకాశమిచ్చారు. ఎడ్ సెట్ కౌన్సెలింగ్ మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 9న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# విషాహారం తిని 150 గొర్రెలు మృతి



**మునగాల, ఆగస్టు 5, ప్రభాతవార్త:** విష ఆహారం తిని 150 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మొద్దుల చెరువులో చోటు చేసుకుంది. రేపాల పశు వైద్య అధికారి డాక్టర్ మమత తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, ధన్వాడ మండలం, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన కొర్ల శివకుమార్ అనే గొర్రెల పెంపకదారుడు రెండు రోజులుగా తనకున్న గొర్రెల మందను మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై మేపుతుండగా గత శనివారం గొర్రెల మంద లేటోనా కెమెరా అనే విషతుల్య మొక్క తినడం ద్వారా 150 గొర్రెలు అస్తవ్యస్తతకు గురై అడ్డం పడగా గొర్రెల పెంపకదారుడు శివకుమార్ అప్రమత్తమై కాపాడుకునే ప్రయత్నంలో నీడ నిమిత్తమై గదిలోఉంచగా, సోమవారం సాయంత్రం చూసేసరికి 150 గొర్రెలు ఎక్కడికక్కడ చనిపోగా, ఇంకా 100 గొర్రెలు అస్తవ్యస్తతకు గురై ఉన్నాయి. అని ఆమె తెలిపారు, విషతుల్య మొక్క తినడం వల్ల ఎండకు గొర్రెలు అస్తవ్యస్తతకు గురై గత రెండు రోజులుగా సరైన వైద్యం లేక మరణించాయని తెలిపారు.

సదరు గొర్రెల పెంపకదారులు మన ప్రాంతానికి చెందిన వారు కాకపోవడంతో వారు తమ పశువైద్య శాఖ వారికి సమాచారం ఇవ్వలేదని ఆమె తెలిపారు, గొర్రెలు చనిపోవడంతో సుమారు రైతుకు 15 లక్షల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని ఆమె తెలిపారు, చనిపోయిన గొర్రెల, సంఘటన స్థలాన్ని సిఐ రామ కృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రామారావు, సందర్శించి చనిపోయిన గొర్రెల మందను పరిశీలించారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేసి తీరుతామని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని దానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపేలా చేయాల్సిన బాధ్యత బిజెపి రాష్ట్ర నేతలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ అన్నారు. సోనియా, రాహుల్‌లు ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా త్యాగం చేశారని పేర్కొన్నారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్‌కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి కూర్చుంటే వాటిపై ప్రతినెలా 7వేల కోట్ల వడ్డీ కట్టవలసి వస్తుందని అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ప్రయత్నంలో పార్టీ ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే అవసరం కార్యకర్తలపై ఉందని నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.



నూతి శ్రీకాంత్‌గౌడ్

## పెద్దపల్లి సమావేశం రసాభాస

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎదుటే పార్టీలో భగ్గుమన్న విభేదాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా సాక్షి గా జిల్లా నాయకత్వంలో విభేదాలు భగ్గుమన్నాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన రామచందర్ రావు మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చారు. ఆయనకు బిజెపి పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భారీ ఎత్తున ఒగ్గు డోలు కళాకారులతో



ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా గజమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈక్రమంలో బిజెపి వివిధ వర్గాలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. దీంతో పెద్దపల్లి పోలీస్ యంత్రాంగం ఇరువర్గాలను వారిని చెదరగొట్టారు. అనంతరం ఎంబి గార్డెన్‌కు చేరుకున్న అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో బిజెపి బలంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని, ఆ ఫలితం కాంగ్రెస్ పార్టీ అనుభవిస్తుందని అన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో పార్టీ బలమైన శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిరక్ష్యం చేసిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి లక్ష కోట్లు దోచి, తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎరువులు సరఫరా చేస్తున్నప్పటికీ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ చేసిన ఘనత బిజెపికే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం విస్తరణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పార్టీలో అంతర్గత విభేదాలు పక్కన పెట్టి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. గత ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. ఎమ్మెల్సీ మల్క కొమురయ్య పార్టీలో కష్టపడి పని చేస్తే తగిన ప్రతిఫలం లభిస్తుందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 95 శాతం మంది ఉపాధ్యాయులు తనకు మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి తన అనుచరులతో బిజెపిలో తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు నల్ల మనోహర్ రెడ్డికి, ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, గోమాస శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణా రెడ్డి, కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, కందుల సంధ్యారాణి, చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కన్నం అంజయ్య, నారాయణ రెడ్డి, మీసా అర్జున్ రావు, సీనియర్ నాయకులు చిలారపు పర్వతాలు, జంగ చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, రాజగోపాల్ తదితరులున్నారు.

# గురుకులాల్లో మళ్లీ ఫుడ్‌పాయిజన్

## మూడు జిల్లాల్లో 65 మంది విద్యార్థులకు అస్వస్థత

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఆహారం విషతుల్యమై విద్యార్థులు తరచూ అస్వస్థతలకు గురవుతున్నారనే విమర్శలు ఇప్పటికే వెల్లువెత్తుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట సంక్షేమ గురుకులాల్లో ఆహారం విషతుల్యమై ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రంలోని ఖమ్మం, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాష్ట్రంలోని మొగుళ్లపల్లి, కల్లూరు , రెబ్బెన గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ అయి, 65 మంది అస్వస్థతకు గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలోని భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉదయం కిచిడీ తిన్న 31 మంది విద్యార్థినులు కడుపు నొప్పితో బాధపడ్డారు. మొగుళ్లపల్లి పీహెచ్‌సీలో 18 మంది చికిత్స పొందుతుండగా, 13 మందిని అంబులెన్స్‌లో చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అలాగే ఖమ్మం జిల్లాలోని కల్లూరులో 30 మందికి వాంతులు ఖమ్మం జిల్లా కల్లూరులోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఆశ్రమ వసతిగృహంలో ఉదయం కిచిడీ తిని పాఠశాలకు వెళ్లిపోయారు. గంట వ్యవధిలోనే వారిలో 30 మంది విద్యార్థినులు సొమ్మసిల్లి పడిపోయారు. ఉపాధ్యాయులు వారిని వెంటనే సీహెచ్‌సీకి తరలించారు. అలాగే ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు రాత్రి భోజనంచేసి పడుకున్నారు. కొద్దిసేపటికే స్పందన, సంజన, సంకీర్తన తీవ్రఅస్వస్థతకు గురికాగా సిబ్బంది బెల్లంపల్లి దవాఖానకు తరలించారు. సంకీర్తన కోలుకోవడంతో డిశ్చార్జి చేశారు.



సంఘీభావం తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తదితరులు

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి

## సిపిఎం నేతల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్‌లో చట్టం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర బీజేపీ పార్లమెంట్ సభ్యులు పార్లమెంటులో ఒత్తిడి చేయాలని, లేదా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకై రాష్ట్రంలో కులగణన చేసి, వచ్చిన రిపోర్ట్ ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి, తీర్మానాన్ని కేంద్రానికి పంపినప్పటికీ, రాష్ట్రపతి ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ఆడుతున్న నాటకాలను ఎండగట్టాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యాదయ్య, హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి వెంకటేష్, సెక్రటేరియట్ సభ్యులు బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 2.24 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల కొరత

## కేంద్రమంత్రి నడ్డాకు ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రానికి కేటాయించిన యూరియాను సరఫరా చేయాలని కేంద్రమంత్రి నడ్డాను చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రికి లేఖ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరా తగ్గిందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రానికి కేటాయించిన మొత్తం యూరియా పరిమాణం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటి), అయితే, జూలై 31, 2025 నాటికి, ఏప్రిల్ నుండి జూలై వరకు మొత్తం 6.60 ఎల్ఎంటి కేటాయింపులకు బదులుగా 4.36 ఎల్ఎంటి యూరియా మాత్రమే సరఫరా చేశారని, దీని ఫలితంగా 2.24 ఎల్ఎంటి కొరత ఏర్పడిందన్నారు. అంతేకాకుండా, ఆగస్టు నెలలో వాస్తవ అవసరం దాదాపు 3.50 ఎల్ఎంటి కానీ




కేవలం 1.70 ఎల్ఎంటిలు మాత్రమే కేటాయించబడిందని, ఈ పరిస్థితి కారణంగా, రైతులు తమ వాస్తవ డిమాండ్లను తీర్చుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి యూరియా కేటాయింపు, సరఫరాలో విస్తృత అంతరం ఉందని, పత్తి, మొక్కజొన్న, వరి వంటి పంటలు ఎక్కువగా ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవలే మిమ్మల్ని కలిసి ఈ కొరత సమస్యపై మీ దృష్టిని తీసుకొచ్చారు, పీక్ సీజన్‌లో యూరియా కొరత కారణంగా రాష్ట్రం లోని రైతులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను వివరించారు. ఇది రైతులకు గణనీయమైన సవాళ్లను కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో అవసరమైన యూరియా సరఫరా కోసం వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేటాయించిన యూరియా సరఫరా చేయకపోవడం వల్ల తెలంగాణ మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల రైతులు కూడా ఒత్తిడికి గురవుతున్నారని తెలిసింది. ఫిబ్రవరి 17, 2025 నాటి ఎరువుల కేటాయింపు లేఖ ప్రకారం రైతుల వాస్తవ డిమాండ్లను తీర్చడానికి రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరాను ఏర్పాటు చేయాలన్నారు.

# త్యాగమైనా.. పోరాటమైనా మునుగోడు అభివృద్ధే ధ్యేయం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మునుగోడు ప్రాంత ప్రజల అభివృద్దే తన ధ్యేయమని, అవసరమైతే ఎలాంటి త్యాగానికైనా సిద్ధమేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంలో నూతనంగా నిర్మించిన 33/11 సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం నాడు పదవీ త్యాగం చేసి ప్రభుత్వాన్నే మునుగోడు ప్రాంత ప్రజల కాళ్ల ముందు నిలబెట్టానని, పదవులు తనకు ముఖ్యం కాదని, ఈ ప్రాంత అభివృద్దే ధ్యేయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పడంతోనే తాను తిరిగి పార్టీలోకి వచ్చానని, పదవుల కోసం ఎవ్వరి కాళ్ల వద్దకు వెళ్లలేనన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నియోజవకర్గం మొత్తం సమస్యలకు నిలయంగా మారిందని, తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సమస్యలపై దృష్టి సారించి ప్రధాన సమస్యలైన విద్యా, వైద్యం, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుం దన్నారు. నియోజకవర్గంలో మరో 19 సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం ప్రతిపాధనలను సిద్ధం చేశామన్నారు. దీంతో లోఓల్టేజి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మరో రెండు 132 కెవి సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడంతో నియోజవకర్గం లో పూర్తిగా విద్యుత్ సమస్య పరిష్కారమౌ తుందన్నారు.



తాను ఎమ్మెల్యేగా గెలవడానికి కమ్యూనిస్టులు కీలకమని, అదే విధంగా కమ్యూనిస్టులకు ఎమ్మెల్సీ రావడం కాంగ్రెస్ పార్టీ పాత్ర అంతేనన్నారు. అనకు తడుగా ఎమ్మెల్సీ సత్యం తోడుగా ఉన్నాడని, ఇద్దరం కలిసి మునుగోడు అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఎల్‌బి.నగర్ నుంచి పోటీ చేస్తే తనకు మంత్రి పదవి వచ్చేదని, కానీ మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే ఇక్కడికి వచ్చానన్నారు. మునుగోడు ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని, మొదటి విడతలో ప్రభుత్వ నిబంధనలతో అందరికి ఇండ్లు రాలేదని, అర్హులందరికీ ఇళ్లు ఇప్పిస్తామన్నారు. బిఆర్ఎస్‌లో ఒక్క ఇళ్లు కూడా రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజవకర్గంలో 3500 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. అనంతరం చిమిర్యాల గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్ తదితరులున్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఉద్యమానికి సిద్ధం

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఉద్యమానికి సిద్ధమైనట్లు నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి తోపాటు కేబినెట్ మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం ఏఐసిసి నేతలతో కలిసిన ఆందోళన చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఇదే అంశంపై రాష్ట్రపతిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రపతి దగ్గర రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఆమోదించాలని కోరామన్నారు. రాష్ట్రపతిని కలిసి ఆ బిల్లుల ప్రాధాన్యత వివరించాలని ప్రయత్నిస్తున్నామని, ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారని తెలిపారు.

రాష్ట్రపతిని కలవడానికి అపాయింట్‌మెంట్ కోరాం, కానీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు. బుధవారం, గురువారం గానీ రాష్ట్రపతిని కలిసే అవకాశం ఇవ్వోచ్చని ఆశిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రతినిధుల బృందం వెళ్లి రాష్ట్రపతిని కలుస్తామని ఎంపి మల్లు రవి వివరించారు. వారం పది రోజుల కిందట లేఖ రాసినట్లు, ఇక్కడ రాజ్యసభలో లీడర్ ఆఫ్ అపోజిషన్‌తో వెళ్లి కలుస్తామని వివరించారు. రాష్ట్రపతి కూడా బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చారు. కాబట్టి బిసి రిజర్వేషన్ బిల్లుల ప్రాధాన్యతను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆగస్టు 6న జరగబోయే ధర్నాలో పాల్గొనాలని దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపిలే కాకుండా.. ఇండియా కూటమికి చెందిన ఎంపిలను కూడా ఆహ్వానించామన్నారు. ఎంపిలు వారి సమయానికి అనుకూలంగా వస్తారని ఆశిస్తున్నట్లు, ఉదయం 11 గంటలకు ధర్నా ప్రారంభం అవుతుందని, ధర్నా ముగింపు సమయంలో రాహుల్ గాంధీ పాల్గొంటారని అని మల్లు రవి వెల్లడించారు.

6-8pg10 ONG 12_6-8pg10.qxd 8/5/2025 10:38 PM Page 1



# టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఘోర పరాభవం



## అత్యల్ప స్కోర్‌కే ఆలౌట్

### 26 రన్స్‌తో టాప్-1లో న్యూజిలాండ్

**న్యూఢిల్లీ:** గత కొన్ని సంవత్సరాలుగా టెస్ట్ క్రికెట్ నాటకీయ పతనాలకు సాక్ష్యంగా నిలిస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనే వివిధ జట్లు దారుణంగా అత్యంత తక్కువ స్కోర్లకే ఆల్‌ఔట్ అయి ఘోర పరాభవాన్ని ఎదుర్కొంటున్నాయి. వెస్టిండీస్ ఇటీవల టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యల్ప జట్టు స్కోరును రికార్డు స్థాయిలో సాధించింది. దీంతో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో పాటు, అపఖ్యాతి పాలైన జట్టు పతనాల జాబితాలో చేరింది. టెస్ట్ క్రికెట్‌లో న్యూజిలాండ్ అత్యల్ప స్కోరు 26 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది మార్చి 1955లో ఇంగ్లాండ్‌తో జరిగింది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరిగిన మ్యాచ్‌లో కివీస్ జట్టు ఇంగ్లండ్ బౌలింగ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 20పరుగుల తేడాతో గెలిచింది. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోరు చేసిన జట్లలో అగ్రస్థానానికి చేరింది. ఇక గత నెల (జూలై, 2025) 14వ తేదీన జమైకాలోని సబీనా పార్క్‌లో ఆస్ట్రేలియా చేతిలో 27 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్ అవాంఛనీయ చరిత్ర సృష్టించింది. మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లు పడగొట్టి కరేబియన్ జట్టు పతనానికి దారితీసేలా చేశాడు. ఇది ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యల్ప స్కోరుగా రికార్డయింది. అలాగే 1896లో గ్కెబెర్హాలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 30 రన్స్‌కే దక్షిణాఫ్రికా ఆలౌట్ అయి అవమానకరమైన పతనాన్ని చవిచూసింది. పర్యాటక జట్టు ప్రోటీస్‌ను 288 పరుగుల తేడాతో ఓడించింది. ఇక 1924లో బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో 30 పరుగుల దారుణమైన స్కోరు కారణంగా దక్షిణాఫ్రికా మరోసారి ఈ జాబితాలో చోటు సంపాదించింది. ఇంగ్లాండ్‌తో మళ్లీ తలపడిన దక్షిణాఫ్రికా జట్టు సీమ్ అనుకూల పరిస్థితుల్లో ఇబ్బంది పడి ఇన్నింగ్స్ 18 పరుగుల తేడాతో టెస్టును కోల్పోయింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో నాల్గవ అత్యల్ప జట్టు స్కోరుగా నమోదైంది.

1899లో కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 35 పరుగులకే పరిమితమైన కారణంగా ఈ జాబితాలో మూడోసారి చోటు దక్కించుకుంది. సొంత మైదానంలో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ప్రోటీస్ జట్టు ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కోలేక 210 పరుగుల తేడాతో పూర్తిగాఓడిపోయింది. టెస్ట్ క్రికెట్ ప్రారంభ సంవత్సరాల్లో ఇంగ్లాండ్ ఆధిపత్యం ఇదే.



## డబ్ల్యూటిసి పాయింట్స్‌లో..

# దూసుకొచ్చిన టీమిండియా

### నాలుగుకు దిగజారిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత డబ్ల్యూటిసి పాయింట్స్ పట్టికలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేసుకున్న టీమిండియా పాయింట్స్‌లో 46.67 విజయ శాతంతో మూడో ప్లేసుకు దూసుకొచ్చింది. ఇక ఇంగ్లాండ్ నాలుగో ప్లేసుకు పడిపోయింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా, శ్రీలంక రెండో ప్లేసులో నిలిచింది. డబ్ల్యూటిసి తాజా సైకిల్‌లో భారత్ ఐదు టెస్ట్‌లు ఆడగా 2 విజయాలు, 2 ఓటములు, ఒక డ్రా నమోదు చేసి 28 పాయింట్లుతో మూడోస్థానంలో ఉంది. మొత్తంగా 46.67 విజయశాతంతో భారత్ మూడో స్థానంలో ఉంది. స్లో ఓవర్ రేట్ కారణంగా రెండు పాయింట్లు కోల్పోయిన ఇంగ్లాండ్ 43.33 విజయ శాతంతో నాలుగో ప్లేసుకు పడిపోయింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా (100 విజయ శాతం), శ్రీలంక (66.67 విజయశాతం)తో తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ (16.67), వెస్టిండీస్ (0) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక డబ్ల్యూటిసి సైకిల్‌లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలతో భారత్ టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లలో భారత్ గెలిస్తే టాప్2లోకి దూసుకొచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది టీమిండియా శ్రీలంక, న్యూజిలాండ్‌లో రెండు టెస్ట్ సిరీస్ ఆడనుంది. అందులోనూ గెలిస్తే డబ్ల్యూటిసి ఫైనల్ అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఈ సైకిల్ చివరి సిరీస్‌లో భారత్ సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌లు ఆడనుంది. మొత్తంగా మిగిలిన 14 మ్యాచ్‌లలో భారత్ నాలుగింటిని మాత్రమే విదేశాల్లో ఆడనుంది. దీంతో ఈసారి డబ్ల్యూటిసి ఫైనల్‌కు భారత్ చేరేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి.

## గోల్ఫ్ వరల్డ్ టోర్నీలో..

# భన్సాలీ ఛాంపియన్

**న్యూఢిల్లీ:** యుఎస్ గోల్ఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2025లో వేదిక భన్సాలీ సంచలన విజయంతో ఛాంపియన్‌గా నిలిచింది. నార్త్ కరోలినాలోని పైన్‌హర్స్ట్ విలేజ్‌లో మంగళవారం జరిగిన ప్రతిష్టాత్మక యుఎస్ గోల్ఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన వేదిక భన్సాలీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బాలికల 9 ఏళ్ల వయసు గ్రూప్ టైటిల్‌ను గెలుచుకుంది. బెంగళూరుకు చెందిన ఈ యువతి తన చివరి తొమ్మిది హోల్ రౌండ్‌లో బోగీ లేకుండా 4 అండర్ 32 కార్డ్‌ను సాధించింది. 33-33-32 స్థిరమైన రౌండ్లతో, వేదిక 10అండర్ టోటల్‌ను నమోదు చేసింది. జపాన్‌కు చెందిన ఎమి మినామి కంటే ఒక షాట్ ముందు అమెరికాకు చెందిన ఆడ్రీ జాంగ్ కంటే రెండు స్ట్రోక్‌ల ఆధిక్యంలో ఉంది. భారత్‌కు చెందిన ఐదా తిమ్మయ్య బాలికల 11 విభాగంలో మూడవ స్థానంలో నిలిచింది. ఐదా ముగింపు రౌండ్‌లో 6 అండర్ 66తో షాట్ కొట్టింది, దీనితో ఆమె మూడు రౌండ్ల మొత్తం 7అండర్ (75-68-66)కి చేరుకుంది. ఈ విభాగంలో అమెరికా నుండి బెల్లా సిమోస్ 21-అండర్‌తో ముగించగా, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ వెంకటరాఘవన్ మనవరాలు అనన్య వెంకటరాఘవన్ 10-అండర్‌లో రెండవ స్థానంలో నిలిచింది. గత ఏడాది పోడియం ఫినిషర్ అయిన చండీగఢ్‌కు చెందిన నిహాల్ చీమా, బాలుర 8వ విభాగంలో 38-39-35 రౌండ్లు నమోదు చేసి నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇక నోయిడాకు చెందిన కబీర్ గోయల్ బాలుర 10 విభాగంలో 72-70-68 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.



## బాస్కెట్ బాల్ ఆసియా కప్‌లో

# జోర్డాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఫిబా ఆసియా కప్-2025లో భారత్ తొలిగ్రూప్ మ్యాచ్‌లో జోర్డాన్‌చేతిలో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో తమ స్థానాన్ని సంపాదించుకున్న నెల తర్వాత, భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు టోర్నమెంట్ యొక్క గ్రూప్ దశల్లో తిరిగి అడుగుపెట్టింది. రికార్డు స్థాయిలో 16 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చైనా, ఆతిథ్య సౌదీ అరేబియా మరియు జోర్డాన్‌లతో కలిసి భారతదేశం గ్రూప్ సిలో ఉంది. మ్యాచ్‌లో భాగంగా మంగళవారం జెడ్డాలోని కింగ్ అబ్దుల్లా స్పోర్ట్స్ సిటీలో జరిగిన మ్యాచ్‌తో ప్రపంచ 35వ ర్యాంకర్ జోర్డాన్‌తో భారత్ తలపడింది. ఇందులో భాగంగా ప్రారంభ గ్రూప్ సి ఎన్‌కౌంటర్‌లో భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు అదనపు సమయం తర్వాత జోర్డాన్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. 2011 ఆసియా కప్ రజత పతక విజేత డార్ టక్కర్ 30 పాయింట్లుసాధించడంతో స్కాట్‌ఫ్లెమింగ్ జట్టు జోర్డాన్‌చేతిలో 84-91 తేడాతో పరాజయంపాలైంది.

## మహిళల చెస్ ఛాంపియన్‌షిప్..

# వైశాలి ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్ ఆలిస్ లీ చేతిలో ఓడిపోవడంతో భారత గ్రాండ్ మాస్టర్ వైశాలి మహిళల స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 నుండి నిష్క్రమించింది. వైశాలి 5+1 విభాగంలో ఆధిపత్యం చెలాయించింది. మూడు విజయాలు మరియు ఒక డ్రాతో ఆమె 3.5-0.5 ఆధిక్యంలో ఉంది. అయితే, లీ 3+1 విభాగంలో తిరిగి పుంజుకుంది. ఒక డ్రా తర్వాత, ఆమె వరుసగా నాలుగు ఆటలను గెలుచుకుంది. ఆమె చివరి విభాగంలో కూడా 3-2 స్కోరుతో విజయం సాధించి విజయాన్ని నమోదు చేసింది. కాగా అన్ని మ్యాచ్‌లు మూడు విభాగాలుగా కేటాయించారు. ప్రారంభ రౌండ్ మరియు క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆటగాళ్ళు 5+1 ఆటలను (ప్రతి కదలికకు ఒక సెకను పెరుగుదలతో 5 నిమిషాల సమయ నియంత్రణ) 45 నిమిషాలు ఆడారు. తరువాత 3+1 ఆటలను 30 నిమిషాలు మరియు చివరకు, 1+1 ఆటలను 15 నిమిషాలు ఆడారు. ఇక సెమీఫైనల్స్, ఫైనల్స్‌లో మిగిలిన పోటీదారులు 75 నిమిషాలు 5+1 ఆటలను ఆ తరువాత 3+1 ఆటలను 50 నిమిషాలు చివరకు, 1+1 ఆటలను 25 నిమిషాలు ఆడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైశాలి తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది.

# భారత్ ఆర్థికవృద్ధి 6.4 నుంచి 6.7%

### డెల్లాయిట్ ఇండియా విశ్లేషణ

**ముంబై, ఆగస్టు 5:** డెల్లాయిట్ ఇండియా కంపెనీ భారత్ ఆర్థిక వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరంలో 6.4 నుంచి 6.7శాతం మధ్యలో ఉంటుందని అంచనావేసింది. దేశీయంగా ఉన్న వనరులు కొంత మేర పటిష్టపడటంతో పాటు గ్లోబల్ అవకాశాలను మరింత విస్తరించుకోవడం వల్ల భారత్ ఆర్థికవృద్ధి మరింత పెరుగుతుందని డెల్లాయిట్ విశ్లేషించింది. భౌగోళిక అనిశ్చితులను అధిగమించే శక్తిసామర్థ్యాలు భారత్‌కు ఉన్నాయని, అలాగే వాణిజ్య విస్తరణపై భారత్ మరింత దృష్టిసారించాల్సి ఉంటుందని వెల్లడించింది. వ్యూహాత్మక వాణిజ్య సంప్రదింపులు కొంతమేలు చేస్తాయి. ప్రత్యేకించి గత నెలలో యునైటెడ్ కింగ్‌డమ్‌తో కలిసి చేసిన చర్చలు స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం జరగడం అలాగే వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అమెరికాతో జరుపుతున్న సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని, ఈ తరుణంలో భారత్‌లో వాణిజ్య పరంగా మరింత వృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ఆదాయవనరులపరంగాను, జాబ్స్,మార్కెట్‌కు చేరువ కావడం వంటి వాటితో దేశీయంగా డిమాండ్‌కూడా పెరుగుతుందని తెలిపింది. అందువల్లనే భారత్ ఆర్థిక వృద్ధి ఈ ఏడాది 6.4నుంచి 6.7శాతం వరకూ వెళ్లే అవకాశం ఉంటుందని డెల్లాయిట్ అంచనా. గత ఏడాది 6.5 శాతంగా ఉన్న వృద్ధి ఈ సారి మరింత మెరగవుతుందని తెలిపింది. దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా కొంతమేలు జరుగుతోంది. దేశీయంగా కేంద్రం అమలుచేస్తున్న విధివిధానాలు, అంతర్జాతీయ వాణిజ్య బంధాలు కూడా భారత్ ఆర్థికవృద్ధికి మరింత దోహదం చేస్తాయని చెపుతున్నారు. వినియోగారుల బేస్ పెరగడం, ప్రపంచ స్థాయిలో పోటీపడే వర్క్‌ఫోర్స్ భారత్‌కు మేలైన వనరులని డెల్లాయిట్ ఆర్థికవేత్త రుంకీ మజుందార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తన వాణిజ్యబేస్‌ను విస్తరించేందుకు భారత్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ఇటీవల వాణిజ్య ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయి.



కృత్రిమ మేధ, డిజిటల్ పరివర్తనం, సృజనాత్మకతతో కూడి స్టార్టప్‌లు ఆవిర్భావం వంటివి భారత్ ఆర్థికవృద్ధికి దోహదంచేసానతయని డెల్లాయిట్ ఆర్థికవేత్త విశ్లేషించారు. అరుదైన ఖణిజ వనరులు, ప్రత్యేక ఎరువుల పరంగా కొంతమేర సమస్యలు ఎదు రయినా భారత్ అధిగమించాల్సి ఉంటుందని తేల్చింది. ప్రపంచ వ్యాప్తంగా అందివచ్చిన అవకాశాలతోపాటు దేశీయంగా పటిష్టంగా ఉన్న మూలవనరుల సాయంతో భారత్ ఆర్థికవృద్ధి మరింతగా పెరుగుతుందని, ఎలాంటి అనిశ్చితి పరిస్థితులనైనా అధిగమించగలిగేస్థాయి భారత్‌కు ఉందని డెల్లాయిట్ విశ్లేషించింది.

# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్



**వాషింగ్టన్, ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చిర్రెత్తించే విషయాన్ని వెల్లడించారు యాపిల్ సీఈఓ టిమ్ కుక్. భారత్‌లో ఫోన్ల తయారీ చేపట్టడంపై ట్రంప్ తన అసహనం వ్యక్తం చేయగా, ఆయన వ్యాఖ్యలను పెడచెవిన పెట్టారు. అమెరికాలో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో అమ్ముడైన ఐఫోన్లలో మెజారిటీ ఫోన్లు భారత్‌లో తయారైనవేనని చెప్పారు. ముమ్ముందూ ఆపిల్ తయారీ భారత్‌లో కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఆపిల్ త్రైమాసిక ఫలితాల అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో ఐఫోన్ల తయారీని చేపట్టడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. మే నెలలో దోహా పర్యటన సందర్భంగా తన మనసులో మాటను బయట పెట్టారు. భారత్‌లో తయారీ చేపట్టడం తనకే మాత్రం ఇష్టంలేదంటూ టిమ్ కుక్ సమక్షంలోనే చెప్పారు. భారత్‌పై 25 శాతం సుంకాలను విధించారు. అయితే, అందులో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను మినహాయించారు. దీంతో ప్రస్తుతానికి ఐఫోన్లపై టారిఫ్ ఎఫెక్ట్ లేనట్లే. అయితే ముమ్ముందూ పరిస్థితి ఇలానే ఉంటుందని చెప్పలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆపిల్ రెండో త్రైమాసిక ఫలితాల సందర్భంగా టిమ్ కుక్ మాట్లాడుతూ, గత త్రైమాసికంలో కొనసాగిన వైఖరే ముమ్ముందూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అమెరికాలో విక్రయమయ్యే ఫోన్లు దాదాపుగా భారత్‌లో తయారైనవే. అమెరికాలో వినియోగించే ఇతర ఆపిల్ ఉత్పత్తులైన మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్స్, యాపిల్ వాచ్‌లను వియత్నాంలో తయారుచేస్తున్నాం. ఇతర దేశాలకు చైనా నుంచి ఎగుమతి చేస్తున్నాం అని టిమ్ కుక్ వివరించారు. తయారీపరంగానే కాదు.. ఆదాయం పరంగానూ ఆపిల్‌కు భారత్ కలిసొచ్చింది. ఐఫోన్ల విక్రయం ద్వారా భారత్‌లో రికార్డు రెవెన్యూ వృద్ధి నమోదైందని టిమ్‌కుక్ వెల్లడించారు. భారత్, పశ్చిమాసియా, దక్షిణాసియా, బ్రెజిల్‌లో రెండంకెల వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సగటున 10 శాతం వృద్ధి నమోదైందని పేర్కొన్నారు.

# మార్కెట్లకు టారిఫ్ భయాలు..



**ముంబై, ఆగస్టు 5:** దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలను చవి చూశాయి. ట్రంప్ టారిఫ్ భయాలకు తోడు ఆర్‌బీఐ సమీక్షకు ముందు మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో నేటి (ఆగస్టు 5) ట్రేడింగ్‌లో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా పడిపోగా.. నిఫ్టీ 24,700 మార్క్ కోల్పోయింది. ఉదయం 80,946.43 వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదొడుకుల్లోనే సాగింది. ఒక దశలో 80,554 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివరకు 308.47 పాయింట్లు తగ్గి 80,710.25 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 24,59024,733 మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 73.20 పాయింట్లు కోల్పోయి 24,649.55 వద్ద స్థిరపడింది. టారిఫ్ ఎఫెక్ట్, ముడిచమురు ధరల నేపథ్యంలో రూపాయి విలువ మరింతగా క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో 15 పైసలు పతనమై 87.81 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఇన్ఫోసిస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు భారీగా నష్టపోయాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తే భారత్ పై మరిన్ని సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2,566.51 కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్ఐఐలు విక్ర యించారు. ట్రంప్ టారిఫ్‌ల భయాలతో చమురు, గ్యాస్ రంగ షేర్లు కుదేలయ్యాయి. దాదాపు 1 శాతం మేర కుంగాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు బుధవారం వెలువడనున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల్లో రేట్ల కోతపై రిజర్వ్ బ్యాంక్ ఆచితూచి వ్యవహరించనుందనే సంకేతాలు కన్పిస్తున్నాయి.

# ఎంజి ఎస్‌యువిలపై రూ.2.30లక్షల డిస్కౌంట్!

**ముంబై, ఆగస్టు 5:** కార్ల తయారీ సంస్థ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ భారత్‌లో అడుగుపెట్టి ఆరేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కంపెనీ తన హెక్టార్, హెక్టార్ ప్లస్ ఎస్‌యూవీ మోడళ్లపై డిస్కౌంట్ ప్రకటించింది. ఇది పరిమిత కాల ఆఫర్‌గా కంపెనీ పేర్కొంది. వినియోగదారులు ఎంపిక చేసుకున్న మోడల్, వేరియంట్‌లను బట్టి ఆయా ఎస్‌యూవీలపై గరిష్ఠంగా రూ.2.30 లక్షల వరకు రాయితీలు ఉంటాయని తెలిపింది. 2019లో భారత మార్కెట్లోకి అడుపెట్టిన ఎంజీ హెక్టార్ దేశంలో మొట్టమొదటి ఇంటర్నెట్ కనెక్టెడ్ ఎస్‌యూవీగా పేరు పొందింది. అయితే, తాజా ఆఫర్‌లో భాగంగా హెక్టార్‌లోని అన్ని వేరియంట్ల పైనా గణనీయమైన తగ్గింపులను ప్రకటించారు. షార్ప్ ప్రో 1.5 పెట్రోల్ ఎంఎన్‌టీ వేరియంట్‌పై అత్యధికంగా రూ.2.14 లక్షల వరకు ఆఫర్ అందిస్తున్నారు. దీంతో, ఆఫర్ సమయంలో రూ.19 లక్షలకే (ఎక్స్‌షోరూమ్ ధర) లభిస్తుంది. స్నోస్టార్మ్, బ్లాక్‌స్టార్మ్ వేరియంట్ల ధరలపైనా భారీగా డిస్కౌంట్‌లు ప్రకటించింది. అదే సమయంలో బేస్ వేరియంట్ స్టైల్ ట్రిమ్ ధర రూ.25వేలు పెంచడం గమనార్హం. హెక్టార్ ప్లస్6 సీటర్ అన్ని వేరియంట్ల ధరలనూ తగ్గించారు. షార్ప్ ప్రో 1.5 పెట్రోల్ ఎంఎన్‌టీ వేరియంట్‌పై గరిష్ఠంగా రూ.2.30 లక్షల మేర తగ్గింపు ప్రకటించారు.



# వాణిజ్యం

# ఆల్‌టైమ్ గరిష్టానికి యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావా దేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారా ల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావా దేవీలు జరగ్గా, వాటిమొత్తం విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వా హక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభ మైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపా రులు యూపీఐని వాడుతున్నారు. మొదలైన ఛార్జీల వసూళ్లు యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్న ప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవి ష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థ లు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



# ఇడి ఎదుట హాజరైన అనిల్ అంబానీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. రూ.17వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇటీవల దర్యాప్తు సంస్థ ఆయనకు సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నేడు ఆయన దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని అధి కారుల ముందు హాజరయ్యారు. ఈ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17వేల కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇడి ఈ చర్యలు చేపట్టింది. ఇందులో రిలయన్స్ హోమ్‌ఫైనాన్స్ రూ.5,901 కోట్లు, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ రూ.8,226 కోట్లు, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించి రూ.4,105 కోట్ల రుణాలున్నాయి. ఇప్పటికే అనిల్ అంబానీ దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ సర్క్యులర్ (ఎల్‌ఒసి)ను కూడా ఇచ్చింది.



కేసులో అనిల్ అంబానీ వాంగ్మూలాన్ని ఈడీ నమోదు చేయనుంది. ఇటీవల రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించిన అనంతరం.. అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది. జులై 24 నుంచి మూడు రోజుల పాటు ఈ సోదాలు జరిగాయి. ఇందులో కీలక దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఇక ఇదే కేసులో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్‌లకు కూడా సమన్లు జారీ అయ్యాయి. అమితాబ్ ఝున్‌ఝున్‌వాలా, సతీశ్‌సేథ్ సహా గ్రూప్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు ఇడి సమన్లు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps